
'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 266

SUNDAY Special | ఆదివారం 17-12-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఆనందం.. భావోద్వేగం 'సాక్షి'గా..

సాక్షి ఎక్సలెన్స్ అవార్డ్స్ 9వ ఎడిషన్ మెగా ఈవెంట్ ఈ రోజు సాయంత్రం 5 గంటల నుంచి సాక్షి టీవీలో..

సీనియర్ నటి, డబ్బింగ్ ఆర్టిస్ట్ రోజారమణికి 'జీవన సాఫల్య పురస్కారం' అవార్డును ప్రదానం చేస్తున్న ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, వైఎస్ భారతీరెడ్డి. చిత్రంలో చక్రపాణి



సముద్రంలో నౌక హైజాక్

అరేబియా సముద్రంలో హైజాక్‌కు గురైన మాల్టా నౌకలో పరిణామాలను గమనిస్తున్నట్లు భారత నావికాదళం తెలిపింది.

వివరాలు 6లో ▸



సరికొత్త మలుపు

భారత్–ఒమన్‌ల మధ్య సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో భాగంగా ప్రధాని మోదీతో ఒమన్ సుల్తాన్ సమావేశమయ్యారు.

వివరాలు 6లో ▸



జనగణన తరువాత మహిళా బిల్లు

2024లో జనగణన పూర్తయ్యాక మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తీసుకువస్తామని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

వివరాలు 6లో ▸



న్యూజిలాండ్ జట్టులో తెలుగోడు..

కృష్ణా జిల్లా చలివేంద్రపాలెంకి చెందిన శివ రామకృష్ణారెడ్డి కుమారుడు స్నేహిత్‌రెడ్డి న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు.

వివరాలు 11లో ▸

అధికారం కోసం.. అడ్డదారులు

10 లక్షలకుపైగా ఓట్ల తొలగింపునకు టీడీపీ కుట్ర

మైపార్టీ డ్యాష్ బోర్డు.కామ్ పేరుతో ఓటర్ల వ్యక్తిగత సమాచార సేకరణ

- వైఎస్సార్‌సీపీ ఓట్ల తొలగింపే లక్ష్యం
- రకరకాల సాకులు చూపిస్తూ ఓట్ల తొలగింపు దరఖాస్తులు
- చనిపోయారని, నకిలీవని, వలసపోయారని, రెండుచోట్ల ఉన్నాయని దొంగ అప్పీళ్లు
- పది లక్షల ఓట్లు తొలగించాలని డిమాండ్
- టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ ఫారం 7ల గంపగుత్త దరఖాస్తులు
- అందులో సింహభాగం తప్పుడు దరఖాస్తులేనని తేల్చిన అధికారులు
- ఆ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి నివేదికలు సమర్పించిన కలెక్టర్లు
- కుట్రలను రట్టు చేసిన కలెక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న టీడీపీ నేతలు
- కుప్పంలో 2,435 మంది చనిపోయినట్లుగా సృష్టించిన టీడీపీ
- పుంగనూరు, నగరి, జీడీ నెల్లూరులోనూ 4,780 మందిని చంపేసిన కోనేరు సురేష్
- తప్పుడు సమాచారంతో ఫారం–7లు దరఖాస్తు చేయడం ఐపీసీలో సెక్షన్–182 ప్రకారం నేరం
- ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లో సెక్షన్ 31 ప్రకారం ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం
- వచ్చే ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదనే ఆందోళనతో యథావిధిగా తెలుగుదేశం అడ్డదారులు
- ఎన్నికల సంఘం నిబంధనలను అతిక్రమించి.. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న టీడీపీ
- 2015–17 మధ్య వైఎస్సార్‌సీపీకి చెందిన 50.23 లక్షల ఓట్లు సేవా మిత్ర యాప్‌తో తొలగింపు
- వాటిపై అప్పట్లో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌సీపీ
- విచారణ జరిపి 2019లో 31.97 లక్షల ఓట్లను జాబితాలో చేర్చిన ఎన్నికల సంఘం



సాక్షి, అమరావతి: ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో గెలుపొందడానికి రాజకీయపార్టీలు ప్రయత్నించడం సాధారణం. కానీ.. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ మాత్రం ఇందుకు భిన్నం. అడ్డదారుల్లో గెలుపొందటానికి ప్రయత్నించడం ఆ పార్టీ నైజం. ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడటం ద్వారా ఎన్నికల్లో గెలుపొందడానికి కుట్రలు చేయడం టీడీపీ రివాజుగా మార్చుకుంది. విభజన నేపథ్యంలో 2014 ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో 35 లక్షలకుపైగా దొంగ ఓట్లు చేర్పించి.. కేవలం 5 లక్షల ఓట్ల తేడాతో అధికారంలోకి రావడం అందరికీ గుర్తుండే ఉంటుంది. అధికారంలోకి వచ్చాక సేవా మిత్ర యాప్‌తో 2015–17 మధ్య 50.23 లక్షల మంది

మిగతా 16వ పేజీలో ▶



చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన సామాజిక సాధికార సభకు భారీగా హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

పలమనేరులో మిన్నంటిన సాధికార నినాదం

- పలమనేరులో సామాజిక సాధికార బస్సు యాత్ర
- భారీగా తరలివచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు

2లో

గ్రామాల అభివృద్ధిని అడ్డుకోబోయి..

బోర్లాపడ్డ విపక్షాలు

- గ్రామీణ ప్రాంతాలకు రావాల్సిన నిధుల్ని 8 నెలలుగా అడ్డుకొన్న విపక్షాలు
- రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా తిప్పికొట్టడంతో నిధులు విడుదల చేస్తున్న కేంద్రం
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏటా కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు
- గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు రూ.2,010 కోట్లు
- తొలుత రూ.988 కోట్లు విడుదల చేసిన కేంద్రం
- ఆ తర్వాత టీడీపీ, జనసేన నేతలు, బీజేపీ నేత పురందేశ్వరి ఫిర్యాదులు
- వాటిపై పరిశీలనకు వచ్చిన కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులు
- కేంద్రం సందేహాలను పూర్తిగా నివృత్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- తదుపరి నిధుల విడుదలకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సిఫారసు

- వివరాలు 15లో ▸

న్యూస్‌రీల్

భారత మహిళల మరో చరిత్ర



ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు 347 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మహిళల క్రికెట్ టెస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద విజయం. భారత్ రెండో ఇన్నింగ్స్‌ను 186 పరుగులకు డిక్లేర్ చేయగా.. 479 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 131 పరుగులకు ఆలౌట్ అయింది.

వివరాలు 10లో ▸

ఎమ్మెల్సీ సాబ్జి మృతి కేసు.. పోలీసుల అదుపులో డ్రైవర్



ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేసులో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎమ్మెల్సీ సాబ్జి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

వివరాలు 3లో ▸

అయోధ్యకు 1,000 రైళ్లు..

- రామ మందిరం ప్రారంభమైన తొలి వంద రోజులు ఏర్పాటు
- జనవరి 19 నుంచి ఈ అదనపు రైళ్లను నడిపే యోచన
- డిసెంబర్ 23 నుంచి రిజర్వేషన్లు!



6లో

ఆత్మాహుతికి ప్లాన్ వేశారు!

- 'లోక్‌సభ' నిందితుల యోచన
- సభలో కరపత్రాలు పంచాలనీ భావించారు
- చివరికి సభలోకి దూకే ప్లాన్ అమలు: పోలీసులు



6లో

ఉత్తమ పోలీసులకు అవార్డులు

- 2022 సంవత్సరానికి 76 మందికి డీజీపీ డిస్క్ అవార్డులు ప్రదానం
- కానిస్టేబుల్ నుండి అదనపు డీజీ వరకు అధికారులకు అవార్డులు
- 15 మంది ఎస్పీలకు గోల్డ్ మెడల్స్



2లో

అచీవర్స్ జాబితాలో ఏపీ



సరుకు రవాణా సేవల సామర్థ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ మరో ఘనతను సొంతం చేసుకుంది. లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్–2023లో అచీవర్స్‌గా నిలిచిన 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ తొలి స్థానం దక్కించుకుంది. కర్ణాటక, తమిళనాడు, చండీగఢ్, గుజరాత్, సిక్కిం, త్రిపుర, ఢిల్లీ, అసోం, హరియాణా, పంజాబ్, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ సైతం అచీవర్స్‌గా స్థానం దక్కించుకున్నాయి.

- వివరాలు 12లో ▸

'కాఫీ'తో కమ్మదనం..

గిరిజన జీవనం!

కాఫీ సాగుతో గిరిజనులకు లాభాల పంట

ప్రభుత్వ ప్రోత్సాహంతో మెరుగుపడిన బతుకు చిత్రం



- పోడు వ్యవసాయం నుంచి వాణిజ్య పంట కాఫీ సాగు
- అల్లూరి జిల్లా 11 మండలాల్లో 2,58,021 ఎకరాల్లో కాఫీ సాగు
- 2,46,139 మంది గిరిజన రైతుల జీవితాల్లో లాభాల ఘుమఘుమలు
- ఏపీలోని ఏజెన్సీ ప్రాంతంలో అరబికా రకాన్ని ఎక్కువగా పండిస్తున్న రైతులు

- వివరాలు 12లో



ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

మధ్యవర్తులతో పనిలేకుండా పింఛన్



నా భర్త చినఅప్పారావు ఎనిమిదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. 2017లో వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. జన్మభూమి కమిటీ సిఫార్సు లేదని తిరస్కరించారు. ఏడాది తరువాత మళ్లీ దరఖాస్తు చేశాను. అప్పుడూ అదే పరిస్థితి తలెత్తితే నేరుగా అధికారుల వద్దకు వెళ్లాను. పంచాయతీలోని తెలుగుదేశం పార్టీకి చెందిన జన్మభూమి కమిటీ సభ్యులు సంతకం పెడితేనే పింఛన్ మంజూరు చేస్తామని తెగేసి చెప్పారు. అధికారులు చెప్పినట్లే జన్మభూమి కమిటీని కలిస్తే కనీసం పట్టించుకోలేదు. భర్తను కోల్పోయానన్న కనికరం కూడా లేకుండా టీడీపీ జెండా పట్టుకుంటేనే పింఛన్ వచ్చేలా చేస్తామని షరతులు పెట్టారు. అలా మూడేళ్లు నానాతిప్పలు పెట్టి జన్మభూమి కమిటీలోని టీడీపీ నాయకులు పింఛన్ లేకుండా చేశారు. 2019లో ఈ ప్రభుత్వం రాగానే పార్టీలతో పనిలేకుండా ఎలాంటి షరతులు లేకుండా నాకు పింఛన్ మంజూరైంది. ఇప్పుడు ప్రతీ నెల ఒకటో తేదీనే వలంటీర్ వచ్చి ఇంటి వద్దే నాకు పింఛన్ ఇస్తున్నారు. మా పాప సౌజన్యకు వరుసగా నాలుగు దఫాలు ఏటా రూ.15 వేల వంతున జగనన్న అమ్మ ఒడి పడింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతోంది. జగనన్న విద్యా దీవెన కోసం పేరు నమోదు చేసుకున్నారు. వైఎస్సార్ ఆసరా ద్వారా డ్వాక్రా రుణమాఫీ అయింది. ఇలా మాకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చాలా మేలు జరిగింది. ఎప్పటికీ జగనన్నే సీఎంగా కొనసాగాలని కోరకుంటున్నాము. – కిల్లాన దేవి, ఇప్పిలివానిపాలెం, పెందుర్తి మండలం, విశాఖపట్నం జిల్లా

(సమ్మంగి భాస్కర్, విలేకరి, పెందుర్తి)

గూడు ఇచ్చిన దేవుడు..



మీరు పెద్ద కులపోళ్లు.. మీకు ఇల్లు ఎందుకంటూ వచ్చిన పట్టాను కూడా గత పాలకులు లాక్కుంటే ఈ ప్రభుత్వం వచ్చాక ఇంటి స్థలంతో పాటు డబ్బు కూడా మంజూరు చేయడంతో ఏళ్ల తరబడి ఎదురుచూసిన మా సొంతింటి కల నిజమైంది. మాది కృష్ణాజిల్లా గన్నవరం మండలం ఆత్కూరు గ్రామం. 20 సంవత్సరాల క్రితం బతుకు తెరువుకోసం గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి వలస వచ్చేశాం. మాకు ఏ పనులూ చేతకాకపోవడంతో మా వారు హరిప్రసాద్‌తో కలిసి టిఫిన్ బండి పెట్టుకొని జీవనం సాగిస్తున్నాం. మాకు ఇద్దరు పిల్లలు. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు మావి. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లల్లో ఉంటూ బాడుగ కట్టలేక ఇబ్బందులు పడేవాళ్లం. పదేళ్ల క్రితం ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకుంటే అప్పటి పాలకులు స్థలం మంజూరు చేసి కూడా 'పెద్ద కులపోళ్ల మీకు ఇల్లు లేకపోవడమేమిటి ఎక్కడో ఓ చోట ఉంటుంది కదా' అంటూ దానిని తీసుకున్నారు. దీంతో సొంత ఇంటిపై ఆశ చంపుకొని అద్దె ఇంట్లోనే జీవనం కొనసాగించాం. ఇద్దరు పిల్లలకు పెళ్లిళ్లు చేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఇంటి స్థలం కోసం అర్జీ పెట్టుకున్నాం. జగనన్న లేఅవుట్‌లో మాకు స్థలం కేటాయించారు. దీంతోపాటు రూ. 1.80 లక్షల నగదు కూడా మంజూరు చేయడంతో దీనికి మరికొంత కలుపుకొని ఇల్లు కట్టుకున్నాం . ఇప్పుడు అద్దె కట్టాల్సిన బాధ లేదు. సొంత ఇంటిలో ప్రశాంతంగా ఉంటున్నాం. మా ఆయనకు వృద్ధాప్య పింఛనుతో పాటు, నాకు ఈబీసీ నేస్తం కింద రూ. 15 వేలు నా ఖాతాలో జమయింది. మా చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన ఈ ప్రభుత్వానికి మేము జీవితాంతం రుణపడి ఉంటాం. మాలాంటి నిరుపేదలను కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం ఆదుకోవడం సంతోషంగా ఉంది.

– వందనపు శ్యామలాదేవి. ఫిరంగిపురం. గుంటూరు జిల్లా

(డి.సత్యనారాయణ, విలేకరి, ఫిరంగిపురం. గుంటూరు జిల్లా)

కుటుంబానికి ఆసరా అయ్యాను



నేను షిర్డి సాయి మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. పేద కుటుంబం. భర్త రోజువారీ కూలీ కావ డంతో కటుంబ పోషణ కష్టంగా ఉండేది. మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్న నాకు వైఎస్సార్ ఆసరా పథకంలో ఏడాదికి రూ.18,000 చొప్పున మూడేళ్లగా రూ.54,000 లబ్ధి చేకూరింది. ఆ మొత్తంతో మా సొంతూరైన కాకినాడ జిల్లా తుని మండలం గొల్లంపేట గ్రామంలో చిన్నపాటి టిఫిన్ సెంటర్ పెట్టాను. సొంతంగా సరుకులు కొని వాటితో కూరల వంటి పలు రకాల వంటకాలను తయారు చేసి విక్రయిస్తున్నాను. ఆసరా సొమ్మును పెట్టుబడిగా పెట్టి సొంత కాళ్లపై నిలబడి కుటుంబానికి బాసటగా ఉన్నాను. గతంలో వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు చేసేదాన్ని. వచ్చిన ఆదాయంలో సగం వడ్డీగా కట్టేదాన్ని. ఆ పరిస్థితుల నుంచి మనసున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆసరా పథకంతో మాలాంటి పేదల జీవితంలో వెలుగులు నింపారు. నాకు 45 సంవత్సరాలు నిండడంతో వైఎస్సార్ చేయూత పథకం కింద ఏడాదికి రూ.18,750 చొప్పున మూడేళ్లకు రూ.56,250 అందుకున్నాను. ఓ వైపు ఆసరా. చేయూత పథకాలు నా జీవితానికి భరోసాగా నిలిచాయి. నాకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం కుమారుడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కుమార్తెకి వివాహం చేశాం. ఇప్పుడు మా కుటుంబం ఆనందంగా ఉంది. జగన్ చేసిన మేలు మరచిపోలేం. – నాళం వెంకట లక్ష్మి, గొల్లపేట

(రెడ్డి చిట్టిబాబు, విలేకరి, తుని)

పలమనేరులో మిన్నంటిన సాధికార నినాదం

- పలమనేరులో ఘనంగా సామాజిక సాధికార బస్సు యాత్ర
- భారీగా తరలి వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు
- యాత్రకు అడుగడుగునా నీరాజనాలు
- జై జగన్, జగనే కావాలి అంటూ నినాదాల హోరు
- వర్షం కురుస్తున్నా సభ నుండి కదలని జనం



ప్రసంగిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి



చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన బహిరంగ సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

సాక్షి, చిత్తూరు/పలమనేరు: సాధికార నినాదంతో చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం మార్మోగింది. నియోజకవర్గంలోని పలమనేరు, పెద్దపంజాణి, వీకోట, బైరెడ్డిపల్లి మండలాల నుంచి భారీగా తరలి వచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలతో శనివారం సామాజిక సాధికార బస్సు యాత్ర ఘనంగా జరిగింది. యాత్రలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు తొలుత గంగవరం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ జనసందోహం మధ్య యాత్ర బయల్దేరింది. ఈ యాత్రకు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. జై జగన్ అని నినదిస్తూ పూలు జల్లుతూ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం అశేష జన సందోహం మధ్య సామాజిక సాధికార సభ జరిగింది. సభ ఆద్యంతం జై జగన్, జగనే కావాలి అంటూ ప్రజలు నినాదాలతో సభా ప్రాంగణాన్ని హోరెత్తించారు. సన్నగా వర్షం కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా సభను విజయవంతం చేశారు.

జగనన్నతోనే సామాజిక న్యాయం: డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అక్కున చేర్చుకొని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని డిప్యూటీ సీఎం అంజాద్ బాషా చెప్పారు. సామాజిక న్యాయమంటే ఏమిటో చేతల్లో చూపించిన ముఖ్యమంత్రి జగన్ ఒక్కరేనని తెలిపారు. సీఎం జగన్ అధికారంలోకి వస్తూనే బడుగు, బలహీన వర్గాలకు అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్య రంగాలను అత్యాధునికంగా తీర్చిదిద్దారని, అందరికీ సొంతింటి కలను నిజం చేస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నారని తెలిపారు. రాజకీయ రంగంలోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అందలం ఎక్కిస్తున్నారన్నారు. కేబినెట్ నుంచి నామినేటెడ్ పదవుల వరకు అన్నింటిలోనూ ఈ వర్గాలకే పెద్ద పీట వేశారని చెప్పారు. సీఎం జగన్ చలవతో నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు తలెత్తుకొని తిరుగుతున్నారని అన్నారు.

సీఎం జగన్ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారు: డిప్యూటీ సీఎం నారాయణస్వామి

రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నది సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని డిప్యూటీ సీఎం నారాయణస్వామి చెప్పారు. సీఎం జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నారని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు, ఈనాడు రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, టీవీ 5 అభివృద్ధి నిరోధక శక్తులని పేద పిల్లల చదువుల కోసం ట్యాబ్‌లిస్తే వాటి కారణంగా ఎంతో నష్టమంటూ రామోజీరావు తప్పుడు కథనం రాశారని, ఆయన మనవడు మాత్రం ట్యాబ్‌లు వాడొచ్చా అని ప్రశ్నించారు. రూ.700 కోట్లతో పలాసలో ఫిల్టర్ నీళ్ళిచ్చి, కిడ్నీ ఆస్పత్రిని కట్టినా ఎల్లోమీడియా కడుపు మంటతో తప్పుడు రాతలు రాసిందన్నారు.

ప్రతిపక్షానికి బాధగా ఉంది: మంత్రి జయరామ్

బీసీలకు పెద్దపీట వేసింది సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. మన బిడ్డలు బాగా చదివి బాగుపడుతుంటే ప్రతిపక్షానికి చాలా బాధగా ఉందని అన్నారు. వాల్మీకి కులస్థుడైన తన తలరాతను మార్చింది కేవలం జగనన్నే అన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మేలు జరగాలంటే జగనన్న రావాల్సిందే

మాజీమంత్రి, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నాఎస్సీ, నా ఎస్టీ, నాబీసీ, నా మైనారిటీ అని చెప్పే వ్యక్తి సీఎం జగన్ మాత్రమేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో పనులు కావాలంటే జన్మభూమి కమిటీ వాళ్ళ ఇంటి ముందుకెళ్లి నిలబడాలని, అదే వైఎస్ జగన్ ప్రభుత్వంలో పథకాలే ఇంటి ముందుకొస్తున్నాయని తెలిపారు. పక్క రాష్ట్రంలో 8 చోట్ల పోటీ చేసినా డిపాజిట్లు దక్కని దత్తపుత్రుడు ఇక్కడకొచ్చి తాటతీస్తా.. తొక్కతీస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

మరో శ్రీలంక అని విషప్రచారం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుంచి ఇప్పటివరకు పలమనేరు నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధికి రూ.2,200 కోట్లు ఖర్చు చేశారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ చెప్పారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ సీఎం జగన్‌నే ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, రమేష్ యాదవ్, డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు గోపాలపురం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్ర

దేవరపల్లి: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మేలు, వారిని సామాజిక సాధికారత వైపు నడిపించిన వైనాన్ని వివరించేందుకు వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఆదివారం తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో జరగనుంది.

రొయ్యలు డోర్ డెలివరీ

- వివిధ రూపాల్లో 40–120 కౌంట్ వరకు సరఫరా
- రోజువారీ మార్కెట్ రేట్లను బట్టి ధరల నిర్ణయం
- పరిమాణం పెరిగేకొద్దీ కిలోకు రూ.50 నుంచి రూ.100 వరకు తగ్గింపు
- ప్రయోగాత్మకంగా భీమవరం పరిసర ప్రాంతాల్లో సరఫరా



సాక్షి, అమరావతి రాష్ట్రంలో రొయ్యల వినియోగం పెంచేందుకు ప్రభుత్వం ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. ఎగుమతులకే పరిమితమైన ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ రొయ్యలను ఇక నేరుగా వినియోగదారుల చెంతకు చేర్చాలని సంకల్పించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ ప్రక్రియను అమలుచేసేందుకు ఏపీ రొయ్య రైతుల ఫెడరేషన్ సైతం ముందుకొచ్చింది. సాధారణంగా.. స్థానికంగా సాగై మార్కెట్లోకి వచ్చే 80–120 కౌంట్ రొయ్యలు కాకుండా మిగిలిన కౌంట్ రొయ్యలు వివిధ రూపాల్లో ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఈ హైకౌంట్ రొయ్యలను కూడా వివిధ రూపాల్లో డోర్ డెలివరీ చేయనున్నారు. ఇందులో భాగంగా.. ముందుగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పరిసర ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా దీనిని అమలుచేస్తున్నారు. ఆ తర్వాత డిమాండ్ ఆధారంగా రాష్ట్రంలోని ప్రముఖ నగరాలు, పట్టణ ప్రాంతాలకు ఈ విధానాన్ని విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఏపీలో సగటు వినియోగం 1.5 కిలోలే..

రొయ్యల వినియోగంలో ప్రపంచంలో చైనా నంబర్–1 అని చెప్పాలి. ఇక్కడ సగటున ప్రతిఒక్కరూ ఏటా 10–12 కిలోల రొయ్యలు తింటారు. అమెరికాలో 8–10 కిలోలు.. యూరోపియన్ దేశాల్లో 8 కిలోలకు పైగా తీసుకుంటారు. కానీ, రొయ్యల ఉత్పత్తిలో రారాజుగా ఉన్న మనదేశంలో మాత్రం వీటి వినియోగం సగటున 800 గ్రాములకు మించడంలేదు. అలాగే, రొయ్యల సాగు, దిగుబడులు, ఎగుమతుల్లో నెం.1గా ఉన్న మన రాష్ట్రంలో ఇది 1.5 కిలోలు మాత్రమే. ఈ నేపథ్యంలో.. రొయ్యల తలసరి వినియోగం పెంచడమే లక్ష్యంగా ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రాన్స్ ఫెస్టివల్స్ నిర్వహిస్తూ వాటిలో ఉండే పోషకాలపై విస్తృత ప్రచారం చేస్తూనే మరోవైపు ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ రొయ్యలను సామాన్య వినియోగదారులకూ అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ఆ కౌంట్ రొయ్యలకు విదేశాల్లో గిరాకీ..

సాధారణంగా.. 20–60 కౌంట్ రొయ్యలు స్థానిక మార్కెట్లలో పెద్దగా అందుబాటులో ఉండవు. ఇవన్నీ విదేశాలకు ఎగుమతి అవుతుంటాయి. ప్రధానంగా హోల్‌ష్రింప్స్ (ఎలాంటి ప్రాసెసింగ్ చేయకుండా తల, తోక భాగాలతో సహా), హెడ్‌లెస్ షెల్‌ఆన్ (తలభాగం తీసినవి), పీల్డ్ టేల్‌ఆన్ (పూర్తిగా వలిచిన రొయ్యపప్పు), పీల్డ్ డీవియండ్ టేల్‌ఆన్ (తల, షెల్, శరీరంలోని భాగాలను తీసివేసి), బటర్‌ఫ్లై టేల్‌ఆన్ (తల, ఇతర వ్యర్థపదార్థాలను తీసేసి తోకతో సహా బటర్‌ఫ్లై ఆకారంలో కట్ చేస్తారు), బటర్‌ఫ్లై టేల్‌ఆఫ్ (తల, తోక, ఇతర వ్యర్థ పదార్థాలను తీసేసి బటర్‌ఫ్లై ఆకారంలో కట్ చేస్తారు) రూపాల్లో విదేశాలకు ఎగుమతి అవుతుంటాయి.

నెలరోజులకు పైగా నిల్వ ఉండేలా..

రొయ్యల దేశీయ వినియోగం పెంచేందుకు వండుకోవడానికి సిద్ధంగా ఉన్న వనామీ రొయ్య పప్పును విదేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తున్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో సామాన్య వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఎగుమతి చేసేందుకు ఏ విధంగా ప్రాసెస్ చేస్తారో అదే రీతిలో పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేసిన రొయ్యలను కనీసం నెలరోజులకు పైగా నిల్వ ఉండేటట్లుగా వివిధ రూపాల్లో ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో సరఫరా చేయనున్నారు. సాధారణంగా ప్రాసెస్ చేసిన కిలో రొయ్య పప్పు అంటే 800 గ్రా. పప్పు, 200 గ్రా. ఐస్‌తో ఉంటుంది. కానీ, ఐస్‌తో సంబంధం లేకుండా రొయ్యపప్పు నికర బరువు ఆధారంగానే ధర చెల్లించే ఏర్పాటుచేశారు. పైగా ఏరోజుకారోజు వలిచిన పప్పునే డోర్ డెలివరీ చేస్తారు. ముందుగా వీటిని ప్రయోగాత్మకంగా భీమవరం పరిసర ప్రాంతాల్లో ఉచితంగా డోర్ డెలివరీ చేస్తారు. ఆ తర్వాత ఇతర నగరాలు, పట్టణాలతో పాటు రవాణా సౌకర్యం ఉన్న అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తారు. ఇలా ఆర్డర్‌పై సప్లైచేసే రొయ్యపప్పు ధరలను కౌంట్, క్వాంటిటీ, వెరైటీ, దూరాన్ని బట్టి నిర్ణయిస్తారు. ఆర్డర్‌పై రెండ్రోజుల వ్యవధిలో ఎంత పరిమాణం కావాలన్నా సరఫరా చేస్తారు. మరోవైపు.. రొయ్యలతో పాటు అందుబాటులో ఉండే అన్ని రకాల చేపలను కూడా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రొయ్య పప్పు ధరలు..

కౌంట్	కిలో(రూ.లో)
100	600
90	620
80	640
70	680
60	720
50	780
45	800
40	850

స్థానిక వినియోగం పెంచడమే లక్ష్యం..



రొయ్య కౌంట్‌ను బట్టి కిలో రూ.600 నుంచి రూ.850 ధరగా నిర్ణయించారు. మార్కెట్ రేటు హెచ్చు తగ్గులను బట్టి ధరల్లో మార్పులుంటాయి. అదే 20 కిలోలకు పైబడి ఆర్డర్లకు కిలోకు రూ.50 నుంచి రూ.100 వరకు డిస్కౌంట్ ఇస్తాం. ఆర్డర్ ఇవ్వాలనుకునే వారు ఫెడరేషన్‌కు చెందిన: 9661664779లో ఆర్డర్ ఇవ్వొచ్చు. ముఖ్యంగా.. స్థానిక వినియోగం పెంచడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేస్తున్నాం.

– జీవీ సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి, ఏపీ రొయ్య రైతుల సమాఖ్య

ఏపీ సీఆర్‌డీఏలో 397 ప్లాట్లకు ఈ-వేలం

- సులభ వాయిదాల్లో చెల్లింపు సదుపాయం
- ధరలో 60%పైనే రిజిస్ట్రేషన్ ఫీజు
- కమిషనర్ వివేక్ యాదవ్

సాక్షి, అమరావతి: ఏపీ సీఆర్‌డీఏ పరిధిలోని నాలుగు టౌన్ షిప్‌ల్లో 397 నివాస, వాణిజ్య ప్లాట్లను ఈ–వేలం ద్వారా అమ్మకానికి ఉంచినట్టు సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని విజయవాడ పాయకాపురం, తాడేపల్లి–మంగళగిరి కార్పొరేషన్ పరిధిలో అమరావతి టౌన్‌షిప్, తెనాలి చెంచుపేట టౌన్‌షిప్, ఇబ్రహీంపట్నం ట్రక్కు టెర్మినల్ టౌన్‌షిప్‌ల్లో వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో 18 లాట్లలో ఇవి ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల కొనుగోలుదారులు ఆన్‌లైన్‌లో గానీ, ఫోన్ ఓటీపీ ద్వారా గానీ ప్లాట్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్లాట్లు తీసుకున్నవారికి ధరలో 60 శాతంపైనే రిజిస్ట్రేషన్ చార్జీలు ఉంటాయన్నారు. ఆ మొత్తాన్ని ఏడాదిలో నాలుగు వాయిదాల్లో చెల్లించవచ్చని తెలిపారు. ఆసక్తి గలవారు https://konugolu.ap.gov.in లేదా https://crda.ap.gov.in వెబ్‌సైట్‌లో జనవరి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఫిబ్రవరి 12న ఈ-వేలం ఉంటుందని, సమాచారం కోసం 0866-2527124 నంబర్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

కారుణ్య నియామకాలకు అన్న, అక్క అర్హులే

- లోకాయుక్త సిఫార్సుల మేరకు జీవో నంబర్ 612లో సవరణలు

కర్నూలు(సెంట్రల్): అవివాహితుడైన ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే పెళ్లికాని అతని అన్న.. అక్క కూడా కారుణ్య నియామకాలకు అర్హులేనని లోకాయుక్త స్పష్టంచేసింది. గతంలో అవివాహితుడైన ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే కేవలం పెళ్లికాని తమ్ముడు, చెల్లెలికి మాత్రమే కారుణ్య నియామకాలకు అర్హత ఉండేది. ఈ నిబంధన సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని లోకాయుక్త అభిప్రాయపడింది. విశాఖపట్నం జిల్లా కొయ్యూరు ప్రాంతానికి చెందిన సోమల కాంతమ్మ తన చిన్న కుమారుడు ఎస్.మహేష్ పోలీసు శాఖలో గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తూ చనిపోయాడని, కారుణ్య నియామకం కింద పెద్ద కుమారుడు ఎస్.అప్పలరాజుకు ఉద్యోగం ఇవ్వాలని అధికారులను కోరారు. అయితే, జీవో నంబర్ 612 ప్రకారం పెద్ద కుమారుడు లేదా పెద్ద కుమార్తెకు ఉద్యోగం ఇవ్వడం సాధ్యం కాదని, మరణించినవారి కన్నా చిన్నవారికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో ఆమె 2021లో లోకాయుక్తను ఆశ్రయించారు. ఉద్యోగి అన్న, తమ్ముడు లేదా అక్క, చెల్లెలు ఎవరైనా కారుణ్య నియామకానికి అర్హులేనని, అందుకు సంబంధించిన జీవో నంబర్ 612ను సవరించాలని ప్రభుత్వానికి లోకాయుక్త సిఫార్సు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 612ను సవరణ చేసి జీవో నంబర్ 18 జారీ చేసింది. ఈ జీవో ప్రకారం అవివాహితుడైన ఉద్యోగి మరణిస్తే పెళ్లికాని అన్న, తమ్ముడు లేదా అక్కాచెల్లెళ్లలో ఎవరికైనా ఉద్యోగం ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని లోకాయుక్తకు శనివారం ప్రభుత్వం నివేదించింది. నూతన జీవో ప్రకారం కాంతమ్మ పెద్ద కుమారుడు అప్పలరాజుకు విశాఖపట్నం జిల్లాలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చినట్లు ఆ జిల్లా కలెక్టర్ లోకాయుక్తకు నివేదించారు. దీంతో ఫిర్యాదు విచారణను ముగించినట్లు లోకాయుక్త చైర్మన్ జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు.

అనర్హుల పట్టాదార్ పాస్ పుస్తకాలు రద్దు చేయండి

కలెక్టర్లకు సీసీఎల్‌ఏ ఆదేశాలు

సాక్షి, అమరావతి: పట్టాదార్ పాస్ పుస్తకాల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ కారణాలతో అనర్హులకు మంజూరు చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రద్దు చేయాలని భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. అనర్హులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరైనట్టు చాలాకాలంగా ఫిర్యాదులొస్తున్నాయి. అక్రమంగా పొందిన పాస్ పుస్తకాల ఆధారంగా అనర్హులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సబ్సిడీలు పొందుతున్నారు. తమ భూములు కాకపోయినా వాటిపై పాస్ పుస్తకాలు పొంది రుణాలు, సబ్సిడీలు పొందుతున్న దృష్ట్యా అలాంటి కేసులను గుర్తించి నోటీసులు ఇవ్వాలని, విచారణలో పాస్ పుస్తకాలు పొందిన వారు అనర్హులని తేలితే వాటిని రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇటీవల సర్క్యులర్ జారీ చేశారు. వాటి స్థానంలో అర్హులైన భూ యజమానులను గుర్తించి వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని సూచించారు. భూముల రీ సర్వే చేసే క్రమంలో అనర్హులకు జారీ అయిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన వారి పేర్లను మాత్రమే వెబ్‌ల్యాండ్‌లోకి ఎక్కించాలన్నారు. వారికి భూ యాజమాన్య హక్కు పత్రాలు ఇవ్వాలని సూచించారు.

గిరిజన ఒప్పంద కార్మికుల వేతనాలపై అధ్యయన కమిటీ

- 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి



మంత్రి రోజాకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న జీసీసీ మాజీ చైర్‌పర్సన్ శోభారాణి

సాక్షి, అమరావతి: ఏజెన్సీలో పర్యాటక శాఖ పరిధిలోని గిరిజన ఒప్పంద కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉత్తర్వులు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు, విశాఖ జిల్లాల్లో పనిచేసే ఒప్పంద కార్మికులు, రోజువారీ వేతన ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి 15 రోజుల్లో కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ కమిటీకి చైర్మన్‌గా ఏపీ టూరిజం మేనేజింగ్ డైరెక్టర్ వ్యవహరిస్తారు. ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ, యువజన సాంస్కృతిక శాఖ అదనపు కార్యదర్శి సభ్యులుగాను, టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మెంబర్ కన్వీనర్‌గాను వ్యవహరిస్తారు. కాగా, పదేళ్లుగా పనిచేస్తున్న గిరిజన కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడంపై జీసీసీ మాజీ చైర్మన్ శోభా స్వాతిరాణి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల వేతనాల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకరించిన మంత్రి ఆర్కే రోజా, రజత్ భార్గవలను కలిసి స్వాతిరాణి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు అవార్డులు

- 2022 సంవత్సరానికి 76 మందికి డీజీపీ డిస్క్ అవార్డులు ప్రదానం
- 15 మంది ఎస్పీలకు గోల్డ్ మెడల్స్
- 56 మందికి సిల్వర్, 5 గురికి బ్రాంజ్ మెడల్స్



అవార్డులు పొందిన పోలీసులతో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతల విభాగంలో 2022 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 76 మంది పోలీసు కానిస్టేబుళ్ల, అధికారులకు డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి డీజీపీ డిస్క్ అవార్డులు అందజేశారు. మంగళగిరిలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతల విభాగం, దిశ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నుంచి అదనపు డీజీ వరకు వీటిని ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది ఎస్పీలు గోల్డ్ మెడల్ అందుకున్నారు. కానిస్టేబుల్ నుండి ఐపీఎస్‌ల వరకు 56 మంది సిల్వర్ మెడల్స్, 5 మంది డీఎస్పీలు, ఏఎస్‌ఐలకు బ్రాంజ్ మెడల్స్‌ను డీజీపీ అందజేశారు.

సత్ఫలితాలు ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ : డీజీపీ

రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది జూన్ నుంచి చేపట్టిన కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం సత్ఫలితాలు ఇస్తోందని డీజీపీ తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క యూనిట్ అధికారి (సీపీ, ఎస్పీ) వారి పరిధిలోని ముఖ్యమైన ఐదు, ఆరు కేసులు ప్రతిరోజూ పర్యవేక్షించేలా చూస్తున్నామన్నారు. షెడ్యూల్ మేరకు కోర్టులో జరుగుతున్న కేసు విచారణ పురోగతిపై సమీక్షించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా ఈ సంవత్సరం తీవ్రమైన నేరాల నమోదు శాతం గణనీయంగా తగ్గిందని తెలిపారు. నేరాల తీవ్రత ఆధారంగా గత సంవత్సరంలో గుర్తించిన 165 కేసులు న్యాయస్థానాల్లో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి నూరు శాతం నిందితులకు శిక్షలు పడ్డాయని చెప్పారు.

ఇతర విభాగాల్లోనూ ఉత్తమ సేవలను గుర్తిస్తాం

పోలీస్ శాఖలోని ఇతర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), సీఐడీ, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటెలిజెన్స్, ఏపీఎస్‌పీ బెటాలియన్స్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబి)లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలు సేకరిస్తున్నట్లు డీజీపీ తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారికి త్వరలోనే డీజీపీ డిస్క్ అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలూ కృషి చేస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఈ అవార్డులను అందిస్తున్నట్టు తెలిపారు.

క్లుప్తంగా...

20న విజయవాడలో సెమీ క్రిస్మస్ వేడుకలు

- హాజరుకానున్న సీఎం వైఎస్ జగన్
- క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ వెల్లడి

సాక్షి, అమరావతి: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 20న సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, వివిధ చర్చిల ఫాదర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రంలో క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని జాన్‌వెస్లీ తెలిపారు.

సీఎం జగన్‌ను అభినందించాల్సిందే

- ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు, కిడ్నీ ఆస్పత్రి ఉపయోగకరం
- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రారంభించిన తాగునీటి ప్రాజెక్టు, కిడ్నీ ఆస్పత్రి, పరిశోధనా కేంద్రాలు ఎంతో ఉపయోగకరమైనవని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ రెండు ప్రాజెక్టులను తక్కువ సమయంలో పూర్తి చేసి ప్రారంభించిన సీఎం జగన్‌ను అభినందించాల్సిందేనని చెప్పారు. శనివారం శ్రీకాకుళంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ తాగునీటి సమస్య వల్లే అక్కడి ప్రజలు కిడ్నీ రోగాల బారిన పడుతున్నట్లు తేలిందన్నారు. ఈ నేపథ్యంలో వంశధార నీటిని శుద్ధి చేసి ఇంటింటికీ సరఫరా చేయడం వల్ల భావితరాల్లో కిడ్నీ వ్యాధి బారిన పడేవారి సంఖ్య తగ్గుతుందని చెప్పారు. కిడ్నీ పరిశోధనా కేంద్రం, ఆస్పత్రి ద్వారా రోగులకు సేవలు అందించడంతోపాటు వ్యాధి కారణాలు తెలుసుకునే పరిశోధనలు ఇక్కడే చేయడం వల్ల ఎంతో మేలు కలుగుతుందని లక్ష్మీనారాయణ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

2047కి భారత్‌ను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

కేంద్ర సహాయ మంత్రి ముంజ్‌పరా మహేంద్రభాయ్



రేణిగుంట: భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు అయిన సందర్భంగా 2047 నాటికి దేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మహిళా శిశు సంక్షేమం, చైల్డ్ డెవలప్‌మెంట్ అండ్ ఆయుష్ శాఖల సహాయ మంత్రి డా.ముంజ్‌పరా మహేంద్రభాయ్ అన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వే కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. కేంద్రప్రభుత్వ పథకాలను తెలిపే స్టాళ్లను పరిశీలించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ.. 2047 నాటికల్లా దేశం స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తోందన్నారు. నవంబర్ 15 నుంచి జార్ఖండ్ నుంచి వికసిత్ సంకల్ప యాత్ర ప్రారంభమైందన్నారు. ప్రతి గ్రామంలో కేంద్రం అందిస్తోన్న పథకాల గురించి అవగాహన కల్పించడంతోపాటు అర్హులై పథకం లబ్ధిపొందని వారు ప్రచార రథం వద్దనే దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5 లక్షలు విలువైన ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రజలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కాగా, కేంద్ర పథకాలను సంబంధించి స్టాళ్లను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వీటిని మహేంద్రభాయ్ పరిశీలించి కొందరు లబ్ధిదారులకు ఆయా పథకాల లబ్ధిని అందజేశారు. రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ విజయకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

యోగేష్ గుప్తా ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

సాక్షి, అమరావతి: ఏపీ టిడ్కో కుంభకోణంలో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో నిందితుడిగా ఉన్న యోగేష్ గుప్తా దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. అసలు టిడ్కో కుంభకోణంపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదని, నమోదు చేయని కేసులో ముందస్తు బెయిల్ ఎలా సాధ్యమని హైకోర్టు ప్రశ్నించింది. టిడ్కో కుంభకోణంపై సీఐడీ కేసు నమోదు చేసిందంటూ పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా యోగేష్ గుప్తా ఈ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారని హైకోర్టు గుర్తు చేసింది. అసలు యోగేష్ గుప్తా చెబుతున్న టిడ్కో కుంభకోణమే లేదని సీఐడీ చెబుతున్న నేపథ్యంలో.. కేవలం ఆందోళన కారణంగా ముందస్తు బెయిల్ మంజూరు చేయడం సాధ్యం కాదని హైకోర్టు తేల్చి చెప్పింది. అందువల్ల బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు శుక్రవారం తీర్పు వెలువరించారు.

పంట ఏదైనా.. మూడింతల ఆదాయం

దేశంలోనే తొలిసారిగా ఏపీలో 'గ్యాప్' సర్టిఫికేషన్



నంద్యాల జిల్లా ఎర్రగుంట్లకు చెందిన ఈ రైతు పేరు కురాకుల ఓబులేసు. రెండెకరాల్లో కొర్రలు సాగు చేశాడు. గ్యాప్ సర్టిఫికేషన్ కోసం గుర్తించిన క్లస్టర్‌లో ఆయన పొలం కూడా ఉంది. పొలం బడిలో చెప్పినట్టుగా తగిన మోతాదులో ఎరువులు వినియోగించాడు. ఒక్కసారి మాత్రమే పురుగుల మందు పిచికారీ చేశాడు. మొత్తంగా ఎకరాకు రూ.4,500 పెట్టుబడి అయ్యింది. 8 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. పంట చేతికొచ్చాక పురుగు మందుల అవశేషాల పరీక్ష చేయించాడు. ఎలాంటి పురుగు మందుల అవశేషాలు లేవని ల్యాబ్‌లో నిర్ధారించి సర్టిఫికెట్ ఇచ్చారు. కొర్రలు కనీస మద్దతు ధర రూ.2.500 ఉండగా.. ఈ సర్టిఫికేషన్ వల్ల క్వింటా రూ.7వేలకు అమ్ముకోగలిగాడు. పెట్టుబడి రూ.9 వేలు పోగా.. నికరంగా రూ.47 వేల ఆదాయం వచ్చింది. ఓబులేసు మాట్లాడుతూ.. 'గతంలో పంటల్ని కనీస మద్దతు ధరకు కూడా కొనేవారు కాదు. ఈ ఏడాది గ్యాప్ సర్టిఫికేషన్ వల్ల మంచి ఆదాయం వచ్చింది' అంటూ ఆనందంగా చెప్పాడు.

- 1,487.47 ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు
- ఇండి గ్యాప్ సర్టిఫికేషన్‌తో 812 మంది రైతులకు లబ్ధి
- 0.1 శాతం కంటే తక్కువగా పురుగు మందుల అవశేషాలు
- 99.99 శాతం ఆర్గానిక్ ఉత్పత్తులుగా గుర్తిస్తూ సర్టిఫికేషన్ జారీ
- సర్టిఫికేషన్‌తో ఎమ్మెస్పీ కంటే రెట్టింపు పైగా ఆదాయం
- రైతు క్షేత్రం నుంచే కొనుగోలుకు పోటీపడుతున్న వ్యాపారులు
- రేపు సర్టిఫికేషన్ జారీకి శ్రీకారం చుట్టనున్న సీఎం వైఎస్ జగన్



నంద్యాల జిల్లా ఎర్రగుంట్ల గ్రామంలో గ్యాప్ సర్టిఫికేషన్ కోసం పంట నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది

సాక్షి, అమరావతి: అన్నదాత కల ఫలిస్తోంది. నచ్చిన చోట.. నచ్చిన వారికి.. నచ్చిన ధరకు పంటల్ని అమ్ముకునే వెసులుబాటు కలుగుతోంది. పండించిన పంటకు ప్రీమియం ధర దక్కుతుండటంతో రైతుల ఆనందానికి అవధుల్లేవు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో జారీ చేస్తున్న గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ (గ్యాప్) సర్టిఫికేషన్‌తో రైతుల తలరాత మారుతోంది. సర్టిఫికెట్స్ జారీ చేసే కార్యక్రమాన్ని ఈ నెల 18వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి శ్రీకారం చుట్టనున్నారు.

ఇన్నాళ్లూ ధ్రువీకరించే వ్యవస్థ లేక

సాగు విధానాలను బట్టి పంట ఉత్పత్తులను ధ్రువీకరించే వ్యవస్థ లేకపోవడం వల్ల అంతర్జాతీయంగా మంచి ధర ఉన్నప్పటికీ అత్యధిక వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను దేశీయంగానే విక్రయించు కోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితికి చెక్ పెట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఏపీ స్టేట్ సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీకి అనుబంధంగా ఏపీ స్టేట్ సేంద్రియ సర్టిఫికేషన్ అథారిటీ (ఏపీ ఎస్వోపీసీఏ)ని ఏర్పాటు చేసింది. తొలి దశలో పొలం బడులు, తోట బడుల ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్న రైతులకు గ్యాప్ సర్టిఫికేషన్ జారీ చేయాలని, రెండో దశలో పూర్తిగా సేంద్రియ సాగు పద్ధతుల్లో పండించే ఉత్పత్తులకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సంకల్పించింది.

క్యూసీఐ గుర్తింపుతో..

ఇండో గ్యాప్ సర్టిఫికేషన్ జారీ కోసం ఏపీ ఎస్వోపీసీఏకు ఇటీవలే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) అక్రిడిటేషన్ జారీ చేసింది. దీంతో దేశంలోనే గ్యాప్ సర్టిఫికేషన్ పొందిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. మలిదశలో ఆర్గానిక్ సర్టిఫికేషన్ కోసం ఎపెడా (ప్రాసెస్ చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ) నుంచి అక్రిడిటేషన్ పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సర్టిఫికేషన్ జారీపై ఎంపిక చేసిన అధికారులు, రైతులకు ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏవో), భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) సౌజన్యంతో వివిధ స్థాయిల్లో విడతల వారీగా శిక్షణ ఇచ్చారు. సర్టిఫికేషన్ పొందేందుకు పంటల సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు మండల వ్యవసాయ అధికారులను టెక్నికల్ అడ్వైజర్లుగా.. వ్యవసాయ, ఉద్యాన సహాయకులను ఫీల్డ్ ఆఫీసర్లుగా.. తనిఖీలు చేసేందుకు అగ్రికల్చర్ డిప్లమో చేసిన వార్ని ఇంటర్నెల్ ఇన్‌స్పెక్టర్స్‌గా నియమించారు.

ఎమ్మెస్పీ కంటే రెండింతల ఆదాయం..

నంద్యాల జిల్లా డోన్ మండలం ఎర్రగుంట్లలో ఎంపిక చేసిన రెండు క్లస్టర్స్‌లో 49 మంది రైతులు 63 ఎకరాల్లో కొర్రలు సాగు చేశారు. సాధారణంగా ఎకరాకు 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఖరీఫ్‌లో నెలకొన్న బెట్ట పరిస్థితుల కారణంగా ఎకరాకు 4 క్వింటాళ్ల చొప్పున 252 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. గతంలో ఎకరాకు రూ.6 వేల నుంచి రూ.8 వేలు ఖర్చయ్యేది. ప్రస్తుతం రూ.4,500 నుంచి రూ.5 వేల పెట్టుబడి అయ్యింది. ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మెస్పీ క్వింటాకు రూ.2,500 కాగా.. రైతులు క్వింటాకు రూ.2,900 నుంచి రూ.4,500 చొప్పున అదనంగా లబ్ధి పొందగలిగారు. 33 మంది రైతులు క్వింటా రూ.5,400 చొప్పున 161 క్వింటాళ్లను, ఏడుగురు రైతులు క్వింటా రూ.6 వేల చొప్పున 43 క్వింటాళ్లు, ఐదుగురు రైతులు క్వింటా రూ.6,300 చొప్పున 28 క్వింటాళ్లు, ఓ రైతు క్వింటా రూ.7 వేల చొప్పున 6 క్వింటాళ్లను విక్రయించారు. ఇలా ఎమ్మెస్పీ కంటే అదనంగా రూ.7.51 లక్షల ఆదాయాన్ని పొందారు. సర్టిఫికేషన్‌తో వ్యాపారులు సైతం పోటీపడి రైతు క్షేత్రాల నుంచే కొనుగోలు చేయడంతో కోత కొచ్చిన కొర్రలను రైతులు ఎమ్మెస్పీకి రెండింతల ధరకు అమ్ముకోగలిగారు.

0.1 శాతం కంటే తక్కువ అవశేషాలు

నాలుగేళ్లుగా వైఎస్సార్ పొలం బడులను ప్రామాణికంగా తీసుకుని గడచిన ఖరీఫ్ సీజన్‌లో జిల్లాకు 250 ఎకరాల చొప్పున 20 జిల్లాల్లో 'గ్యాప్ క్లస్టర్స్'ను ఎంపిక చేశారు. ఈ క్లస్టర్‌లో గ్యాప్ సర్టిఫికేషన్ జారీ కోసం 1,487.47 ఎకరాల్లో వరి, కొర్రలు, రాగులు, వేరుశనగ, మిరప, అరటి, పసుపు, కూరగాయ పంటలను గుర్తించారు. వ్యవసాయ పంటలు సాగు చేసే 622 మంది రైతులతో 20, ఉద్యాన పంటలు సాగు చేసే 190 మందితో 13 ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి గ్యాప్ సర్టిఫికేషన్ కోసం ఏపీ ఎస్ఓపీసీఏ వద్ద రిజిస్ట్రేషన్ చేయించారు. గడచిన ఖరీఫ్ సీజన్ నుంచే గ్యాప్ సర్టిఫికేషన్ జారీకి శ్రీకారం చుట్టారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు తగిన మోతాదులో ఎరువులు, పురుగు మందులు వినియోగించేలా అవగాహన కల్పించారు. వివిధ దశల్లో రైతు క్షేత్రాల నుంచి శాంపిల్స్ తీసి పరీక్షించారు. పురుగు మందుల అవశేషాల స్థాయి 0.1శాతం కంటే తక్కువగా ఉన్నాయని గుర్తించారు. 99.99 శాతం ఆర్గానిక్ ఉత్పత్తులుగా గుర్తిస్తూ వారికి సర్టిఫికేషన్ జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మలి దశలో రైతులను మార్కెటింగ్ ఏజెన్సీలు, ఎగుమతిదారులతో అనుసంధానం చేస్తారు. ఈ సర్టిఫికేషన్స్‌తో వారు పండించే ఉత్పత్తులకు మార్కెట్‌లో ప్రీమియం ధర లభించడంతోపాటు అంతర్జాతీయంగా ఎగుమతి చేసుకునే వెసులుబాటు కలుగుతుంది.

సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా సర్టిఫికేషన్ జారీ



గ్యాప్ సర్టిఫికేషన్ జారీ కోసం ఏపీ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీకి క్యూసీఐ అక్రిడిటేషన్ జారీ చేసింది. సర్టిఫికేషన్‌తో మన రైతులు అంతర్జాతీయంగా పోటీపడే అవకాశం ఏర్పడింది. గడచిన ఖరీఫ్‌లో 1,487 ఎకరాల్లో 812 మంది రైతులకు గ్యాప్ సర్టిఫికేషన్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. సర్టిఫికేషన్ జారీ కార్యక్రమం ఈ నెల 18వ తేదీన అధికారికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

– త్రివిక్రమ్‌రెడ్డి, ఎండీ, ఏపీ సీడ్ సర్టిఫికేషన్ ఏజెన్సీ

చినబాబు చీప్ ట్రిక్స్

- యువగళానికి స్పందన లేకపోవడంతో ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఎత్తులు
- అనకాపల్లి జిల్లా తిమ్మరాజుపేట వద్ద గుంతల్లో నీరుపోసి ఫొటోలకు ఫోజులు



తిమ్మరాజుపేట వద్ద గుంతల్లో నీళ్లు పోసి ఫొటోకు ఫోజిచ్చిన లోకేశ్



లోకేశ్ ఫొటోకు ఫోజులిచ్చిన ప్రదేశం మినహా మిగతా ప్రదేశమంతా పొడిగా ఉన్న రోడ్డు

సాక్షి, అనకాపల్లి/మునగపాక/తుమ్మపాల (అనకాపల్లి జిల్లా): నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు... అన్నట్టుగా ఉంది టీడీపీ నేత నారా లోకేశ్ తీరు. అనకాపల్లి జిల్లాలో ఈ నెల 7వ తేదీతో మిచాంగ్ తుపాను ప్రభావం పోయింది. అప్పటినుంచి చినుకు జాడలేదు. గడచిన వారం రోజుల్లో పొలాలు అన్నీ తడారిపోయాయి. కల్లాల్లోని వరి పంట కడ దశకు చేరుకుంది. కానీ.. లోకేశ్ పుణ్యమా అని ఇప్పుడు రోడ్డుపై ఉన్నపళంగా నీళ్లొచ్చాయి. అక్కడ పచ్చ చొక్కాలతో కలిసి లోకేశ్ ఫొటోలకు ఎడాపెడా ఫోజులిచ్చారు. సెల్ఫీలు తీసుకుని లేనిపోని హడావుడి చేశారు. ఈ ఫొటోలు ఎల్లో మీడియాకు చేరడంతో ఒక్కసారిగా ఊదరగొట్టేశాయి. ఆ రాతలు చూసిన స్థానికులు అవాక్కయ్యారు. నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జిల్లాలో జనం నుంచి ఎక్కడా స్పందన లేకపోవడంతో చినబాబు ఇటువంటి చీప్ ట్రిక్స్‌కు పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి అనకాపల్లి జిల్లా మునగపాక మండలంలో నిర్వహించిన యువగళం పాదయాత్ర సందర్భంగా తిమ్మరాజుపేట వద్ద అచ్యుతాపురం-అనకాపల్లి రహదారిపై గుంతలో టీడీపీ కార్యకర్తలతో నీళ్లు పోయించి మరీ ఫొటోలకు ఫోజులిచ్చిన లోకేశ్ అడ్డంగా దొరికిపోయారు. 22 కిలోమీటర్ల మేర పొడవున్న ఈ రోడ్డులో ఎక్కడా చుక్కనీరు లేదు. అలాంటిది రాత్రి 8 గంటల సమయంలో మరో ఐదు నిమిషాల్లో పాదయాత్రకు విరామం ఇవ్వనున్న దశలో రోడ్డుపై గుంతలో మాత్రం అప్పుడే పెద్ద వర్షం వచ్చినట్టుగా నీళ్లు ప్రత్యక్షమవడంతో స్థానికులు నివ్వెరపోయారు. కేవలం ప్రభుత్వంపై బురద చల్లాలని ఇలా చీప్ ట్రిక్స్‌కు పాల్పడడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

వచ్చేది టీడీపీ ప్రభుత్వమే

ఇదిలా ఉండగా, పాదయాత్రలో భాగంగా లోకేశ్ శనివారం మునగపాక, అనకాపల్లి మండలాల్లో నడిచారు. మునగపాకలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలిపిన లోకేశ్ ఈ సందర్భంగా వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, మరో మూడు నెలల్లో కష్టాలు తీరిపోతాయని చెప్పారు. అనంతరం పూడిమడక రోడ్డు జంక్షన్ వద్ద విశాఖపట్నం-విజయవాడ జాతీయ రహదారి దాటుకుని అనకాపల్లి పట్టణంలోకి ప్రవేశించిన లోకేశ్ నెహ్రూచౌక్ మీదుగా గవరపాలెంలోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. యువగళం యాత్ర 3,100 కిలోమీటర్ల పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడినుంచి మునగపాక మండలం తోటాడలో ఏర్పాటుచేసిన బసకు చేరుకున్నారు.

ఎమ్మెల్సీ సాబ్జి మృతి ఘటనలో పోలీసుల అదుపులో డ్రైవర్

అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

సాక్షి, భీమవరం/ఉండి/ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కేసులో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎమ్మెల్సీ సాబ్జి శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు నుంచి కారులో పాలకొల్లు వెళుతుండగా చెరుకువాడ వద్ద వేగంగా వస్తున్న కారు ఢీకొట్టడం, ఆయన అక్కడికక్కడే మృతిచెందటం తెలిసిందే. ఎమ్మెల్సీ గన్‌మేన్ ముత్యాలరాజు ఫిర్యాదు మేరకు సీఐ కె.వి.వి. సత్యనారాయణ పర్యవేక్షణలో ఉండి ఏఎస్ఐ ఎ.సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఆకివీడు మండలం సిద్ధాపురం శివారు నందమిల్లిపాడు గ్రామానికి చెందిన బోణం స్వామిదినేష్‌గా గుర్తించారు. ఇంటర్ వరకు చదువుకున్న అతడు గ్రామంలో ట్రాక్టర్ నడుపుతుంటాడని, అతడికి లైసెన్సు కూడా లేదని దర్యాప్తులో గుర్తించినట్టు పోలీసులు తెలిపారు. స్వామిదినేష్ బంధువులను భీమవరంలోని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ఆకివీడు మండలం దుంపగడపకు చెందిన ట్రావెల్స్ నిర్వాహకుడు డోకుబత్తి రమేష్ కారును తీసుకెళ్లాడు. వారిని భీమవరంలో దించి తిరిగి వస్తూ చెరుకువాడలో ఎమ్మెల్సీ సాబ్జి ప్రయాణిస్తున్న కారును వేగంగా ఢీకొట్టాడు. స్వామిదినేష్ నిర్లక్ష్యంగా, మితిమీరిన వేగంతో కారును నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనపై ఎమ్మెల్సీ సాబ్జి కుటుంబసభ్యులు అనుమానాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఎస్పీ యు.రవిప్రకాష్ ఆధ్వర్యంలో పోలీసులు అన్ని కోణాల్లోను దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం, ఆస్పత్రి సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ప్రత్యక్ష సాక్షులను అడిగి ప్రమాద వివరాలు తెలుసుకుంటున్నారు. కారు యజమాని వివరాలు సేకరిస్తున్నారు.

నేడు ఎమ్మెల్సీ సాబ్జి అంత్యక్రియలు

ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించనున్నట్టు ఆయన కుటుంబసభ్యులు శనివారం చెప్పారు. ఆయన భౌతికకాయాన్ని ఉపాధ్యాయులు, కార్యకర్తల సందర్శనార్థం ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో ఉంచనున్నట్టు తెలిపారు. అనంతరం సత్రంపాడులోని స్వగృహానికి తీసుకెళ్లి కుటుంబ సంప్రదాయ కార్యక్రమాల అనంతరం 12 గంటల తర్వాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు చెప్పారు. అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సీట్ల మార్పు గెలుపు వ్యూహమే

- చంద్రబాబు గతంలో వేరేచోట ఎందుకు పోటీచేశారు?
- మంత్రి ఆదిమూలపు సురేష్



ఒంగోలు: సీట్ల మార్పు అనేది గెలుపు వ్యూహంలో భాగమేనని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చెప్పారు. సామాజిక సమీకరణాలు, రాజకీయ పరిణామాలు, కార్యకర్తల అనుకూలత వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని సీట్లు మారుస్తారని తెలిపారు. అక్కడ చెల్లనోడు ఇక్కడ చెల్లుతాడా.. అంటూ చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమన్నారు. చంద్రబాబు గతంలో పోటీచేసిన చంద్రగిరిని వదిలి కుప్పం ఎందుకు మారాడో మీడియా ప్రశ్నించాలని సూచించారు. మంత్రి శనివారం ఒంగోలులో మీడియాతో మాట్లాడారు. గతంలో రాష్ట్రంలోని 29 ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో 28 సీట్లను వైఎస్సార్‌సీపీ గెలుచుకుందని, ఈ దఫా 29 స్థానాలను కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతోనే సీట్ల మార్పు అంశాన్ని తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ పరిశీలిస్తున్నారని చెప్పారు. తాము జగనన్న సైనికులమని, అప్పజెప్పిన పనిని చేయడం తప్ప ఎవరిలోనూ అసమ్మతి లేదని తెలిపారు. నాలుగున్నరేళ్లలో రాజన్న రాజ్యం తీసుకొచ్చామని చెప్పారు. అందువల్లే ఈ కాలంలో జరిగిన స్థానిక సంస్థలతోపాటు అనేక ఎన్నికల్లో టీడీపీకి పోటీచేసేందుకు అభ్యర్థులు కూడా లేక చంద్రబాబు మొహం చాటేశారన్నారు. నేడు 175 నియోజకవర్గాల్లో పోటీకి అభ్యర్థులు లేక జనసేన పొత్తుకోసం ఆరాటపడి చివరికి అందులోను ఫలితం రాదని తెలిసి ఇప్పుడు మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసిందేమీ లేక, ప్రజావిశ్వాసాన్ని కోల్పోయి మీడియాను అడ్డం పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. కొండపి నియోజకవర్గంలో ఆశావహులు అందరం కలిసి జగన్‌మోహన్‌రెడ్డితో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించుకుని సమష్టిగా ముందుకు సాగుతామని చెప్పారు. పచ్చమీడియా ఇంగితజ్ఞానం కోల్పోయి ఇష్టం వచ్చినట్లుగా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

నాసిరకం పదార్థాల కొనుగోలుపై సీబీఐకి ఫిర్యాదు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాలు నాసిరకమైనవి కొనుగోలు చేయడంపై స్టీల్‌ప్లాంట్ కార్మిక సంఘాలు సీబీఐకి ఫిర్యాదు చేయనున్నాయి. శనివారం గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ట్రేడర్స్ వద్ద అడ్వాన్స్‌లు తీసుకుని, వారికిచ్చిన మాట ప్రకారం మెటీరియల్ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఈ అంశాన్ని కేంద్రానికి, సీబీఐకి ఫిర్యాదు చేస్తామని యూనియన్ నేతలు చెప్పారు. ఈ నెల 20న ఢిల్లీ వెళ్లి ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ అన్ని పార్టీల నాయకులను కలుస్తామన్నారు. సీఎం జగన్‌ను కలిసి ఉద్యమానికి మద్దతు కోరతామన్నారు.

వైద్యరంగంలో ఏపీ నంబర్ వన్

- దేశంలోనే ఏపీ ఆస్పత్రులకు అత్యధికంగా 3,161 కాయకల్ప అవార్డులు
- 2,619 ఆస్పత్రులతో రెండో స్థానంలో తమిళనాడు
- 7 అంశాలను పరిగణనలోకి తీసుకుని అవార్డుల కేటాయింపు



సాక్షి, అమరావతి: ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు, వైద్యుల అందుబాటు, శానిటేషన్, ఇతర సదుపాయాల కల్పనపై సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం తొలినుంచీ ప్రత్యేక దృష్టి పెడుతూ వస్తోంది. ఇందులో భాగంగా నాడు-నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖల్లో సమూల మార్పులు తీసుకొచ్చింది. ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్వచ్ఛత, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయి. దేశంలోనే కాయకల్ప గుర్తింపు కలిగిన అత్యధిక ఆస్పత్రులు మన రాష్ట్రంలోనే ఉండటం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ విషయాన్ని ఇటీవల కేంద్ర ఆరోగ్య శాఖ పార్లమెంట్‌లో వెల్లడించింది.

3,161 ఆస్పత్రులకు కాయకల్ప గుర్తింపు

పరిశుభ్రతను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2014లో స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగానే ఆస్పత్రుల్లో పరిశుభ్ర వాతావరణాన్ని పెంపొందించి అంటు వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు నియంత్రించడానికి 'కాయకల్ప' కార్యక్రమాన్ని 2015లో ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రుల్లో స్వచ్ఛత, రోగులకు, వారి కుటుంబ సభ్యులకు అందుతున్న సదుపాయాలు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఇన్ఫెక్షన్ సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, పారిశుధ్యం, రికార్డుల నమోదు, సిబ్బంది పనితీరు వంటి ఏడు ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ఆస్పత్రులకు అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేస్తోంది. ఇందులో భాగంగా 2022–23లో దేశవ్యాప్తంగా 20,336 ప్రభుత్వ ఆస్పత్రులకు ఈ అవార్డులను కేటాయించారు. ఇందులో 3,161 ఆస్పత్రులకు అవార్డులు పొందిన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలి స్థానంలో నిలిచింది. 2,619 ఆస్పత్రులతో తమిళనాడు రెండో స్థానంలో, 2,414 ఆస్పత్రులతో ఒడిశా మూడో స్థానంలో నిలిచాయి. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణలో 734, కర్ణాటకలో 371, కేరళలో ఆస్పత్రులకు మాత్రమే అవార్డులు లభించాయి. ఇదిలా ఉండగా ఆస్పత్రుల్లో జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించే విభాగంలోనూ ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. 2022–23లో దేశవ్యాప్తంగా 2,041 ఆస్పత్రులకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాష్) లభించగా.. ఇందులో 18 శాతం ఆస్పత్రులు ఏపీ నుంచి ఉన్నాయి.

“ మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం, **తిథి:** శు.పంచమి రా.8.48 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** శ్రవణం ఉ.8.07 వరకు, తదుపరి ధనిష్ఠ, **వర్జ్యం:** ప.11.52 నుండి 1.20 వరకు, **దుర్ముహూర్తం:** ప.4.01 నుండి 4.49 వరకు, **అమృతఘడియలు:** రా.8.50 నుండి 10.20 వరకు, ధనుర్మాసం ప్రారంభం.

సూర్యోదయం : 6.27
సూర్యాస్తమయం : 5.25
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మల్లికార్జున్ ఖర్గే (ఎ.ఐ.సి.సి. అధ్యక్షుడు)

రాయని డైరీ


మాధవ్ శింగరాజు

కమల్‌నాథ్ విషణ్ణ వదనంతో ఉన్నారు. గోవింద్ సింగ్ వివర్ణ ముఖుడై ఉన్నారు. దీపక్ బైజ్ బాధాతప్త హృదయ జ్వాలాముఖిలా కనిపిస్తున్నాడు. లాల్‌స్వతాలో దేనిపట్లో విముఖత వ్యక్తమౌతోంది కానీ, అదేమిటో వ్యక్తం అవడం లేదు! నలుగురూ నాలుగు రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు.

"తెలిసిన జవాబులకే కొన్నిసార్లు ప్రశ్నలు వేసుకుని జవాబులు వెతుక్కోవలసి వస్తుంది..." అన్నాను – ఒక భారమైన నిట్టూర్పుతో కమల్‌నాథ్, లాల్‌స్వతాల వైపు చూస్తూ.

వారిద్దరూ పక్కపక్కనే కూర్చొని ఉన్నందు వల్ల ఇద్దరి వైపూ ఏకకాలంలో చూడగల సదుపాయం కలిగింది నాకు. ఇద్దరూ సమ వయస్కులు. కమల్‌నాథ్‌కు 77. లాల్‌స్వతాకు 77.

వాళ్లిద్దరివైపూ చూశాక, వివర్ణ ముఖుడై ఉన్న గోవింద్ సింగ్ వైపు చూశాను. అతడికి 59. నలుగురిలోకీ చిన్నవాడు 42 ఏళ్ల దీపక్ బైజ్. ఆఖర్న అతడి వైపు చూశాను. ఎక్కువ వయసున్న కమల్‌నాథ్, గోవింద్‌సింగ్, లాల్‌స్వతాల కంటే.. తక్కువ వయసున్న దీపక్



బైజ్ ఎక్కువగా కలతపడి ఉన్నాడు.

"ఇలా ఎలా జరిగిందో తెలియడం లేదు ఖర్గేజీ. ప్రజలు బీజేపీ చెప్పిన అబద్ధాలను నిజాలుగా, కాంగ్రెస్ చెప్పిన నిజాలను అబద్ధాలుగా కన్‌ఫ్యూజ్ అయినట్లున్నారు.." అన్నాడు దీపక్ బైజ్. ఛత్తీస్‌గఢ్ పీసీసీ అధ్యక్షుడు అతడు. కాంగ్రెస్‌కు 35, బీజేపీకి 54 వచ్చాయక్కడ.

ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ఉండేది. ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్సే ఉంటుందని నాకంటే ఎక్కువగా నమ్మినట్లున్నాడు దీపక్ బైజ్. ఫలితాలు వచ్చి రెండు వారాలు గడుస్తున్నా ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నాడు.

రాజస్థాన్‌లో కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్సే ఉండేది. పార్టీ అధ్యక్షుడిగా గోవింద్‌సింగ్ ఉండేవారు. ఎన్నికల తర్వాత కూడా గోవింద్‌సింగ్ ఉన్నారు కానీ, కాంగ్రెస్సే లేదు.

"మనం ఎందుకు గెలవలేకపోయాం గోవింద్‌జీ..?" అని నేను అడిగేలోపే, "కర్ణాటకలో, హిమాచల్ ప్రదేశ్‌లో తృణీకరించిన విధంగానే రాజస్థాన్‌లో కూడా బీజేపీని ప్రజలు తృణీకరిస్తారని ఎన్నికలకు ముందు నేను చెప్పినట్లే జరిగింది ఖర్గేజీ. కానీ ఆ తృణీకారం కాస్త అటూ ఇటూ అయ్యిందంతే..." అన్నారు గోవింద్‌సింగ్! 115, 69 అంటే కాస్తేనా అటూ ఇటూ అయినట్లు!

కమల్‌నాథ్ నా వైపే చూస్తూ ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నట్లుగా నాకు అనిపించి, ఆయన్ని ఇబ్బంది పెట్టడం ఎందుకని నేనే ఆయన వైపు చూశాను. మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు ఆయన.

"ప్రజలు మనల్ని ఓడించలేదు ఖర్గేజీ. ఈవీఎంలు వాళ్లను గెలిపించాయి..." అన్నారు కమల్‌నాథ్... నేనేమీ అడక్కుండానే. ఈవీఎంలు ఆ ఇచ్చేదేదో బీజేపీకే మొత్తంగా ఇవ్వకుండా బీజేపీకి 163, కాంగ్రెస్‌కు 66 ఇచ్చి బీజేపీని ఎందుకు గెలిపించినట్లో?

లాల్‌స్వతా నాకేదో చెప్పబోయి కూడా చెప్పడానికేముందిలే అన్నట్లుగా ఆగిపోయారు. మిజోరమ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయన. పార్టీకి అక్కడ ఒక్క సీటు కూడా రాలేదు!

"తెలిసిన జవాబులకే కొన్నిసార్లు ప్రశ్నలు వేసుకుని జవాబులు వెతుక్కోవలసి వస్తుంది అని కదా అన్నాను. జవాబే లేనివాటికి కూడా కొన్నిసార్లు ప్రశ్నలను వేసుకోవలసి వస్తుంది..." అని మళ్లొకసారి భారంగా నిట్టూర్చాను.

ఆ మాటకు పీసీసీ అధ్యక్షులు నలుగురూ ఒకేసారి నా వైపు చూశారు! ఆ చూడటం ఎలా ఉందంటే... నేను వారికి ప్రశ్నగా కనిపిస్తున్నానా? జవాబుగా కనిపిస్తున్నానా అని నాకే సందేహం కలిగించేలా ఉంది!

కాంగ్రెస్ పార్టీలో అధ్యక్షుడే ప్రశ్న, అధ్యక్షుడే జవాబు అయినప్పుడు... పీసీసీ అధ్యక్షులు ఏఐసీసీ అధ్యక్షుడిని ఎలా చూస్తే ఏమిటి? ఏఐసీసీ అధ్యక్షుడు పీసీసీ అధ్యక్షులకు ఎలా కనిపిస్తే ఏమిటి?

రెడీ ఫర్ లాంగ్ ఇన్నింగ్స్!

జనతంత్రం

వర్ధెల్లి మురళి

ఆ రైతు పేరు అప్పలనాయుడు. విజయనగరం జిల్లా జామి మండల వాస్తవ్యులు. వ్యవసాయ రంగంపై వైఎస్ జగన్ వేసిన బలమైన ముద్ర గురించి చెబుతూ ఒక కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. అది 'రైతు భరోసా' పేరుతో అందజేస్తున్న నగదు సాయం గురించి కాదు. అందుబాటులోకి వచ్చిన 9 గంటల నాణ్యమైన విద్యుత్తు గురించీ కాదు. ఈ–క్రాప్ ప్రయోజనాల గురించి కాదు. ఆర్‌బీకే సెంటర్లు అందజేస్తున్న నైపుణ్యాభివృద్ధి, యంత్ర సేవ గురించి కూడా కాదు. ధాన్యం పండించే తన లాంటి రైతులకు వైఎస్ జగన్ ప్రభుత్వం వల్ల ఎకరాకు పది నుంచి పన్నెండు వేల రూపాయల పరోక్ష లబ్ధి చేకూరుతున్నదని అప్పలనాయుడు చెప్పుకొచ్చారు.

ఇదేమీ రహస్యం కాదు. రైతులందరికీ అనుభవంలోకి వచ్చిన విషయమే. కానీ మన అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులే దీన్ని గుర్తించినట్టు లేదు. గుర్తించినా ఎక్కడా మాట్లాడినట్టు లేదు. అప్పలనాయుడు చెప్పిన ఆ లెక్కను ఒకసారి చూద్దాం. విత్తనాల కోసం ఒకసారి, ఎరువుల కోసం మరొకసారి కనీసం రెండుసార్లు రైతులు మండల కేంద్రానికి వెళ్లవలసి వచ్చేది. రానూపోనూ ప్రయాణ ఖర్చులూ, భోజనం ఖర్చుతో పాటు ఒకరోజు వేతనాన్ని ఆ రైతు కోల్పోవలసి వచ్చేది. దానికితోడు ఎరువుల బస్తాలు తెచ్చుకునేందుకు ఆటో ఖర్చులు అదనం. ఎకరాకు సరిపోయే విత్తనాలకు ఆర్‌బీకేలో ఇప్పుడు 300 రూపాయలు ప్రభుత్వ రాయితీ లభిస్తున్నది. అప్పుడీ భారం రైతు మీదనే పడేది.

ఎరువుల కొరతను అవకాశంగా తీసుకొని... అవసరం లేని పురుగు మందుల డబ్బా తీసుకుంటేనే ఎరువుల బస్తా ఇస్తామని వ్యాపారులు పేచీ పెట్టేవారు. ఇప్పుడా వృథా ఖర్చు పూర్తిగా పోయింది. ధాన్యం దిగుబడి సగటున ఎకరాకు 30 నుంచి 33 బస్తాలు (75 కిలోల బస్తా) వస్తుంది. ఆ రోజుల్లో దళారులు కొనుగోలు చేసేటప్పుడు ప్రతి క్వింటాల్‌కు అదనంగా కనీసం 5 కిలోలు తూకం వేసుకునేవారు. ఇప్పుడు క్వింటాల్ ధాన్యానికి మద్దతు ధర రూ.2100. తప్పుడు తూకంతో ఎకరాకు ఒకటిన్నర క్వింటాళ్ల కిమ్మత్తు పైకాన్ని రైతు కోల్పోయేవాడు. ఆ రోజుల్లో మద్దతు ధర మీద క్వింటాల్‌కు 150 నుంచి 200 రూపాయల వరకు దళారులు మినహాయించుకొని రైతులకివ్వడం సర్వ సాధారణం. ఇవన్నీ లెక్కేసి చూస్తే అధమపక్షం రైతుకు జరుగుతున్న లబ్ధి ఎకరాకు పన్నెండు వేల పైమాటేనని అప్పలనాయుడు లెక్క. ఊరూరా వెలసిన ఆర్‌బీకే సెంటర్ల పుణ్యమా అని రైతుకు దొరికిన గొప్ప ఊరట ఇది.

వ్యవసాయ రంగంలో ఇటువంటి మార్పులు ఇంకెన్నో ఉన్నాయి. ఇనుమడించిన రైతు ఆత్మవిశ్వాసానికి గుర్తుగా ఈ ఒక్క గొంతుక చాలు. ఈ ఆత్మవిశ్వాసం ఒక్క రైతాంగంలోనే కాదు. వెనుకబడిపోయిన అన్ని వర్గాల్లోనూ కనిపిస్తున్నది. వెన్నెముకలు నిటారుగా నిలబడుతున్నవి. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వపు విప్లవ శంఖారావం పేద వర్గాలను ఉత్తేజితం చేస్తున్నది. సాధికార రథయాత్రలతో వారిప్పుడు జాగృతమవుతున్నారు. పైసా ఖర్చు లేకుండా పాతిక లక్షల విలువైన వైద్య సేవలను పెద్దాసుపత్రుల్లో పొందగలిగే అవకాశం ఇప్పుడు రాష్ట్రంలోని 90 శాతం ప్రజలకు 'ఆరోగ్యశ్రీ' పేరుతో అందుబాటులో ఉన్నది. ఇంత పెద్ద ఉచిత పథకం ఇంకెక్కడా లేదు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత పటిష్ఠంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తయారయ్యాయి. ఫ్యామిలీ డాక్టర్ బృందాలు పల్లెపల్లెనా పర్యటిస్తున్నాయి. అన్ని స్థాయిల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో ఔట్ పేషంట్ల సంఖ్య యాభై శాతం నుంచి వందశాతం వరకు పెరిగింది. ఈ పెరుగుదల అక్కడ లభిస్తున్న వైద్య సేవల నాణ్యతా ప్రమాణాలకు సూచిక.

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన విద్యా విధానం ఇప్పటికే జాతీయ – అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలనందుకుంటున్నది. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన బిడ్డలు ఐక్యరాజ్య సమితి వేదికపై నిలబడి తమ గళాన్ని వినిపించడం సంచలనాన్ని సృష్టించింది. పెద్దపెద్ద నగరాల్లో సంపన్నుల సంతానానికి మాత్రమే లభించే నాణ్యమైన చదువును సర్కారు బడుల్లో పేద పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా సమకూర్చింది. నాడు శిథిలావస్థకు చేరిన సర్కారు బడులు మళ్లీ వసంతాన్ని చిగురిస్తున్నాయి. కొత్త తరానికి అత్యవసరమైన డిజిటల్ సాంకేతికతను పాఠశాల స్థాయి విద్యార్థులకు కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. పెత్తందారీ శక్తులు పేదల విద్యపై కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నా జగన్ ప్రభుత్వం విద్యా విప్లవంలో వెనక్కి తిరిగి చూడటం లేదు.

వైఎస్ జగన్ ప్రభుత్వం సాధించిన విజయాలు ఈ మూడు రంగాలకే పరిమితం కాలేదు. సమస్త జీవన రంగాల్లోనూ ఊర్ధ్వ ముఖ చలనం మనకు కనిపిస్తుంది. అందుకు కారణం ప్రభుత్వ



ఆత్మవిశ్వాసం ఒక్క రైతాంగంలోనే కాదు. వెనుకబడిపోయిన అన్ని వర్గాల్లోనూ కనిపిస్తున్నది. వెన్నెముకలు నిటారుగా నిలబడుతున్నవి. వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో జగన్ ప్రభుత్వపు విప్లవ శంఖారావం పేద వర్గాలను ఉత్తేజితం చేస్తున్నది. సాధికార రథయాత్రలతో వారిప్పుడు జాగృతమవుతున్నారు. పైసా ఖర్చు లేకుండా పాతిక లక్షల విలువైన వైద్య సేవలను పెద్దాసుపత్రుల్లో పొందగలిగే అవకాశం ఇప్పుడు రాష్ట్రంలోని 90 శాతం ప్రజలకు 'ఆరోగ్యశ్రీ' పేరుతో అందుబాటులో ఉన్నది. ఇంత పెద్ద ఉచిత పథకం ఇంకెక్కడా లేదు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంత పటిష్ఠంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు తయారయ్యాయి. ఫ్యామిలీ డాక్టర్ బృందాలు పల్లెపల్లెనా పర్యటిస్తున్నాయి. అన్ని స్థాయిల్లోని ప్రభుత్వాసుపత్రుల్లో ఔట్ పేషంట్ల సంఖ్య యాభై నుంచి వందశాతం పెరిగింది. ఈ పెరుగుదల అక్కడ లభిస్తున్న వైద్యసేవల నాణ్యతా ప్రమాణాలకు సూచిక.

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన విద్యా విధానం ఇప్పటికే జాతీయ – అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలనందుకుంటున్నది. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన బిడ్డలు ఐక్యరాజ్య సమితి వేదికపై నిలబడి తమ గళాన్ని వినిపించడం సంచలనాన్ని సృష్టించింది. పెద్దపెద్ద నగరాల్లో సంపన్నుల సంతానానికి మాత్రమే లభించే నాణ్యమైన చదువును సర్కారు బడుల్లో పేద పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా సమకూర్చింది.

కర్తవ్యాలపై అధినేతకు ఉన్న స్పష్టమైన అవగాహన. ఒక నిర్దిష్టమైన లక్ష్యం, ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన కచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవడంలో జగన్ ప్రభుత్వం దేశంలో అందరికంటే ముందువరసలో నిలబడింది. రాజ్యాంగ మౌలిక సూత్రమైన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడం కోసం ఇంత వేగంగా పనిచేసిన ప్రభుత్వం కూడా ఇంకొకటి లేదు. అందువల్ల సహజంగానే పెత్తందారీ శక్తుల కంటగింపునకు కూడా ఈ ప్రభుత్వం గురవుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో పెత్తందారీ శక్తుల రాజకీయ నాయకత్వం మరింత ప్రమాదకరమైన మాఫియా ముఠా. క్షీరసాగర మథనంలో అమృతంతోపాటు గరళం కూడా పుట్టిందట. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలైనప్పుడు అభివృద్ధితోపాటు దాని కవలగా పుట్టిన అవినీతి పాలిటి వారసత్వం ఈ ముఠా. పేద ప్రజల సాధికారతకు పెద్ద శత్రువు ఈ యెల్లో ముఠా. అందువల్లనే అది జగన్ ప్రభుత్వంపై కత్తి కట్టింది. అధర్మ యుద్ధాన్ని ప్రకటించింది. అందుకు ప్రతిగా ప్రభుత్వం వెనుక పేదవర్గాలు సమీకృతమవుతున్నాయి. కొద్ది నెలల్లో ఎన్నికలు రానున్న తరుణంలో రాష్ట్రం పెత్తందార్లు – పేదవర్గాలు అనే రాజకీయ వైరి శిబిరాలుగా చీలిపోయింది. ఈ రెండు శిబిరాలూ ఇప్పుడు ఎదురెదురు మోహరించి నిలబడ్డాయి.

సమాజంలో పేదలు – పెత్తందార్లు అనే చీలిక వచ్చినప్పుడు మెజారిటీ ప్రజలైన పేదవర్గాలే ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధిస్తారని చెప్పడానికి ఏ సర్వేనూ ఆశ్రయించవలసిన పని లేదు. కామన్‌సెన్స్ చాలు. గతంలో అంతో ఇంతో విశ్వసనీయతను నిరూపించుకున్న కొన్ని సర్వే సంస్థలు కూడా మరోసారి వైసీపీ భారీ విజయాన్ని నమోదు చేయబోతున్నదని ఇప్పటికే ప్రకటించాయి. మొన్నటి తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చాలా సంస్థలు చెప్పాయి. అందరిలోకీ సీట్ల సంఖ్యను వాస్తవానికి అతి దగ్గరగా టైమ్స్‌నౌ – ఈటీజీ గ్రూప్ అంచనా వేసింది. కాంగ్రెస్‌కు 65, బీఆర్‌ఎస్‌కు 41, బీజేపీకి 7, ఎమ్ఐఎమ్‌కు 6 సీట్లు వస్తాయని ఈ గ్రూప్ అంచనా వేసింది. 96 శాతం కచ్చితత్వాన్ని నిరూపించుకున్నది.

టైమ్స్ నౌ – ఈటీజీ గ్రూప్ తాజా సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25 లోక్‌సభ సీట్లకు గాను వైసీపీ 24 నుంచి 25 సీట్లను గెలుచుకోబోతున్నది. టీడీపీకి సున్నా నుంచి ఒక్క సీటు వరకు లభించే అవకాశం ఉన్నది. అంటే టీడీపీ మహా అయితే ఒక్క సీటు గెలుచుకుంటుంది. ఈ సీట్లను అసెంబ్లీ స్థానాల లెక్కలోకి అనువదిస్తే ఫలితం సుస్పష్టం. గతంలో గెలిచిన 151 కంటే పైమాటే తప్ప తగ్గే అవకాశం ఉండదు. కర్ణాటక ఎన్నికల ఫలితాలను కచ్చితంగా అంచనా వేసిన సంస్థల్లో పొలిటికల్ క్రిటిక్ ఒకటి. ఆ సంస్థ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో సర్వే చేసి గత ఎన్నికల్లో వైసీపీ సాధించిన ఓట్ల శాతాన్ని యథాతథంగా నిలబెట్టుకుంటుందని నిర్ధారించింది. టీడీపీ కంటే వైసీపీ 11 శాతం ఎక్కువ ఓట్లు తెచ్చుకుంటుందని చెప్పింది. 2019 ఎన్నికల ఫలితాలు పునరావృతమవుతాయని అర్థం.

ఈ పరిస్థితి యెల్లో ముఠాకు అర్థమైనందు వల్లనే అది నిగ్రహాన్ని కోల్పోయి ప్రవర్తిస్తున్నది. ఆంధ్రప్రదే

మొన్నటి తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చాలా సంస్థలు చెప్పాయి. అందరిలోకీ సీట్ల సంఖ్యను వాస్తవానికి అతి దగ్గరగా టైమ్స్‌నౌ – ఈటీజీ గ్రూప్ అంచనా వేసింది. కాంగ్రెస్‌కు 65, బీఆర్‌ఎస్‌కు 41, బీజేపీకి 7, ఎమ్ఐఎమ్‌కు 6 సీట్లు వస్తాయని ఈ గ్రూప్ అంచనా వేసింది. 96 శాతం కచ్చితత్వాన్ని నిరూపించుకున్నది. టైమ్స్ నౌ – ఈటీజీ గ్రూప్ తాజా సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 25 లోక్‌సభ సీట్లకు గాను వైసీపీ 24 నుంచి 25 సీట్లను గెలుచుకోబోతున్నది. టీడీపీకి సున్నా నుంచి ఒక్క సీటు వరకు లభించే అవకాశం ఉన్నది. అంటే టీడీపీ మహా అయితే ఒక్క సీటు గెలుచుకుంటుంది. ఈ సీట్లను అసెంబ్లీ స్థానాల లెక్కలోకి అనువదిస్తే ఫలితం సుస్పష్టం. గతంలో గెలిచిన 151 కంటే పైమాటే తప్ప తగ్గే అవకాశం ఉండదు. కర్ణాటక ఎన్నికల ఫలితాలను కచ్చితంగా అంచనా వేసిన సంస్థల్లో పొలిటికల్ క్రిటిక్ ఒకటి. ఆ సంస్థ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో సర్వే చేసి గత ఎన్నికల్లో వైసీపీ సాధించిన ఓట్ల శాతాన్ని యథాతథంగా నిలబెట్టుకుంటుందని నిర్ధారించింది. టీడీపీ కంటే వైసీపీ 11 శాతం ఎక్కువ ఓట్లు తెచ్చుకుంటుందని చెప్పింది. 2019 ఎన్నికల ఫలితాలు పునరావృతమవుతాయని అర్థం. ఈ పరిస్థితి యెల్లో ముఠాకు అర్థమైనందు వల్లనే అది నిగ్రహాన్ని కోల్పోయి ప్రవర్తిస్తున్నది.

శ్‌లో రాబోయే ఎన్నికల ఫలితాలను అంచనా వేయడానికి మూడు పద్ధతులున్నాయి. వివిధ వర్గాలకు చెందిన తటస్థ ఓటర్ల మనోభిప్రాయాలను తెలుసుకోవడం మొదటి పద్ధతి. గతంలో క్రెడిబిలిటీని నిలబెట్టుకున్న జాతీయ సంస్థల సర్వేలను గమనించడం రెండో పద్ధతి. ఇది కొంతమేరకు ట్రెండ్‌ను సూచిస్తుంది. ఇక ఏపీకి మాత్రమే పరిమితమైన మూడో పద్ధతి. యెల్లో మీడియాను గమనించడం. సునామీ, భూకంపాలు వచ్చే ముందు కొన్ని రకాల జంతువులు, పక్షులు విచిత్రంగా ప్రవర్తిస్తాయి. తమకు ఇష్టంలేని ప్రభుత్వం రాబోతున్నదని నిర్ధారణ కాగానే యెల్లో మీడియా ప్రవర్తన కూడా జుగుప్సాకరంగా మారిపోతుంది. ఇదొక లిట్మస్ టెస్ట్.

ఇప్పుడు యెల్లో మీడియా ప్రవర్తిస్తున్న తీరును బట్టి కూడా వైసీపీ భారీ విజయాన్ని అంచనా వేసుకోవచ్చు. పేద పిల్లలకు మంచి చదువులు వద్దట. ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు ఇస్తే చెడిపోతారట, సంపన్నుల పిల్లలకిస్తే ఫరవాలేదు. వారు చెడిపోరు. వారు పుట్టుకతోనే సద్బుద్ధి కలిగి ఉంటారు. వారు సజ్జనులు. దుర్జనులైన అలగా జనానికి ట్యాబ్‌లు ఇస్తే తక్షణం చెడిపోతారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వాళ్లను చెడగొడుతున్నదట. పైగా ఈ ప్రభుత్వం పన్నులు వేస్తున్నదట. ఆ అధికారం ఒక్క చంద్రబాబుకే ఉండాలట! ఈ రకమైన యెల్లో మీడియా విపరీత ప్రవర్తనను తెలుగు పాఠక జనం ఇంకో వంద రోజులు భరించవలసి ఉంటుంది. మరోపక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూల్‌గా తన సామాజిక న్యాయ సిద్ధాంతానికి మరింత పదును పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఇటీవల మార్పు చేర్పులు చేసిన 11 సీట్లను గమనిస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఇందులోనే బీసీలకు మరో రెండు సీట్లు పెంచారు. గెలుపు మీద పూర్తిస్థాయి విశ్వాసం ఉన్నవారే ఇటువంటి ప్రయోగాలకు సిద్ధమవుతారు. రెండోసారి గెలుపు కోసం మాత్రమే కాదు, సుదీర్ఘ ఇన్నింగ్స్‌కే జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నట్టు కనిపిస్తున్నదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

vardhelli1959@gmail.com

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

రానున్నది ఉష్ణ ప్రకోపమే!

అభిప్రాయం

కె. బి. గోపాలం

వాతావరణం, శీతోష్ణస్థితి గురించి లెక్కలు తీసి రికార్డుగా దాచి ఉంచడం మొదలుపెట్టి 170 సంవత్సరాలకు పైనే అయింది. ఈ మొత్తం కాలంలోనూ 2023వ సంవత్సరం అన్నిటికన్నా వేడి అయినదిగా నమోదవుతుంది అని పరిశోధకులు అప్పుడే చెప్పేస్తున్నారు. ఇటీవలి కాలం ఇంత వేడిగా ఉండడానికి మనుషుల కారణంగా మారుతున్న శీతోష్ణస్థితి మాత్రమే అని ఎటువంటి అనుమానం లేకుండా తేల్చేస్తున్నారు.

యూరోపియన్ యూనియన్ స్పేస్ ప్రోగ్రామ్ వారి 'కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్' వారి లెక్కల ప్రకారం, ఇంతకు ముందు ఎప్పుడూ వేసంగి ఇంత వేడిగా ఉన్నది లేదు. గతంలో కంటే ఈసారి ఉష్ణోగ్రత 0.32 డిగ్రీ సెల్సియస్ సగటున ఎక్కువగా ఉన్నట్టు లెక్క తేలింది. ప్రపంచం మొత్తం మీద మునుపెన్నడూ లేని మూడు వేడి దినాలు నమోదైనట్లు కూడా తెలిసింది. ఇప్పటికే ఈ ఏడాది వేసవికాలం మునుపెన్నడూ లేనంత వేడిగా ఉందని లెక్కతేల్చి పెట్టారు. 2023వ సంవత్సరంలో నెలల ప్రకారం లెక్కలు చూచినా... ప్రపంచమంతటా ఆరు మాసాలు అంతకు ముందు ఎన్నడూ లేని వేడి కనబరిచినట్టు ఇప్పటికే లెక్కలు వచ్చాయి. అంటార్కిటికాలో మంచు కూడా అంతకు ముందు ఎన్నడూ లేనంతగా కరిగిపోయినట్టు కూడా గమనించారు.

ప్రపంచంలో పారిశ్రామికీకరణ కన్నా ముందు కూడా వాతావరణంలోని వేడి గురించిన రికార్డులు ఉన్నాయి. ఈ సంవత్సరం ఇప్పటి వరకు సగటున ప్రపంచం మొత్తం మీద 1.46 డిగ్రీల సెల్సియస్ వేడి పారిశ్రామికీకరణకు ముందున్న వేడి కన్నా ఎక్కువగా ఉంది. పరిశ్రమల వల్ల వాతావరణం వేడెక్కుతున్నదన్న భావన చాలాకాలంగా ప్రపంచంలో ఉండటం తెలి



సిందే. 2016లో వేడిమి ఎక్కువగా ఉన్నట్టు ఇప్పటి వరకు ఉన్న రికార్డులు తెలుపుతున్నాయి. అయితే ఈ సంవత్సరం వేడి 2016లో కన్నా ఎక్కువగా ఉన్నట్టు నమోదయింది. ఈ ప్రకారంగా ఇప్పటి వరకు రికార్డులో ఉన్న సంవత్సరాల అన్నింటిలోకీ 2023 అత్యంత వేడిగా ఉన్నట్టు లెక్క తేలింది. ఈ విషయాన్ని ఈ మధ్యనే 'సీ త్రీ ఎస్' సంస్థ పరిశోధకురాలు సమంతా బుర్జెస్ ఒక ప్రకటనలో బయటపెట్టారు.

శరత్ కాలం కూడా వేడిగా ఉండడానికి 'ఎల్ నినో' కారణం అని ఇప్పటికే మనకంతా తెలుసు. ఎల్ నినో వల్ల భూమధ్య రేఖ వద్ద సముద్రాలలో ఉపరితలం నీరు వేడెక్కుతుంది. దాని వల్ల ప్రపంచంలోని గాలులు వేడవుతాయి. 2023 జూన్‌లోనే ఈ ప్రక్రియ మొదలైంది. వచ్చే ఏడాది కూడా ఈ వేడి కొనసాగుతుందని అంటున్నారు. గడచిన మూడు సంవత్సరాల పాటు ఎల్ నినోకు వ్యతిరేకంగా ఉండే 'లా నినా' అనే పరిస్థితి కారణంగా వేడిమి కొంతవరకు అదుపులో ఉంది. ఈ 'లా నినా' ప్రస్తుతం లేదు. కనుక వేడిమి హద్దు లేకుండా పెరుగుతున్నది. మరికొంతమంది నిపుణులు టోంగాలో సముద్రం లోపల 2022లో పేలిన అగ్నిపర్వతం కారణంగా వేడి నీటి ఆవిరులు వాతావరణంలో పెరిగాయనీ, ఈ సంవత్సరం వేడి పెరుగుదలకు అది కూడా కొంతవరకు కారణం కావచ్చుననీ అంటున్నారు. అయితే పరిశోధకులు మాత్రం ఈ విషయం గురించి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచమంతటా వాతావరణం వేడిగా మారడానికి 'గ్లోబల్ వార్మింగ్' అన్న ప్రక్రియ కారణం అని అందరికీ తెలుసు. గ్రీన్ హౌస్ వాయువుల కారణంగా ఈ పరిస్థితి ఎదురవుతున్నదని కూడా తెలుసు. ఈ ప్రక్రియ వల్ల ప్రపంచ వాతావరణంలో 25 బిలియన్ల అణుబాంబుల శక్తికి సమానంగా ఉష్ణశక్తి చేరిందని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. ఇదంతా గడిచిన 50 సంవత్సరాల పాటు జరిగిన మార్పు. ఈ మార్పు ఒక పక్కన గాలిని వేడెక్కిస్తుండగా, మరొక పక్కన ఊహకు అందకుండా ఎల్ నినో వచ్చే పరిస్థితులకు దారితీస్తున్నది.

రానురానూ పరిస్థితి మరింత దారుణంగా మారుతున్నది. డిసెంబర్ 4న 'కాప్' 28 అనే యునైటెడ్ నేషన్స్ క్లైమేట్ ఛేంజ్ కాన్ఫరెన్స్ జరిగింది. వాతావరణంలోకి కార్బన్ డై ఆక్సైడ్‌ను పంపించడం ఈ సంవత్సరం అంతకు ముందు ఎన్నడూ లేని స్థాయికి చేరిందని అక్కడ ప్రకటించారు. పరిస్థితి ఇలాగుంటే, వాతావరణం నియంత్రణలో ఉంటుందని అనుకోవడానికి వీలే లేదు అన్నారు అక్కడ.

గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలు ప్రస్ఫుటంగా బయట పడుతున్నాయి. ప్రపంచమంతటా తీర ప్రాంతాల్లో ఉన్న నగరాలు ముంపునకు గురవుతున్నాయి. ప్రపంచంలోని పెద్ద పెద్ద సరస్సులు, జలాశయాలు సగం కుదించుకుపోయాయి. సముద్ర అంతర్భాగంలో ఉండే గల్ఫ్ ప్రవాహం కూడా ప్రభావం కనపరుస్తున్నది. సముద్ర మట్టాలు ఎక్కడికక్కడ పెరుగుతున్నాయి.

అయితే పరిశోధకులు, పరిస్థితిని చక్కదిద్దుకోవడానికి అవకాశాలు ఇంకా ఉన్నాయి అని ఆశాభావం కనబరుస్తున్నారు. వాతావరణంలో మార్పులను మనకు అనుకూలంగా మార్చే మార్గాలు లేకపోలేదు అంటున్నారు పెన్సిల్వేనియా విశ్వ విద్యాలయం పరిశోధకులు. కానీ ఆ అవకాశం కూడా రానురానూ తగ్గిపోతున్నది అన్నది వారి అభిప్రాయం.

వ్యాసకర్త సైన్స్ రచయిత

గమనిక: డిసెంబర్ 16 శనివారం నాటి సంపాదకీయం 'కీచక న్యాయంపై కొరడా!'లో ప్రస్తావించిన న్యాయమూర్తి పేరును రంజన్ గొగోయ్ అని చదువుకోగలరు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు చంద్రబాబుకు లేదు

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



తణుకు అర్బన్: 'ప్రత్యేక హోదా కంటే ప్యాకేజీనే ముద్దు అని కేంద్రానికి లెటర్ ఇచ్చింది నీవే కదా చంద్రబాబూ...' అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి దోచుకో.. దాచుకో.. అనే రీతిలో అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిపోయి జైలుకు వెళ్లి వచ్చిన మాజీ సీఎం చంద్రబాబుకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదని ఆయన చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి కారుమూరి శనివారం విలేకరులతో మాట్లాడుతూ '40 ఇయర్స్ ఇండస్ట్రీ అని డప్పు కొట్టుకునే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారు. పోలవరం పనుల్లో చంద్రబాబు డబ్బా వాయించేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుచేశారు. కాఫర్ డ్యామ్‌ను ఇష్టానుసారంగా నిర్మించి కొట్టుకుపోయేలా చేశారు. రూ.2వేల కోట్లకుపైగా అంచనాలు పెరిగిపోయేలా చేశారు. జాబు కావాలంటే బాబు రావాలని ప్రచారం చేసి నిరుద్యోగులను మోసం చేశారు.' అని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పాలన సాగిస్తున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 1.35 లక్షల మందికి వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారని, గ్రూప్–1, 2, 4 ఉద్యోగాలు భర్తీ చేశారని వివరించారు. రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో 11శాతానికి పైగా ఉన్న పేదరికం, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 6 శాతానికి తగ్గిందని, విద్యలో 15వ స్థానం నుంచి 3వ స్థానానికి చేరుకున్నామని గర్వంగా చెప్పగలమని తెలిపారు.

పోలవరం నుంచి డబ్బులు తోడుకుంటున్న పార్టీలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపణ

జంగారెడ్డిగూడెం: పోలవరం ప్రాజెక్ట్ నుంచి నీళ్లు తోడుకోవాల్సి ఉండగా, ప్రతి రాజకీయ పార్టీ డబ్బులు తోడుకుంటోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. త్వరలో పోలవరం ప్రాజెక్టును సందర్శించి అన్ని వివరాలు వెల్లడిస్తానని ఆమె చెప్పారు. ఆమె శనివారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం 22లక్షల ఇళ్లు కేటాయించిందని, వాటిలో టీడీపీ ప్రభుత్వం 3లక్షలు నిర్మించిందని, కానీ పేదలకు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్ని లక్షల ఇళ్లు నిర్మించిందనే విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిందని, విద్వేష రాజకీయాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జనసేనతో బీజేపీ పొత్తు కొనసాగుతోందని ఆమె చెప్పారు.

ఉత్తమ ప్రతిభకు ఉజ్వల భవిత

ఆడుదాం ఆంధ్రాలో టాలెంట్ హంట్

- నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీల నిశిత పరిశీలన
- క్రీడాసంఘాలతో పాటు ప్రముఖ ఫ్రాంచైజీల భాగస్వామ్యం
- క్రికెట్‌లో ప్రతిభను గుర్తించేందుకు ముందుకొచ్చిన సీఎస్‌కే
- ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతోనూ సంప్రదింపులు
- ప్రో కబడ్డీ లీగ్, ప్రైమ్ వాలీబాల్ లీగ్ ప్రతినిధుల పర్యవేక్షణ
- అత్యుత్తమ క్రీడాకారులకు భవిష్యత్తు ఐపీఎల్, పీకేఎల్, పీవీఎల్‌లో ఆడే అవకాశం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గ్రామీణ క్రీడాకారుల్లోని సత్తాను వెలుగులోకి తెచ్చేలా 'ఆడుదాం ఆంధ్ర' వేదికను సిద్ధం చేస్తోంది. దేశంలోనే అతిపెద్ద ఈ మెగా టోర్నీలో టాలెంట్ హంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది. 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో ఐదు క్రీడాంశాల్లో (క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్) మహిళలు, పురుషుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని ఎంపికచేసి వారి ప్రతిభకు పట్టం కట్టేలా ప్రణాళికలు రచిస్తోంది. గ్రామ/వార్డు సచివాలయాలు, మండల స్థాయి పోటీల అనంతరం 175 నియోజకవర్గాలు, 26 జిల్లాల స్థాయిలో జరిగే పోటీలను నిశితంగా పర్యవేక్షించనుంది. వీటిల్లో రాణించిన క్రీడాకారుల వివరాలతో ప్రత్యేక జాబితాను తయారు చేయనుంది.

అత్యుత్తమ శిక్షణ దిశగా..

క్రీడాసంఘాల ప్రతినిధులతో పాటు ఫ్రాంచైజీల ప్రత్యేక బృందాలు 'ఆడుదాం ఆంధ్ర' నియోజకవర్గ, జిల్లాస్థాయి పోటీలను దగ్గరుండి పర్యవేక్షించనున్నాయి. మైదానంలో మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నవారిని నేరుగా ఫ్రాంచైజీలే దత్తత తీసుకుని శిక్షణ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఉదాహరణకు క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న యువతకు సీఎస్‌కే, ఇతర క్రికెట్ ఫ్రాంచైజీల్లో శిక్షణతో పాటు భవిష్యత్తు సీజన్‌లో జట్టులో ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కుతుంది. కబడ్డీ, వాలీబాల్లో రాణించిన వారిని కూడా పీకేఎల్, పీవీఎల్‌లకు ఆయా జట్లు ఎంపిక చేసుకోవచ్చు. బ్యాడ్మింటన్‌లో అయితే అంతర్జాతీయ క్రీడాకారులు నెలకొల్పిన అకాడమీల్లో ఉత్తమ తర్ఫీదు లభిస్తుంది. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులకు వారి స్థాయిలను బట్టి వివిధ మార్గాల్లో శిక్షణ లభిస్తుంది. తద్వారా వారి ప్రతిభ మరింత మెరుగుపడనుంది.



ప్రముఖ క్రీడా ఫ్రాంచైజీలతో..

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన క్రీడాకారులున్నా.. ఇప్పటివరకు సరైన దిశలో నడిపించేవారులేక గ్రామాల్లోనే నిలిచిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' ద్వారా వారందరినీ గుర్తించే మహాయజ్ఞాన్ని తలపెట్టింది. రాష్ట్రంలోని క్రీడాసంఘాలతో పాటు ప్రముఖ క్రీడా ఫ్రాంచైజీలను ఇందులో భాగస్వాములను చేస్తోంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి క్రికెట్ టాలెంట్‌ను గుర్తించేందుకు ఇప్పటికే చెన్నై సూపర్‌కింగ్స్ (సీఎస్‌కే) అంగీకారం తెలిపింది. ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలతోనూ శాప్ అధికారులు సంప్రదింపులు చేస్తున్నారు. కబడ్డీలో తురుపుముక్కలను ఎంపికచేసే బాధ్యతను ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) తీసుకుంది. వాలీబాల్‌లో ప్రతిభను ప్రైమ్ వాలీబాల్ లీగ్ (పీవీఎల్) సంస్థ ఒడిసిపట్టనుంది. అంతర్జాతీయ క్రీడాకారులతో పాటు ఖోఖో, బ్యాడ్మింటన్ అసోసియేషన్లు సహకారం అందించనున్నాయి.

క్రీడాకారుల కార్ఖానాగా ఏపీ

'ఆడుదాం ఆంధ్ర' కేవలం సాధారణ ఆటల వేదిక కాదు. యువతలోని క్రీడా ప్రతిభను బయటపెట్టే మహాయజ్ఞం. ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులు ఆర్థిక, సామాజిక కారణాలతో గ్రామాల్లోనే ఉండిపోతున్నారు. అటువంటి వారి టాలెంట్‌ను ప్రోత్సహించడమే మా ప్రభుత్వ లక్ష్యం. జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించే క్రీడాకారుల కార్ఖానాగా ఏపీని తీర్చిదిద్దుతాం. ఈ మెగా టోర్నీలో టాలెంట్ హంట్ మాకు పెద్ద సవాల్. దీన్ని సమర్థంగా నిర్వహిస్తాం.

– ఆర్కే రోజా, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులశాఖ మంత్రి



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోన్న చంద్రబాబు

బహుజన పరిరక్షణ సమితి మండిపాటు



తాడికొండ: ఏపీలో బహుజనులు తమకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను పొందుతుంటే కులవాదులు వాటికి అడ్డుకట్టలు వేస్తున్నారని బహుజన పరిరక్షణ సమితి మండిపడింది. గుంటూరు జిల్లా తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో 3 రాజధానులకు మద్దతుగా సమితి ఆధ్వర్యంలో 1,175వ రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో శనివారం పలువురు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో పొందుపరిచిన విధంగా పేదలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు సీఎం జగన్ కృషి చేస్తుంటే చంద్రబాబు కేవలం తన సామాజికవర్గాన్ని మాత్రమే ఆర్థికంగా ఎదిగి మిగిలిన అందరినీ తమకింద బానిసలుగా మార్చాలని చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. అమరావతి పేరుతో గ్రాఫిక్స్ సృష్టించి దోపిడీ చేసిన చంద్రబాబును వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సమితి నేతలు మాదిగాని గురునాథం, ఈపూరి ఆదాం, నూతక్కి జోషి పాల్గొన్నారు.

పుట్టిన ఊరికి మేలు కోసం..

30 ఎకరాలను దానం చేసిన ఎంపీ బీద మస్తాన్‌రావు

అల్లూరు: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామానికి చెందిన బీద మస్తాన్‌రావు (రాజ్యసభ సభ్యుడు) తన స్వగ్రామ అభివృద్ధికి 30 ఎకరాలను దానం చేస్తున్నట్లు ప్రకటించారు. మస్తాన్‌రావు తండ్రి రమణయ్య 20వ, తల్లి బుజమ్మ 10వ వర్ధంతి సందర్భంగా వారి సమాధుల వద్ద శనివారం ఎంపీ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ..నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఫ్రీజర్ బాక్సును గ్రామస్తులకు అందజేశారు. త్వరలోనే వైకుంఠ రథం వాహనాన్ని అందజేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ మస్తాన్‌రావుతో కలిసి కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. ఆప్కాబ్ చైర్మన్ అనిల్‌బాబు పాల్గొన్నారు.

జనసేన అవనిగడ్డ మండల అధ్యక్షుడు శేషుబాబు అరెస్ట్

- జనసేన కార్యకర్తనే నిర్బంధించి తీవ్రంగా కొట్టిన శేషుబాబు
- అతనితోపాటు మరో ఎనిమిది మంది కూడా అరెస్ట్
- రిమాండ్ విధించిన కోర్టు



గుడివాక శేషుబాబు (ఫైల్)

అవనిగడ్డ: తమ పార్టీ కార్యకర్తనే బలవంతంగా తీసుకువచ్చి నిర్బంధించి హింసించిన కేసులో జనసేన పార్టీ కృష్ణా జిల్లా, అవనిగడ్డ మండల అధ్యక్షుడు గుడివాక శేషుబాబును శనివారం అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మద్రిపాలెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మద్ది సాయికుమార్ అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ సీటుకు సంబంధించి తమ పార్టీ నాయకులపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. తనకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాడని ఆగ్రహించిన శేషుబాబు ఈ నెల 13వ తేదీన సాయికుమార్‌ను బలవంతంగా కారులో ఎక్కించుకుని వేకనూరులోని తన ఇంటికి తీసుకువెళ్లి తాడుతోకట్టి నిర్బంధించాడు. మరికొంతమందితో కలిసి సాయికుమార్‌ను తీవ్రంగా కొట్టి హింసించాడు. ఈ కేసులో శేషుబాబుతోపాటు ఆయన అనుచరులు మరో ఎనిమిది మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు. కోర్టు రిమాండ్ విధించడంతో వారిని స్థానిక సబ్‌జైలుకు తరలించినట్లు చెప్పారు.

వికేంద్రీకరణతో సత్ఫలితాలు

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

సాక్షి, హైదరాబాద్: వికేంద్రీకరణతో ప్రజాస్వామ్య వ్యవస్థలను మెరుగుపరచడంపై దృష్టి సారించేలా పాలనా సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కన్నా చిన్నవైన దేశాల్లో సైతం వికేంద్రీకరణ పాలన ఇస్తున్న సత్ఫలితాలను ఆయన ఉదహరించారు. ప్రముఖులు, నిపుణుల అభిప్రాయాల చర్చా వేదిక 'మంథన్' ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ముఫఖంజా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



జన గణన తరువాత మహిళా బిల్లు అమలు

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

శివాజీనగర(బెంగళూరు): 2024లో జన గణన పూర్తయ్యాక మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. కర్ణాటకలోని మూడుబిద్రిలో రాణి అబ్బక్క స్మారక తపాలా స్టాంపును శనివారం ఆమె విడుదల చేసి మాట్లాడారు. ప్రధాని మోదీకి దేశ నిర్మాణంలో మహిళల పాత్రపై ఉన్న ఎంతో విశ్వాసం వల్లనే మహిళా బిల్లు వాస్తవ రూపం దాల్చిందని చెప్పారు. 16వ శతాబ్దంలో పోర్చుగీసు వారికి వ్యతిరేకంగా పోరాడిన ఉళ్ళాల రాణి అబ్బక్క ధైర్యం, ధీరత్వం గొప్పదన్నారు. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన అనేక మంది గుర్తు తెలియని పోరాటయోధుల సేవలను స్మరించుకునేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఆజాదీ కా అమృత మహోత్సవంలో భాగంగా ప్రభుత్వం 14,500 మంది స్వాతంత్ర్య సమరవీరుల కథలతో డిజిటల్ భాండాగారాన్ని రూపొందిస్తోందని చెప్పారు.

నిరుద్యోగం, అధిక ధరలే కారణం

పార్లమెంట్ వద్ద అలజడిపై రాహుల్

న్యూఢిల్లీ: ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ వద్ద చోటుచేసుకున్న 'పొగ' అలజడికి దేశంలో తీవ్రమైన నిరుద్యోగం, పెరుగుతున్న ధరలే కారణమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఉద్యోగాలు లభించని యువతే లోక్‌సభలో అలజడి సృష్టించిందని చెప్పారు. యువతలో ఎంతో కాలంగా పెరుగుతూ వస్తున్న ఆగ్రహం ఫలితంగానే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. 'దేశంలో అత్యంత తీవ్రమైన అంశం నిరుద్యోగం. దేశమంతటా ఈ సమస్యతో యువత రగులుతోంది. మోదీ జీ విధానాల ఫలితంగానే యువతకు ఉద్యోగాలు దొరకడం లేదు'అని ఆయన మీడియాతో అన్నారు. పార్లమెంట్ వద్ద జరిగిన ఘటనకు భద్రతా వైఫల్యమనే కారణమనే విషయం స్పష్టంగానే తెలుస్తోంది. కానీ, దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగమే దీనికి కారణం 'అని అనంతరం ఆయన 'ఎక్స్'లో తెలిపారు.

కువైట్ పాలకుడు కన్నుమూత



దుబాయ్: కువైట్ పాలకుడు అమీర్ షేక్ నవాఫ్ అల్ అహ్మద్ అల్ సబాహ్(86)శనివారం కన్నుమూశారు. ఈ విషయాన్ని ఒక మంత్రి వెల్లడించారు. ఆయన మరణానికి గల కారణాలను మాత్రం పేర్కొనలేదు. ఉప పాలకుడిగా వ్యవహరిస్తున్న ఆయన సవతి సోదరుడు షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబేర్(83)తదుపరి పాలనా పగ్గాలు చేపడతారని తెలుస్తోంది. జబేర్‌కు ప్రపంచంలోనే అత్యంత వృద్ధుడైన యువ రాజుగా పేరుంది. నవంబర్‌లో షేక్ నవాఫ్ గుర్తు తెలియని కారణాలతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరారు. ఆ తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితికి సంబంధించి ఎటువంటి వార్తలు బయటకు రాలేదు.

ఆన్‌లైన్ డిగ్రీ కోర్సులతో జాగ్రత్త: యూజీసీ

న్యూఢిల్లీ: విదేశీ యూనివర్సిటీల సహకారంతో కాలేజీలు, ఎడ్‌టెక్ కంపెనీలు అందించే డిగ్రీలకు తమ గుర్తింపు లేదని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) స్పష్టం చేసింది. ఇటువంటి డిగ్రీలకు ఏమాత్రం విలువ లేదని, ఆయా కోర్సుల్లో చేరవద్దని విద్యార్థులను హెచ్చరించింది. విదేశీ వర్సిటీలు, విద్యా సంస్థలతో కొన్ని ఉన్నత విద్యా సంస్థలు, కాలేజీలు పొందే అనుబంధ గుర్తింపు, ఒప్పందాలను తాము అనుమతించడం లేదని యూజీసీ సెక్రటరీ మనీశ్ జోషి చెప్పారు. ఆయా సంస్థలు ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాలకు ఎటువంటి విలువా ఉండదని వివరించారు.

బందీలపై కాల్పులు!

- ఇజ్రాయెల్ సైన్యం అత్యుత్సాహం
- ముగ్గురు బందీల దుర్మరణం

రఫా(గాజా స్ట్రిప్): కదనరంగంలో తమను దీటుగా ఎదిరించే సత్తా హమాస్ సాయుధులకు లేదని అతివిశ్వాసంతో ఉన్న ఇజ్రాయెల్ సేనలు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో ముగ్గురు అమాయక బందీలు బలైపోయారు. హమాస్ మిలిటెంట్లుగా భావించి వారిని హతమార్చామని ఇజ్రాయెల్ సైన్యం తర్వాత తీరిగ్గా చెప్పింది. ఉత్తరగాజాలోని షెజాయా పట్టణంలో హమాస్ మిలిటెంట్లుగా భావించి వారిపై కాల్పులు జరిపామని ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) అధికార ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ చెప్పారు. దాడి వివరాలను మరో ఉన్నతాధికారి వెల్లడించారు. 'ఇజ్రాయెల్ దాడికి భయపడి ఈ ముగ్గురినీ బంధించిన హమాస్ మిలిటెంట్లు అక్కడి నుంచి పారిపోయారు. దీంతో ఈ ముగ్గురు బందీలు చొక్కాలు విప్పేసి తెల్ల జెండాలు ఊపుతూ భవనం బయటకు వచ్చారు. అయినా సరే సైన్యం వీరిపైకి తుపాకీ గుళ్ల వర్షం కురిపించింది. దీంతో ఇద్దరు మరణించారు. మూడో వ్యక్తి ప్రాణభయంతో మళ్లీ భవంతిలో పలికి ఏడుస్తూ పరుగెత్తాడు. అయినాసరే సైన్యం కాల్పులు జరపడంతో అతనూ మరణించాడు'' అని సైన్యాధికారి ఒకరు వెల్లడించారు. ఈ కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని ఇజ్రాయెల్‌కు చెందిన యోటమ్ హైమ్(28), సమీర్ తలాల్కా(22), అలోన్ షామ్‌రిజ్(26)గా గుర్తించారు. ఈ ఘటనపై దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

చాట్‌జీపీటీకి పోటీగా జెమినీ

రంగంలోకి దిగిన గూగుల్
ఏఐ రంగంలో ముదురుతున్న పోరు



భవిష్యత్తంతా కృత్రిమ మేధదే. ఇది అందరూ ముక్తకంఠంతో చెబుతున్న మాట. ఈ నేపథ్యంలో ఆ రంగంపై పట్టు బిగించేందుకు ఐటీ దిగ్గజాలన్నీ శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ ఇప్పటికే ఓపెన్ఏఐ యాజమాన్యంలోని చాట్‌జీపీటీ ప్రాజెక్టులో మెజారిటీ భాగస్వామి కావడం ద్వారా ఈ దిశగా తొలి అడుగు వేసింది. గడచిన ఏడాది కాలంలో మరెన్నో ఏఐ మోడళ్లు తెరపైకి వచ్చినా ఓపెన్ ఏఐ తాలూకు జీపీటీ మోడళ్లతో పోటీ పడలేకపోతున్నాయి. దానికి పోటీగా జెమినీ పేరుతో గూగుల్ తాజాగా కొత్త ఏఐ మోడల్‌ను ప్రకటించింది. దీనిపై ఇప్పుడు అంతటా ఆసక్తి నెలకొంది...

మొగ్గు జెమినీకే కనిపిస్తున్నా...

అవడానికి చాట్‌జీపీటీ, జెమినీ రెండూ జెనరేటివ్ ఏఐ మోడళ్లే. ఇవి ఇన్‌పుట్ ట్రైనింగ్ డేటా తాలూకు ప్యాట్రన్ల ఆధారంగా పిక్చర్లు, పదాలు, ఇతర మీడియా వంటి కొత్త డేటాను కోరిన విధంగా జెనరేట్ చేస్తాయి. చాట్‌జీపీటీ ప్రధానంగా లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం). ఇది టెక్స్ట్ జెనరేట్ చేయడంపై ఎక్కువగా దృష్టి పెడుతుంది. అలాగే జీపీటీ ఆధారిత వెబ్ సంభాషణల యాప్‌గా కూడా పని చేస్తుంది. గూగుల్‌కు కూడా బార్డ్ పేరుతో ఇలాంటి యాప్ ఇప్పటికే ఉంది. ఇది గతంలో లాఎండీఏ లాంగ్వేజ్ మోడ్‌పై ఆధారపడేది. ఇప్పుడు జెమినీ కోసమని పీఏఎల్ఎం2 మోడ్‌గా దాన్ని అప్‌గ్రేడ్ చేస్తోంది గూగుల్. ఇది మల్టీ మోడల్ తరహా మోడల్ కావడమే చాట్‌జీపీటీతో పాటు ఇతర అన్ని ఏఐల కంటే జెమినీని ఇప్పుడు ప్రత్యేకంగా నిలుపుతోంది. ఎందుకంటే ఇది మల్టిపుల్ ఇన్‌పుట్, ఔట్‌పుట్ మోడ్లతో నేరుగా పని చేయగలదు. అంతేగాక టెక్స్ట్, ఆడియో, వీడియోలను కూడా బాగా సపోర్ట్ చేస్తుంది. ఓపెన్ ఏఐ కూడా ఇలాంటి సామర్థ్యంతో కూడిన జీపీటీ-4 విజన్ మోడల్‌ను ప్రకటించినా అది జెమినీ మాదిరిగా పూర్తిస్థాయి మల్టీమోడల్ కాదు. ఎందుకంటే ఇది ప్రధానంగా టెక్స్ట్‌పైనే ఆధారపడుతుంది. ఉదాహరణకు ఆడియో ఇన్‌పుట్స్‌ను స్పీచ్ ఔట్‌పుట్‌గా మార్చేందుకు విష్పర్ అనే స్పీచ్ టు టెక్స్ట్ ఇన్‌పుట్ లెర్నింగ్ మోడల్ సాయం తీసుకుంటుంది. ఇమేజీలను అందించాలన్నా అంతే. అది జెనరేట్ చేసే టెక్స్ట్ ప్రాంప్ట్‌లను డాల్-ఈ2 అనే మరో డీప్ లెర్నింగ్ మోడల్ ఇమేజీలుగా మారుస్తుంది. కానీ గూగుల్ మాత్రం జెమినీని ఇలా కాకుండా పూర్తిస్థాయి మల్టీ మోడల్ ఏఐగా తీర్చిదిద్దుతోంది. ఇతర లెర్నింగ్ మోడళ్ల సాయంతో నిమిత్తం లేకుండా నేరుగా ఆడియో, ఇమేజీలు, వీడియో, టెక్స్ట్ వంటి ఇన్‌పుట్ టైప్‌లను అది తనంత తానే కావాల్సిన ఔట్‌పుట్లుగా మార్చేస్తుంది. జీపీటీ-4తో పోలిస్తే జెమినీ పనితీరు ఎలా ఉంటుందో ఇప్పటికి తెలియకపోయినా దాన్ని చాలా హెచ్చు సామర్థ్యంతో రూపొందిస్తున్నట్టు గూగుల్ ప్రకటించుకుంది. దానికిప్పటికే జెమినీ 1.0 అల్ట్రా అని కూడా పేరు పెట్టింది. ప్రయోగాత్మకంగా చేసిన పరీక్షల్లో ఇది జీపీటీ-4 కంటే మిన్నగా తేలిందని చెబుతోంది కూడా. ఇందుకు రుజువుగా ఓ వీడియో కూడా విడుదల చేసింది. కాకపోతే అందులో చూపించిన టాస్కులను రియల్‌టైమ్‌లో చేయడంలో జెమినీ ఏ మేరకు కృతకృత్యమవుతుందో చూడాల్సి ఉంది.

అంతిమ లబ్ధి యూజర్లకే...

ఈ సందేహాల మాట ఎలా ఉన్నా జెమినీ వంటి భారీ మల్టీమోడల్ మోడళ్లు జెనరేటివ్ ఏఐ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడతాయని ఐటీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రధానంగా టెక్స్ట్ ఆధారితమైన జీపీటీ-4 ఇప్పటికే ఏకంగా 500 బిలియన్ పదాలపై శిక్షణ పొందింది! అంటే, పబ్లిక్ డొమైన్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన పదాలన్నీ దానికిప్పటికే చిరపరిచితమని చెప్పవచ్చు. ఇలాంటి ట్రైనింగ్ డేటాతో పాటు మోడల్ తాలూకు సంక్లిష్టత ఎంత ఎక్కువగా ఉంటే దాని పనితీరు అంత ప్రభావవంతంగా ఉంటుంది. అయితే ఇలాంటి అన్ని రకాల డేటాను నేరుగా వాడగల జెమినీ వంటి ఏఐ మోడళ్లు ముున్ముందు మరింత సామర్థ్యం సంతరించుకోవడం ఖాయంగా కన్పిస్తోంది. అదే సమయంలో దీనికి పోటీగా ఓపెన్ ఏఐ కూడా అప్‌గ్రేడెడ్ జీపీటీ-5 వెర్షన్‌పై ఇప్పటికే ముమ్మరంగా కృషి చేస్తోంది. ఈ నిరంతర పోటీ అంతిమంగా యూజర్లకే మరింత లబ్ధి చేకూరుస్తుందని ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

చిన్న నగరాలే కీలకం

- ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడి
- వికసిత్ భారత్ సంకల్ప్ లబ్ధిదారులతో మాట్లాడిన ప్రధాని

న్యూఢిల్లీ: భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న తన దీక్ష సాకారానికి దేశంలోని చిన్న నగరాలు అభివృద్ధి చెందడం కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. వికసిత్ భారత్ సంకల్ప్ లబ్ధిదారులనుద్దేశించి శనివారం ఆయన వర్చువల్‌గా మాట్లాడారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభమైన నెల రోజుల్లోనే దేశంలోని వేలాది గ్రామాలు, నగరాలకు చేరిందని, ఇందులో చిన్న నగరాలే ఎక్కువగా ఉన్నాయని ఆయన చెప్పారు. 'పేదలు, రైతులు, చిన్న వ్యాపారులు, ఇంకా సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన వారికి మా ప్రభుత్వం సాయంగా నిలుస్తోంది. అందరి నుండి ఆశ ఎక్కడ ముగుస్తుందో అక్కడి నుంచే మోదీ గ్యారెంటీ మొదలవుతుంది'అని ప్రధాని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి కష్టాలను దూరం చేసేందుకు తమ ప్రభుత్వం కుటుంబ సభ్యుడి మాదిరిగా ప్రయత్నాలు సాగిస్తోందని చెప్పారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలా కాలం వరకు అభివృద్ధి పెద్ద నగరాలకు మాత్రమే పరిమితంగా మారింది. మా ప్రభుత్వం చిన్న నగరాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. అభివృద్ధి చెందిన భారత్ బలమైన పునాదులను వేసింది'అని అన్నారు. 'ఈ యాత్రను జెండా ఊపి మోదీ ప్రారంభించినప్పటికీ నిజానికి ప్రజలే ముందుండి నడిపారు. మధ్యమధ్యలో అంతరాయం కలిగిన చోట్ల, ప్రజలే చొరవ తీసుకుని ఇతర నగరాలు, పల్లెలకు యాత్రను కొనసాగించారు'అని చెప్పారు. మన దేశ మహిళలు స్వావలంబన సాధించడమే కాకుండా, ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. ఇటువంటి అంకితభావం, కష్టించే తత్వం ఉన్న వారి కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ముచ్చటించారు. దేశవ్యాప్తంగా ఉన్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులు వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాల్లో సాగే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలను జెండా ఊపి ప్రారంభించారు. మిగతా రాష్ట్రాల్లో నవంబర్ 15వ తేదీనే యాత్రలు మొదలుకాగా, ఎన్నికల నియమావళి అడ్డు రావడంతో ఈ అయిదు రాష్ట్రాల్లో యాత్ర ఆలస్యమైంది. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ నిర్ణీత గడువులోగా పూర్తి స్థాయిలో అందించడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లక్ష్యం.



శనివారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సమావేశానికి ముందు మోదీ, హాయితమ్‌ల కరచాలనం

సరికొత్త మలుపు

- ప్రధాని మోదీతో ఒమన్ సుల్తాన్ భేటీ
- దార్శనిక పత్రంపై ఇరు నేతల అంగీకారం

న్యూఢిల్లీ: భారత్–ఒమన్‌ల మధ్య వ్యూహాత్మక సంబంధాల్లో మరో ముందడుగు పడింది. సుమారు 10 కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకునేందుకు రూపొందించిన దార్శనిక పత్రంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఒమన్ సుల్తాన్ హాయితమ్ బిన్ తారిఖ్ ఏకాభిప్రాయానికి వచ్చారు. రెండు దేశాల సంబంధాల్లో ఇది సరికొత్త మలుపు కానుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. త్వరలోనే రెండు దేశాల మధ్య కుదిరే సమగ్ర వాణిజ్య భాగస్వామ్య ఒప్పందం(సీఈపీఏ)కి ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. మొట్టమొదటి సారిగా భారత్‌లో పర్యటిస్తున్న ఒమన్ సుల్తాన్ హాయితమ్ బిన్ తారిఖ్ శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. శనివారం ఆయన ప్రధాని మోదీని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు హమాస్–ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధంతో ఉత్పన్నమైన పరిస్థితులపై చర్చలు జరిపారు. పాలస్తీనా సమస్యకు పరిష్కారమైన రెండు దేశాల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు సాగించాలని వారు అభిప్రాయపడినట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ క్వాత్రా చెప్పారు. అదేవిధంగా, ఇద్దరు నేతలు ఒమన్–భారత్ సంయుక్త పెట్టుబడి నిధికి మూడో విడతగా రూ.2,500 కోట్లు సమకూర్చుతామని ప్రకటించారు. ఈ మొత్తాన్ని భారత ఆర్థిక వ్యవస్థలో అత్యంత వేగంగా అభివృద్ధి నమోదు చేసుకున్న రంగాల్లో పెట్టుబడులుగా వినియోగిస్తారు. భారత్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒమన్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ భాగస్వామ్యం కింద ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ.2,500 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్థిక నేరాలపై పోరు, సాంస్కృతిక సంబంధాలతోపాటు ఒమన్‌లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ కార్యాలయంలో హిందీ విభాగాన్ని ఏర్పాటు చేయడానికి సంబంధించిన ఒప్పందాలపై రెండు దేశాలు సంతకాలు చేశాయని విదేశాంగ శాఖ తెలిపింది.

ఆత్మాహుతికి ప్లాన్ వేశారు!

లోక్‌సభలో కరపత్రాలు పంచాలనీ నిందితులు భావించారు | చివరికి సభలోకి దూకే ప్లాన్ అమలు: పోలీసులు

న్యూఢిల్లీ: లోక్‌సభలో అలజడి సృష్టించిన నిందితులు తొలుత సులువుగా మంటలంటుకునే జెల్ వంటిది ఒంటి నిండా పూసుకుని తమను తాము తగలబెట్టుకుందామని అనుకున్నారట. పార్లమెంటు లోపలికి చొచ్చుకెళ్లి సభ్యులందరికీ అందేలా కరపత్రాలు విసిరితే ఎలా ఉంటుందని కూడా ఆలోచించారట. ''తమ నిరసనను, తాము ఇవ్వదలచిన సందేశాన్ని వీలైనంత ప్రభావవంతంగా ప్రభుత్వానికి, ప్రజలకు చేర్చేందుకు ఇలాంటి పలు అవకాశాలను పరిశీలించారు. చివరికి లోక్‌సభలోకి దూకి పొగ గొట్టాలు విసిరి అలజడి సృష్టించాలని నిర్ణయించుకుని అమలు చేశారు'' అని నిందితులను విచారిస్తున్న పోలీసు బృందంలోని అధికారి ఒకరు వెల్లడించారు. గత బుధవారం లోక్‌సభ లోపల, బయట పొగ గొట్టాలు విసిరిన కలకలం రేపిన సాగర్ శర్మ, డి.మనోరంజన్, అమోల్ షిండే, నీలం దేవి, సంబంధిత వీడియోలను సోషల్ మీడియాలో వైరల్ చేసిన ప్రధాన నిందితుడు లలిత్ ఝాలను పోలీసు ప్రత్యేక విభాగం తాలూకు కౌంటర్ ఇంటలిజెన్స్ విభాగం విచారిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా వారు ఆశ్రయం పొందిన, కుట్ర పన్నిన ప్రాంతాలకు శుక్రవారం రాత్రి వారిని తీసుకెళ్లారు. అలాగే నిందితులకు లోక్‌సభ పాస్‌లు సిఫార్సు చేసిన బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా స్టేట్‌మెంట్‌ను కూడా నమోదు చేయాలని భావిస్తున్నారు. లోక్‌సభలో కలకలం జరిగిన తీరుపై పార్లమెంటు అనుమతితో సీన్ రీ కన్‌స్ట్రక్ట్ చేసే ఆలోచన కూడా ఉన్నట్టు సమాచారం. లలిత్‌కు సహకరించిన మహేశ్ కుమావత్, కై లాశ్‌లకు క్లీన్‌చిట్ ఇవ్వలేదని పోలీసులు తెలిపారు. లలిత్‌ను బుధవారం పార్లమెంటు ప్రాంగణం నుంచి పారిపోయి అతను రాజస్తాన్‌లో తలదాచుకున్న నగౌర్‌కు కూడా తీసుకెళ్లనున్నారు. అక్కడ తనతోపాటు సన్నిహితుల సెల్ ఫోన్లను ధ్వంసం చేశానని లలిత్ చెప్పిన ప్రదేశంలో ఆధారాలు సేకరించనున్నారు.

పార్లమెంటు భద్రతపై సమీక్షకు కమిటీ: స్పీకర్ ఓం బిర్లా

పార్లమెంటు భద్రతపై తాను కూడా ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించినట్టు లోక్‌సభ స్పీకర్ ప్రకటించారు. ఇలాంటి భద్రతా వైఫల్యాలు పునరావృతం కాకుండా అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షించి దాన్ని కట్టుదిట్టం చేసేందుకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికను కమిటీ సూచిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు లోక్‌సభ సభ్యులకు ఆయన లేఖ రాశారు. దీనిపై కేంద్ర హోం శాఖ నియమించిన విచారణ కమిటీ నివేదికను కూడా సభ ముందుంచుతామని తెలిపారు.

ఇల్లు వదిలి వెళ్లకండి

మైసూరు: పార్లమెంటులో అలజడి సృష్టించిన కేసులో నిందితుడు మనోరంజన్ కుటుంబ సభ్యులెవరూ ఇంటి నుంచి బయటకు వెళ్లరాదని కేంద్ర నిఘా విభాగం అధికారులు ఆదేశించారు. మైసూరు విజయనగరలోని మనోరంజన్ ఇంటిని నిఘా అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మనోరంజన్ కుటుంబ సభ్యులు తమ అనుమతి లేకుండా ఇంటి నుంచి బయటికి వెళ్లవద్దని ఆదేశించారు. అత్యవసర పరిస్థితి వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బంధువులు, ఇతరులెవరూ ఆ ఇంటికి వెళ్లరాదని, ఎవరైనా ఫోన్లు చేస్తే సంబంధిత వివరాలను అందజేయాలని సూచించారు.

మహేశ్‌కు ఏడు రోజుల కస్టడీ

ఈ కేసులో అరెస్టయిన ఆరో నిందితుడు మహేశ్ కుమావత్‌ను ఢిల్లీ కోర్టు శనివారం ఏడు రోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. అతడు కనీసం రెండేళ్లుగా ఈ కుట్రలో నిందితులకు సహకరిస్తున్నట్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. దీన్ని పూర్తిగా ఛేదించాలంటే అతన్ని లోతుగా విచారించాల్సి ఉందన్నారు. దాంతో ప్రత్యేక జడ్జి హర్‌దీప్ కౌర్ ఈ మేరకు తీర్పు వెలువరించారు. సాక్ష్యాలను ధ్వంసం చేయడం, నేరపూరిత కుట్ర ఆరోపణలపై మహేశ్‌ను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లలిత్‌తో పాటు అతను తనంత తానుగా లొంగిపోవడం తెలిసిందే.

రతన్ టాటాకు ప్రాణ హాని

- భద్రత పెంచకుంటే మిస్త్రీకి పట్టిన గతే
- ముంబై పోలీసులకు ఫోన్ కాల్
- మనోవైకల్య బాధితుని నిర్వాకం

ముంబై: టాటా సన్స్ మాజీ చైర్మన్, దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు ప్రాణ హాని ఉందంటూ వచ్చిన ఫోన్ కాల్ శనివారం ముంబై పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించింది. రతన్ టాటాకు తక్షణం భద్రత పెంచాలని, లేదంటే టాటా సన్స్ మరో మాజీ చైర్మన్, పారిశ్రామికవేత్త సైరస్ మిస్త్రీకి పట్టిన గతే పడుతుందని కాలర్ హెచ్చరించాడు. సైరస్ మిస్త్రీ 2022 సెప్టెంబర్ నాలుగో తేదీన కారు ప్రమాదంలో దుర్మరణం పాలవడం తెలిసిందే. దాంతో పోలీసులు ఆగమేఘాల మీద రతన్ టాటా భద్రతను పెంచారు. కాల్ కర్ణాటక నుంచి వచ్చినట్టు తేల్చారు. కాల్ చేసిన వ్యక్తిని పుణేకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే, అతను ఐదు రోజులుగా ఆచూకీ లేడంటూ భార్య అప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టిన విషయం పోలీసుల దర్యాప్తు సందర్భంగా వెలుగులోకి వచ్చింది. బంధుమిత్రులను విచారించగా ఇంజనీరింగ్, ఎంబీఏ ఫైనాన్స్ చేసిన అతనికి కొంతకాలంగా మతిస్థిమితం లేదని తేలింది. కర్ణాటకలో వేరొకరి ఇంట్లోంచి ఫోన్ తీసుకుని వారికి చెప్పకుండానే ముంబై కంట్రోల్ రూమ్‌కు ఇతను ఫోన్ చేసి హెచ్చరించినట్లు దర్యాప్తులో తేలింది. మనోవైకల్య బాధితుడు కావడంతో కేసు నమోదు, విచారణ వంటి చర్యలు చేపట్టకూడదని పోలీసులు నిర్ణయించారు.

అరేబియా సముద్రంలో నౌక హైజాక్ !

వెంబడించి విజయవంతంగా అడ్డుకున్న భారత నేవీ

న్యూఢిల్లీ: మాల్టా దేశానికి చెందిన సరుకు రవాణా నౌక ఒకటి అరేబియా సముద్రంలో హైజాక్‌కు గురైంది. ఈ ఘటన జరిగినపుడు నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు. హైజాక్ విషయం తెల్సుకున్న భారత నావికాదళాలు వెంటనే స్పందించి ఆ వైపుగా పయనమయ్యాయి. సముద్రపు దొంగలు ఆ నౌకను తమ అధీనంలోకి తీసుకుని నడుపుతుండగా భారత యుద్ధనౌక దానిని విజయవంతంగా అడ్డుకుంది. అక్కడి పరిణామాలను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు భారత నావికాదళం శనివారం తెలిపింది. ప్రస్తుతం నౌక సోమాలియా తీరం వైపుగా వెళ్తోంది. సంబంధిత వివరాలను ఇండియన్ నేవీ వెల్లడించింది. అరేబియా సముద్ర జలాల్లో గురువారం 'ఎంవీ రుయెన్' నౌకను ఆరుగురు సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. పైరేట్లు నౌకలోకి చొరబడుతుండగానే నౌకలోని సిబ్బంది ఆ విషయాన్ని బ్రిటన్ సముద్ర రవాణా పోర్టల్‌కు అత్యవసర సందేశం(మేడే)గా తెలియజేశారు. హైజాక్ విషయం తెల్సిన వెంటనే భారత నావికా దళాలు అప్రమత్తమయ్యాయి. అదే ప్రాంతంలో గస్తీ కాస్తున్న భారత గస్తీ విమానం, గల్ఫ్ ఆఫ్ ఆడెన్ వద్ద విధుల్లో ఉన్న భారత నావికాదళ యాంటీ–పైరసీ పెట్రోల్ యుద్ధనౌకలు రంగంలోకి దిగాయి. హైజాక్‌కు గురైన నౌక ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అటుగా దూసుకెళ్లి ఆ నౌకను శనివారం ఉదయం విజయవంతంగా అడ్డుకున్నాయి. 'రవాణా నౌకల సురక్షిత ప్రయాణానికి భారత నావికాదళం కట్టుబడి ఉంది. అంతర్జాతీయ భాగస్వాములు, మిత్ర దేశాలకు సాయపడటంతో ఎప్పుడూ ముందుంటుంది' అని భారత నేవీ తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది.

ట్రాఫిక్ రూల్స్ పాటించలేదో.. నేరుగా మీ కంపెనీకే నోటీసులు

టెకీల కోసం బెంగళూరు ట్రాఫిక్ పోలీసుల వినూత్న ప్రయోగం

బెంగళూరు: రోడ్లపై ట్రాఫిక్ సిగ్నళ్లు, స్పీడ్ లిమిట్లను పట్టించుకోకుండా వాహనంపై ముందుకు దూసుకెళ్లే టెకీలకు కళ్లెం వేసేందుకు బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు వినూత్న ప్రయోగం చేపట్టారు. దీని ప్రకారం..రహదారి నిబంధనలను బేఖాతరు చేసే టెకీలకు కాకుండా వారు పనిచేసే సంస్థలకు నేరుగా ట్రాఫిక్ పోలీసులు ఇకపై నోటీసులు అందజేస్తారు. అవుటర్ రింగ్ రోడ్, వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కారిడార్‌లో ఈ వారంలో ఇది ప్రయోగాత్మకంగా మొదలైంది. ట్రాఫిక్ ఉల్లంఘనల సంఖ్యలో భారీ తగ్గుదల నమోదైనట్లు గుర్తిస్తే ఈ పద్ధతినే మిగతా ప్రాంతాలకు సైతం క్రమేపీ విస్తరిస్తామని బెంగళూరు ట్రాఫిక్ ఉన్నతాధికారులు అంటున్నారు. రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడమే తమ లక్ష్యమంటున్నారు. ఈస్ట్ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ ఉల్లంఘనుల్లో ఇక్కడి టెక్నాలజీ సంస్థల్లో పనిచేసే వారే అత్యధికులు ఉండటంతో వారినే లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమం తీసుకువచ్చామన్నారు.

అయోధ్యకు 1,000 రైళ్లు..

సాక్షి, న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో భవ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22వ తేదీన ఆలయంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం తర్వాత జనవరి 23వ తేదీ నుంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు అయోధ్య పట్టణానికి పోటెత్తనున్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులు రైలు మార్గంలో అయోధ్యకు చేరేందుకు వీలుగా రైల్వే సర్వీసులను భారీగా పెంచాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని రామాలయం ప్రారంభం అయిన రోజు నుంచి తొలి 100 రోజుల పాటు అయోధ్యకు వేయికి పైగా రైళ్లను నడిపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రైల్వే శాఖ వర్గాలు తాజాగా వెల్లడించాయి.



19వ తేదీ నుంచే మొదలు!

మందిర ప్రారంభోత్సవానికి కొన్ని రోజుల ముందు నుంచే ఈ అదనపు రైల్వే సర్వీసులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. జనవరి 19వ నుంచి ఈ అదనపు రైళ్లను నడపాలని రైల్వే శాఖ అధికారులు భావిస్తున్నారు. 100 రోజుల పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, నాగ్‌పూర్, లక్నో, జమ్మూ, పుణె, కోల్‌కతా సహా దేశవ్యాప్తంగా నగరాలు, పట్టణాల నుంచి అయోధ్యకు రైళ్లు నడపనున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వీటితోపాటు కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్‌చేసి నడపనున్నారు. ప్రతిరోజూ ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేయనుంది. ఈ రైళ్లలో ప్రయాణించాలనుకునే వారికోసం ఈనెల 23 నుంచి రిజర్వేషన్ టికెట్ బుకింగ్‌కు అవకాశం కల్పించనున్నారు. అయితే దీనిపై రైల్వే శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అయోధ్యలోని రైల్వేస్టేషన్‌లో ఆధునికీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రోజుకు 50,000 మంది ప్రయాణికులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు పడకుండా సకల సదుపాయాలు అందుబాటులో ఉండేలా రైల్వేస్టేషన్‌ను నవీకరిస్తున్నారు. జనవరి 15వ తేదీ కల్లా స్టేషన్ పనులు పూర్తి అయ్యే అవకాశం ఉంది. సంక్రాంతి తర్వాత రామ్ లల్లా ప్రతిష్టాపన క్రతువు మొదలుపెట్టి దాదాపు పది రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆలయ నిర్వహణ సంస్థ ప్రత్యేకంగా ఆహ్వానించడం తెల్సిందే. మోదీతోపాటు 4,000 మంది సాధువులు, వేలాది మంది ప్రముఖులు ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు.

కశ్మీర్‌కు చొరబాట్ల ముప్పు

సిద్ధంగా 300 మంది ముష్కరులు!

శ్రీనగర్: పాకిస్తాన్ వైపు నుంచి సరిహద్దుల గుండా జమ్మూ కశ్మీర్లోకి చొరబడేందుకు కనీసం 250 నుంచి 300 మంది దాకా ఉగ్ర ముష్కరులు నక్కి ఉన్నట్టు బీఎస్ఎఫ్ శనివారం తెలిపింది. ఈ మేరకు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచరముందని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. అయితే భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయని, వారి ఎత్తులను తిప్పికొడతాయని పేర్కొన్నారు. ఈ విషయంలో సైన్యంతో కలిసి సమన్వయంతో సాగుతున్నామని విలేకరులకు వివరించారు. కొన్నేళ్లుగా జమ్మూ కశ్మీర్ వాసులతో భద్రతా దళాలకు అనుబంధం, సమన్వయం పెరుగుతోందని ఆయన తెలిపారు. వారి సహకారంతో స్థానికంగా అభివృద్ధి కార్యకలాపాలను మరింతగా ముందుకు తీసుకెళ్తామన్నారు.

మధ్యప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా జితూ పట్వారీ

కమల్ నాథ్‌కు ఉద్వాసన

న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం నేపథ్యంలో పీసీసీ చీఫ్ కమల్ నాథ్‌కు అధిష్టానం ఉద్వాసన పలికింది. ఆయన స్థానంలో జితూ పట్వారీకి బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ చీఫ్ ఖర్గే శనివారం ఆదేశాలిచ్చారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 163 సీట్లలో విజయం సాధించగా, కాంగ్రెస్‌కు 66 సీట్లే దక్కిన సంగతి తెలిసిందే.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 17 । డిసెంబర్ । 2023



దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ శనివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. అధికారులు ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు.



నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ నిత్యాన్నదానానికి శనివారం రాజమండ్రికి చెందిన శ్రీమన్నారాయణ కుటుంబం రూ.లక్ష విరాళం అందజేసింది.

ఆర్టీవోగా ఐశ్వర్య బాధ్యతల స్వీకరణ



విజయవాడస్పోర్ట్స్: విజయవాడ నాన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం ఆర్టీవోగా వై. ఐశ్వర్యరెడ్డి ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. గ్రూప్–1 ఆఫీసర్‌గా ఎంపికైన ఆమెను ప్రభుత్వం విజయవాడ డీటీసీకి కేటాయించింది. ఇన్‌చార్జ్ ఆర్టీవో ప్రవీణ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.

సేవలు సూపర్..

● ప్రభుత్వాస్పత్రిలో సూపర్‌స్పెషాలిటీ సేవలు ● పూర్తిస్థాయిలో వైద్యం ● అందుబాటులో ఆధునిక వసతులు ● ఆరోగ్యశ్రీ సేవలు రూ.25 లక్షల వరకు

– కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం చిన ఓగిరాలకు చెందిన 28 ఏళ్ల ఏలియా కుటుంబ కలహాలతో ఆరు నెలల క్రితం పురుగుల మందు తాగాడు. అప్పుడు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు. అయితే జీర్ణాశయం నుంచి వెళ్లే పేగు మూసుకుపోయింది. దీంతో ఏం తిన్నా వాంతులు అవుతున్నాయి. ప్రైవేటు ఆస్పత్రికి వెళితే ఐదు లక్షల వరకూ ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి రాగా, ఇక్కడి వైద్యులు ఆస్పత్రిలో చేర్చి రెండు సార్లు శస్త్ర చికిత్స చేయడంతో సాధారణ స్థితికి వచ్చాడు.

– ప్రకాశం జిల్లాకు చెందిన 70 ఏళ్ల తులసమ్మకు పక్షవాతం రావడంతో నగరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ రూ. 5 లక్షల వరకూ ఖర్చు చేసినా ఫలితం లేదు. కోలుకోలేరని చెప్పేశారు. దీంతో కుటుంబ సభ్యులు విజయవాడలోని ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ న్యూరాలజీ వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స చేయగా, వారం రోజుల్లో లేచి నడిచింది.

–గుంటూరు జిల్లా లింగాయపాలెంకు చెందిన 35 ఏళ్ల ఆవుల నాగరాజుకు మెదడులో అరుదైన ఫంగస్ సోకింది. మంగళగిరి, హైదరాబాద్, విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రులకు తిరిగి రూ.5 లక్షల వరకూ ఖర్చు చేశారు. అక్కడ వ్యాధి ఏమిటో కూడా నిర్ధారించలేకపోయారు. చివరికి ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. న్యూరాలజీ ఐసీయూలో చేర్చి తొలుత వ్యాధిని నిర్ధారించారు. అనంతరం ఖరీదైన మందులు వాడి నయం చేశారు.



విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో అధునాతన వార్డులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రైవేట్ ఆస్పత్రులపై ఆధారపడే పరిస్థితిని తప్పించి ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందిస్తోంది. పేదల మన్నన పొందుతూ సూపర్ సేవలు అందిస్తోంది.. ఉమ్మడి జిల్లాలోని విజయవాడ సర్వజన ఆస్పత్రి. ఆధునిక వసతులు అందుబాటులోకి తేవడంతో అత్యుత్తమ వైద్య సేవల్లో దూసుకుపోతోంది విజయవాడలోని పెద్దాస్పత్రి. పైన చెప్పిన ముగ్గురే కాదు ప్రభుత్వాస్పత్రిల్లో అనేక మంది రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో నయం కాని మొండి జబ్బులకు సైతం ఇక్కడ నాణ్యమైన వైద్య సేవలు చేస్తున్నారు. ఇక్కడ ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలతో పాటు, గుంటూరు, ఏలూరు, భీమవరం నుంచి పెద్ద సంఖ్యలో పేదలు వైద్య సేవల కోసం ఇక్కడకు వస్తున్నారు. ఒకప్పుడు ఈ ఆస్పత్రిలో రోజుకు 1500 మంది ఓపీ ఉండేది. ఇప్పుడు ఆ సంఖ్య 3,500కు చేరింది. ఇన్‌పేషెంట్లు కూడా సుమారు 1400 మంది పైగా ఉన్నారు. పడకలు నిండి, ఖాళీ లేని పరిస్థితులు ఎదురవుతున్నాయంటే దానికి నిదర్శనం ఇక్కడ నాణ్యమైన వైద్యసేవలే.

ఎంత ఖర్చైనా నాణ్యమైన వైద్యం

ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా వ్యాధిని నయం చేసేందుకు ఎంత ఖర్చు అయినా వెనకాడటం లేదు. దీనిలో భాగంగా ఆరోగ్యశ్రీ వ్యయాన్ని ప్రభుత్వం రూ.25 లక్షలకు పెంచింది. సోమవారం నుంచి సరికొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. మరోవైపు ప్రభుత్వాస్పత్రిల్లో అత్యాధునిక సౌకర్యాలను సమకూర్చారు. ప్రధానంగా వ్యాధి నిర్ధారణ పరికరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటంతో అరుదైన వ్యాధులను సైతం నిర్ధారించి మందులు అందజేస్తున్నారు.

సూపర్ స్పెషాలిటీ సేవలు

ప్రభుత్వాస్పత్రిలో సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు కార్డియాలజీ, కార్డియోథొరాసిక్‌సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, నెఫ్రాలజీ, యూరాలజీ, పిడియాట్రిక్ సర్జరీ విభాగాల్లో సేవలు అందిస్తున్నారు. అంతేకాదు క్యాన్సర్ శస్త్ర చికిత్సలు అయిన వారికి ఆరోగ్యశ్రీలో ఇక్కడే కీమోథెరపీ చేస్తున్నారు. ఇలా పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి వచ్చాయి.

గ్రామీణ సేవల్లో ముందంజ

గతంలో గ్రామీణ ప్రజలు మెరుగైన వైద్యానికి పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇది ఖర్చుతో కూడుకోవడంతో చికిత్సలో జాప్యం జరిగేది. ఇప్పుడు పరిస్థితి మారింది. వారు నివసిస్తున్న గ్రామానికే వైద్యులు వస్తున్నారు. స్పెషాలిటీ వైద్యులు సైతం తమ ఇంటి సమీపానికే రావడంతో జబ్బు చేస్తే సకాలంలో వైద్యం పొందుతున్నారు. ఇంటి సమీపంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో సైతం మందులు అందిస్తుండటంతో జీవనశైలి వ్యాధిగ్రస్తులు సకాలంలో చికిత్స పొందగలుగుతున్నారు.



రోగులను పరీక్షిస్తున్న ప్రభుత్వాస్పత్రి న్యూరాలజిస్టులు

అందరికీ ఆధునిక వైద్యం



మా వద్దకు వచ్చే ప్రతిరోగికి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాం. అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఎన్నో అరుదైన వ్యాధులను నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నాం. రోగుల సంఖ్య బాగా పెరిగింది. ఓపీ, ఐపీలు కూడా రెట్టింపయ్యాయి. వైద్యులు, సిబ్బంది సమష్టి కృషితో సేవలు అందిస్తున్నాం.

–డాక్టర్ డి.వెంకటేష్, సూపరింటెండెంట్, జీజీహెచ్, విజయవాడ

సేవలపై సంతృప్తి



ప్రభుత్వ వైద్య సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు వైద్యం పొందాలంటే ఎక్కడకో వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు మా ఊరికే వైద్యులు వస్తున్నారని గ్రామాలకు వెళ్తుంటే ప్రజలు కలిసి ఆనందంగా చెబుతున్నారు. కుటుంబ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి మంచి కార్యక్రమాలు చేపట్టడంతో ఎందరికో ఉపయోగంగా మారాయి. వీటిని ప్రజలు వినియోగించుకుంటున్నారు.

–డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్‌జిల్లా

న్యూస్‌రీల్

నేడు తిరుపతమ్మ ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

పెనుగంచిప్రోలు: గ్రామంలోని శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం 7 గంటలకు ఆలయ మండపంలో జరుగుతుందని ఈఓ కె.రమేష్‌నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయం వద్ద ఉదయం 10 గంటలకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో జరిగే ప్రమాణ స్వీకారోత్సవ సభకు ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్‌యాదవ్, కె.పార్థసారథి, వసంత కృష్ణప్రసాద్, మొండితోక జగన్‌మోహనరావు హాజరవుతారని పేర్కొన్నారు.

టీటీడీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



విజయవాడ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన శ్రీవారి అన్నప్రసాదాన్ని భక్తులకు చేరువ చేసే కార్యక్రమంలో భాగంగా పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం అన్నప్రసాదాన్ని అందించారు. సుమారు 800 మంది అన్నప్రసాదం స్వీకరించారు. దాతలు ఆకుల యజ్ఞేశ్వరరావు, కోటేశ్వరి నందకుమార్, శివనాగశైలజ, సాయి శంకర్, నాగసాయి పాల్గొన్నారు. టీటీడీ ప్రచురించిన క్యాలెండర్లు, డైరీలను దేవస్థానం అధికారులు విక్రయించారు. నూతన సంవత్సరం క్యాలెండర్లు రూ.130, డైరీని రూ.150కి విక్రయించారు.

స్మృతివనం పనుల్లో వేగం పెంచాలి

పటమట(విజయవాడతూర్పు): స్మృతివనం పనులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది సందర్శకులను ఆకర్షించేలా పనులు వేగవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ఆయన శనివారం స్వరాజ్య మైదాన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా జరుగుతున్న అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, అత్యుత్తమ ల్యాండ్ స్కేపింగ్ ప్రణాళికతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సూచించారు. సందర్శకులు ఇక్కడికి రాగానే పుష్ప పరిమళాలతో ఆహ్లాదకర అనుభూతి పొందాలని, ప్రశాంత వాతావరణం ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్మృతివనం ప్రాజెక్ట్ ఆర్కిటెక్ సత్యనారాయణ, ప్రాజెక్ట్ మేనేజర్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ జూడో జట్ల ఎంపిక



విజయవాడస్పోర్ట్స్: సౌత్ వెస్ట్ అంతర్ విశ్వ విద్యాలయాల జూడో స్త్రీ, పురుషుల పోటీలకు ప్రాతినిధ్యం వహించే కృష్ణా యూనివర్సిటీ జట్లను ఎంపిక చేసినట్లు ఎంపిక కమిటీ చైర్మన్, సప్తగిరి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీడీ శ్రీదేవి తెలిపారు. సింగ్‌నగర్‌లోని కేఆర్ వీఆర్ జూడో ఇంటర్నేషనల్ హాల్లో శనివారం జట్ల ఎంపిక జరిగిందన్నారు. పురుషుల జట్టుకు ఎస్.హేమంత్‌కుమార్ (కె.యు. ఇంజినీరింగ్ కాలేజీ), కె.కల్యాణ్‌కుమార్ (సప్తగిరి డిగ్రీ కాలేజీ), పి.సాయితేజ (కేబీఎస్ డిగ్రీ కాలేజీ), మహిళల జట్టుకు పి.కావ్య (సప్తగిరి డిగ్రీ కాలేజీ), బి.జెస్సీ, వి.రక్షిత (కేబీఎస్ డిగ్రీ కాలేజీ) ఎంపికయ్యారన్నారు. టోర్నీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ ఆర్.రఘురాం జట్ల ఎంపికను పరిశీలించారు.

నూరుశాతం ఉత్తీర్ణులు కావాలి



పాయకాపురం(విజయవాడరూరల్): త్వరలో జరిగే పదో తరగతి కామన్ పరీక్షల్లో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక అన్నారు. 62వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ హైస్కూల్లో శనివారం జరిగిన సెల్ఫీ విత్ టాపర్స్, అండ్ పేరెంట్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ రేణుక మాట్లాడుతూ విద్యార్థుల భవితకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సకల సదుపాయాలు కల్పించారని వాటిని వినియోగించుకుని మంచి మార్కులు సాధించుకోవాలని ఆకాంక్షించారు. హైస్కూల్ టాపర్ గ్రేసీ ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్‌లో 583 మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో కార్పొరేటర్ విజయలక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మోహన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు శివకుమార్, కుంచం యోహాను, సాంబశివరావు, జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు మైనం హుస్సేన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గణపతి సచ్చిదానంద స్వామికి ఘన స్వాగతం



విజయవాడ కల్చరల్: మైసూర్ దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామికి భక్తులు శనివారం ఘనంగా స్వాగతం పలికారు. పటమట సచ్చిదానంద ఆశ్రమంలోని మరకత రాజరాజేశ్వరి దేవాలయంలో జరిగే ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి స్వామిజీ నగరానికి విచ్చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మరకత రాజరాజేశ్వరికి స్వామీజీ ప్రత్యేక పూజలు చేస్తారు.

మత్స్యకారులకు మంచి రోజులు



భవానీఘాట్‌లో చేప పిల్లలను విడుదల చేస్తున్న వీఎంసీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

భవానీపురం(విజయవాడపశ్చిమ): మత్స్యకారులకు మంచి రోజులు తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన చేస్తోందని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి చెప్పారు. ఆమె భవానీపురం భవానీఘాట్ వద్ద శనివారం మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడానికి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధి మెరుగుకు ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్లో మత్స్య సంపద ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి ఏపీ ప్రభుత్వం మత్స్య శాఖ శనివారం 10 లక్షల చేప పిల్లలు విడుదల చేశారని తెలిపారు. ఈ నెల 18న సూరాయపాలెంలో 5.7 లక్షల చేప పిల్లలు, ఇబ్రహీంపట్నంలో 9.8 లక్షల చేప పిల్లలు విడుదల చేస్తారన్నారు. చేప పిల్లలను రిజర్వాయర్లో విడుదల చేయడంతో సహజంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదకు తోడు విడుదల చేసిన చేపలు కూడా పెరుగుతాయని చెప్పారు. దీంతో మత్స్య సంపద వృద్ధి చెందుతుందని దీంతో లాభం చేకూరుతుందన్నారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజనలో ఎన్టీఆర్ జిల్లాకు 25.5 లక్షల చేప పిల్లలను మంజూరు చేశారని చెప్పారు. లబ్ధిదారుడి వాటా కింద ప్రభుత్వం చేప పిల్లల ఉత్పత్తి క్షేత్రంలో (తణుకు, నరసాపురం, మోటూరు, పెనమలూరు)లో ఉత్పత్తి చేసిన 15.30 లక్షల చేప పిల్లలు, 10.20 లక్షల చేప పిల్లలను ప్రైవేట్ సీడ్ ఫామ్ నుంచి కొనుగోలు చేసి రిజర్వాయర్‌లో విడుదల చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా ప్రకాశం బ్యారేజ్‌లో ఉన్న తొమ్మిది మత్స్య సహకార సంఘాల సభ్యులకు, కుటుంబాలు, చేపల వేటకు లైసెన్స్ పొందిన 860 లైసెన్స్‌దారులు లబ్ధి పొందుతారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆంజనేయ రెడ్డి, రెహమతున్నీసా, పశ్చిమ తహసీల్దార్, జాహ్నవి, మత్స్యశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్,చక్రాణి, ఎఫ్‌డీఓ అఖిల, వీడీఎఫ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్‌కు స్టేడియంను సిద్ధం చేయండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మున్సిపల్ స్టేడియంలో సెమీక్రిస్మస్ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 20వ తేదీ నిర్వహించనున్న సెమీక్రిస్మస్ వేడుకలకు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసి స్టేడియంను సిద్ధం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం కలెక్టర్ ఢిల్లీరావు, జేసీ సంపత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్‌కలెక్టర్ అదితిసింగ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆ రోజు జరిగే సెమీక్రిస్మస్ వేడుకలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ప్రధాన వేదికను ముస్తాబు చేయాలని ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. క్యాండిల్‌లైట్, కేక్ కటింగ్ ఉందని ఏర్పాటు చేయాలని చెప్పారు.

పోలీస్ కమిషనరేట్‌కు డిస్క్ అవార్డులు



విజయవాడస్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌ను డీజీపీ డిస్క్ అవార్డులు వరించాయి. పోలీస్ యంత్రాంగం జిల్లాలో నేరాల కట్టడికి తీసుకున్న ప్రత్యేక చర్యలకు అవార్డులు దక్కాయి. గడిచిన ఏడాదిలో మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కట్టడికి తీసుకున్న చర్యలు, పీడీ యాక్ట్ అమలు, రౌడీషీటర్ల నగర బహిష్కరణలు, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ విధానం అమలు వంటి అంశాలను సమర్థంగా నిర్వహించారు. అవార్డును డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి నుంచి సీపీ టీకే రాణా అందుకున్నారు. ఆయనతో పాటు డీసీపీలు విశాల్ గున్ని, మోకా సత్తిబాబు, ఏసీపీలు కె. హనుమంతరావు, సీహెచ్ రవికాంత్, భాస్కరరావు, బి.రవికిరణ్, సీఐలు డి.కాశీవిశ్వనాథ్, సురేష్ రెడ్డి ఉన్నారు.

కేసీపీలో చెరకు క్రషింగ్ ప్రారంభం



పమిడిముక్కల: ఉయ్యూరు కేసీపీలో శనివారం చెరకు క్రషింగ్ ప్రారంభమైంది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు చెరకు తోటల్లో నిలిచిన నీరు పోయిన తరువాత వాతావరణం అనుకూలంగా ఉండటంతో చెరకు నరుకుడు పనులు ప్రారంభించారు. కేసీపీ పరిధిలో ఈ సీజన్‌లో 11,600 ఎకరాల్లో చెరకు సాగు చేశారని, రవాణా ప్రారంభమైందని జీఎం(కేన్) వీవీ పున్నారావు తెలిపారు. టన్ను చెరకుకు రూ.3465 ధర చెల్లిస్తున్నట్లు తెలియజేశారు.

శరవేగంగా పోర్టు నిర్మాణం

మచిలీపట్నం ఎంపీ బాలశౌరి



సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

నడకుదురు(చల్లపల్లి): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణం శరవేగంగా సాగుతోందని ఎంపీ బాలశౌరి చెప్పారు. చల్లపల్లి మండలం నడకుదురులో శనివారం ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.9.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. పాత నడకుదురు వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ.15 లక్షల అంచనాతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంలో రూ.10 కోట్లతో అన్ని వర్గాల వారికి కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మత్స్యకార యువతకు రెండు ఖరీదైన బోట్లు ఈ ప్రాంతానికి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. నడకుదురు సర్పంచ్ సురేష్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ చేకు చిన రాట్నాలు, పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ (నాని), ద్వారకానాథ్, వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు ఉమ, శ్రీనివాసరావు, రమ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక సాధికార బస్సు యాత్ర

నందిగామలో బహిరంగ సభ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రను భారీ ఎత్తున నిర్వహించనున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు భారీ ర్యాలీగా గాంధీ సెంటర్‌కు చేరుకుని బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోపెద్ద ఎత్తున ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యంతో బస్సు యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద అగ్రవర్ణాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఆ వర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్నారని గుర్తు చేశారు. సంచలనాత్మక నిర్ణయాలతో విప్లవాత్మక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆ వర్గాలు సామాజికంగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. సమావేశంలో నేతలు కోటేరు ముత్తారెడ్డి, ఆవుల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఏర్పాట్లు

నందిగామ టౌన్: ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్ ఆధ్వర్యాన సామాజిక సాధికార బస్సు యాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇక్కడ గాంధీ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన వీధులు సామాజిక సాధికార బస్సు యాత్ర ఫ్లెక్సీలు, పార్టీ జెండాలతో దర్శనమిస్తున్నాయి. ఆ ప్రాంతం నేతలు, కార్యకర్తలతో సందడిగా మారింది.

వినికిడి యంత్రాలతో సాధారణ జీవితం

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలు అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వినికిడి యంత్రాల సహాయంతో ఆ లోపం ఉన్న వ్యక్తులు హాయిగా సాధారణ జీవితం గడపవచ్చని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. వినికిడి లోపం ఉందని కలత చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ రూ. 4.42 లక్షలతో సమకూర్చిన 13 జతల వినికిడి యంత్రాలను క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ మనిషి శరీరంలోని పంచేంద్రియాలలో అన్ని సమాన స్థాయిలో పనితీరు కనబరచకపోవడం జన్యుపరమైన లోపమే తప్ప శాపంగా చూడరాదన్నారు. విభిన్న ప్రతిభావంతులకు సామాజిక సేవా దృక్పథంతో మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సొసైటీ ద్వారా గతంలోనూ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతులకు కాలిపర్స్, ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు తదితరాలను ఉచితంగా అందజేశారన్నారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా సొసైటీ అధ్యక్షుడు వైఎస్‌జే మోజేష్, ఉపాధ్యక్షుడు వై.ఐజాక్, కార్యదర్శి ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పొందని వారికి మరో అవకాశం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఏదైనా కారణం చేత రేషన్ పొందని కార్డుదారుల కోసం ఇకపై ప్రతి నెలా 17వ తేదీన సరుకులు పంపిణీ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా 17న మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎండీయూ వాహనం ద్వారా సంబంధిత వార్డు, గ్రామ సచివాలయం వద్ద కార్డుదారులకు సరుకులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ఈ నెలకు సంబంధించి ఏ కారణం చేతనైనా రేషన్ తీసుకోని వారు సంబంధిత సచివాలయాల వద్ద రేషన్ పొందవచ్చన్నారు. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికీ ఉచితంగా బియ్యం, సబ్సిడీ ధరలపై చక్కెర , కందిపప్పు, గోధుమపిండి ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

రేపు షష్టి వేడుకలు

విజయవాడ కల్చరల్: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా కంచి కామకోటి పీఠ పాలిత లబ్బీపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువై వున్న వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్య దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తునట్లు దేవాలయం మేనేజర్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధనుర్మాసం నేపథ్యంలో వెంకటేశ్వరస్వామికి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా రుసుములు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

ఫార్మసీ విద్యార్థుల రక్తదానం



లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల విద్యార్థులు శనివారం రక్తదానం చేశారు. పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్మిన్ సుల్తానా విద్యార్థినీ, విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి, రక్తహీనత, రక్తదానంపై అవగాహన కల్పించారు. రక్తహీనత ఉన్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సునీత, సమన్వయకర్త సుకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సోమేపల్లి మృతి తీరని లోటు

విజయవాడకల్చరల్: ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వ్యవస్థాపకుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య మృతి రచయితల సంఘానికి తీరని లోటని కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవీ పూర్ణచందు, రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.బుద్ధప్రసాద్‌లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా రచయితల సంఘం నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొన్నారన్నారు. ఆయన మినీ కవితా ప్రచార ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రచయితల సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో కొద్ది రోజుల క్రితం ఆయనను కలిసి, సత్కరించామని ఆ ప్రకటనలో తెలిపారు.

దుర్గగుడి కేశ ఖండనశాల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన కేశ ఖండనశాల నాయీబ్రాహ్మణ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా రాలి వెంకట రమణ, గుంటుపల్లి హరికిరణ్‌లు ఎన్నికయ్యారు. దుర్గగుడి కేశఖండన భవన కార్యాలయంలో శనివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాత కార్యవర్గాన్ని రద్దు చేయడంతో పాటు నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ గౌరవ సలహాదారులుగా గుంటుపల్లి రామదాసు, ఏజీఎల్ నారాయణలను ఎన్నుకోగా, గౌరవ సలహాదారు నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా రాలి వెంకట రమణ, సెక్రటరీ గుంటుపల్లి హరికిరణ్(చిన్ని), కోశాధికారి అమలాపురపు పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడు గాడిల్లా రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవిడి రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా కె.కిశోర్, సంతోష్, అంజనేయులు, నరేష్, కె.చింతయ్య, ఆర్.రమణలను ఎన్నుకున్నారు.

రేపు నీటి సరఫరాకు అంతరాయం

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఈ నెల 18వ తేదీన అంతరాయం ఏర్పడుతుందని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భవానీపురంలోని హెడ్ వాటర్‌వర్క్స్‌లోని 8 ఎంఈడీ క్లియర్ వాటర్ సంపును శుభ్రపరుస్తున్నందున ఈ ప్రాంటును బ్రేక్‌డౌన్ చేస్తున్నామన్నారు. దీంతో సోమవారం ఉదయం 8 నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్‌నగర్ పరిధితో పాటు పశ్చిమ నియోజకవర్గంలోని కేఎల్‌రావు నగర్, మిల్క్ ప్రాజెక్ట్ ప్రాంతాల్లో కూడా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు వీఎంసీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

నగర వాసులకు ఆరోగ్యం, ఆహ్లాదమే ధ్యేయం

- నగరంలోని 14 పార్కులకు అధునాతన హంగులు
- రూ.81.75 లక్షలతో సామగ్రి ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



విజయవాడ రెవెన్యూ కాలనీలోని పార్క్‌లో వ్యాయామం చేస్తున్న ప్రజలు

పటమట(విజయవాడతూర్పు): పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఆహ్లాదానికి.. ఆనందానికి దూరమవుతున్న నగర జీవనాన్ని పరిగణలోకి తీసుకుని విజయవాడ నగరవాసులకు ఆహ్లాదాన్ని పంచటంతో పాటు ఆరోగ్యాన్ని అందించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్(ఎంఏయూడీ) శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆంధ్రప్రదేశ్ పురపాలక అభివృద్ధి ప్రాజెక్ట్(ఏపీఎండీపీ) సూచనలతో పార్కులను మరింత అభివృద్ధి చేయటానికి ప్రణాళిక రూపొందించింది. ఈ మేరకు విజయవాడ నగరపాలక సంస్థ కూడా అందుకు అనుగుణంగా నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉన్న పార్కుల్లో అవుట్‌డోర్ జిమ్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు చేయటానికి చర్యలు తీసుకుంటుంది. నగర వ్యాప్తంగా ఇప్పటికే 20 పార్కుల్లో ఇలాంటి చర్యలు తీసుకోగా మరిన్ని పార్కుల్లో ఈ విధమైన వసతులు కల్పించటానికి పలు ప్రతిపాదనలు వచ్చాయి. ఈ మేరకు నగరంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న 14 పార్కులను ఆధునీకరించి స్థానికులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మేరకు ఆయా పార్కుల్లో ఇప్పటికే ఓపెన్ ఎయిర్ జిమ్‌లను ఏర్పాటు చేయగా మరి కొన్నింటిలో అమర్చేందుకు ఇటీవల జరిగిన వీఎంసీ స్థాయీసంఘంలో ఆమోదం పొందింది.

ఆధునీకరించనున్న పార్కులివే

- * దర్శిపేట పార్క్ రూ.6.20లక్షలు
- * ఎస్‌బీఐ కాలనీ పార్క్ రూ.7 లక్షలు
- * రెవెన్యూ కాలనీ పార్క్ రూ.6.50 లక్షలు
- * కనకదుర్గానగర్ కాలనీ పార్క్ రూ.5.8 లక్షలు
- * నాగార్జున నగర్ పార్క్ రూ.4.50 లక్షలు
- * గులాబీతోట పార్క్ రూ. 5.20 లక్షలు
- * దుర్గాపురం పార్క్ రూ. 6 లక్షలు
- * ముత్తవరపు నాగరాజకుమారి పార్క్ రూ. 5.35 లక్షలు
- * చిట్టూరి విశ్వేశ్వరయ్య పార్క్ రూ.6.50 లక్షలు
- * అంబేడ్కర్ పార్క్ రూ.5.60 లక్షలు
- * ఏపీఐఐసీ కాలనీ పార్క్ రూ. 5.80 లక్షలు
- * తెలుగుతల్లి పార్క్ - 4.50 లక్షలు
- * నెల్సన్‌మండేలా పార్క్ రూ.6.20 లక్షలు
- * వెటర్నరీ కాలనీ పార్క్ రూ.6.60 లక్షలు

ఆరోగ్యాన్ని పెంపొందించేందుకే..

నగర వాసులకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని కూడా అందించే క్రమంలో నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో అభివృద్ధి చేసిన పార్కుల్లో ఓపెన్‌జిమ్, ఇతర క్రీడా పరికరాలను అమర్చుతున్నాం. నగరంలో మొత్తం ఇప్పటి వరకు 30 పార్కుల్లో ఓపెన్‌జిమ్‌కు ప్రతిపాదన రాగా తొలివిడతగా 14 పార్కుల్లో పరికరాలను అమర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే మరిన్ని పార్కుల్లో కూడా వీటిని ఏర్పాటు చేయటానికి ప్రణాళిక రూ పొందిస్తున్నాం.

–ఏఎస్ఎన్ ప్రసాద్, ఈఈ, పార్క్స్, వీఎంసీ

ప్రజలకు మంచి చేయడమే లక్ష్యం

పోలీస్ కాలనీవాసుల అభినందన సభలో దేవినేని అవినాష్

ఆటోనగర్(విజయవాడతూర్పు): ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 16వ డివిజన్ పోలీస్‌కాలనీ వాసులు శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోలీస్ కాలనీ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా పరిష్కరించారన్నారు.గత ప్రభుత్వంలో పోలీస్‌కాలనీలోని సర్వే నంబరు 22ఎ/(1బి)ని సీలింగ్‌లో పెట్టారని.. దీని వల్ల స్థలాలు విక్రయించుకోలేక ఇంటి యజమానులు నానా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ఈ సమస్యను గత కొద్ది నెలల క్రితం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు నగరపాలకసంస్థ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామన్నారు. ఇంత గొప్ప పని కేవలం ఒక వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. పోలీస్ కాలనీ సీలింగ్‌లో ఉండడంతో పిల్లలను ఉన్నత చదువులకు విదేశాలకు పంపలేక అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. సమస్య పరిష్కారానికి స్థానిక కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, మాజీ కార్పొరేటర్ బహదూర్ విశేష కృషి చేశారన్నారు. నా తండ్రి దేవినేని నెహ్రూ హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధి జరిగిందని.. మరలా ఆయన వారసునిగా ఇదే నియోజకవర్గంలో అభివృద్ధి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అవినాష్ స్థానికులకు హామీ ఇచ్చారు.

పోలీస్ కాలనీవాసుల సంబరాలు..

పోలీస్‌కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కాలనీ సమస్య పరిష్కరించడంతో అభినందన సభ నిర్వహించారు. వీరి ఆనందానికి అవధులు లేవు. బాణసంచాలు కాల్చారు. ఇంటి యజమానులకు స్థలం మీద పూర్తి హక్కులు కల్పించడం వల్ల కాలనీవాసులు అభినందన సభ ఏర్పాటు చేశారు. అనంతరం కాలనీ వాసులు దేవినేని అవినాష్‌ను ఘనంగా సన్మానించారు. వచ్చే ఎన్నికల్లో అవినాష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు కృషి చేయాలని కాలనీ వాసులు తీర్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, మాజీ కార్పొరేటర్ బహదూర్, పోలీస్ కాలనీ అధ్యక్షుడు పి.యుగంధర్‌రావు, ఉపాధ్యక్షుడు ఎ.వెంకటస్వామి, కార్యదర్శి ఎం.రామ్మోహనరావు, కోశాధికారి సీహెచ్ వెంకటేశ్వరరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.



దేవినేని అవినాష్‌ను, కార్పొరేటర్ రాధిక దంపతులను సన్మానిస్తున్న పోలీస్ కాలనీ వాసులు

ఆకట్టుకున్న సుధా సైన్స్ క్వెస్ట్



ప్రదర్శనను తిలకిస్తున్న న్యాయ నిర్ణేతలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నేటి బాలలే.. రేపటి ప్రపంచ సారథులు అని వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల మ్యాథ్స్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ బేబిరాణి అన్నారు. బాలలను విజ్ఞాన పథంలో నడిపించడంతో పాటు వారిలో ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. మహాత్మాగాంధీరోడ్డులోని సెయింట్‌జాన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో శనివారం నిర్వహించిన సుధా సైన్స్ క్వెస్ట్ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బేబిరాణి మాట్లాడుతూ.. బాల్యదశలోనే వారిలో వైజ్ఞానిక కాంతులు వికసింప చేసి, పరిశోధనా రంగం వైపు అడుగులు వేయిస్తే దేశాభివృద్ధి తారాపథంలో నడుస్తుందన్నారు. ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ ప్రదర్శనలో 500 మంది విద్యార్థులు 450కి పైగా సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ప్రదర్శనలోని ఎర్త్‌క్వేక్ అలారం, రిమోట్ ఆపరేటెడ్ టాయిలెట్ ఫర్ పేషెంగ్, సైకిల్ వాషింగ్ మెషిన్, అగ్రికల్చర్ రోబోట్, గ్లూకోజ్ మానిటర్, వంటివి ఆకట్టుకున్నాయి. ఆయా తరగతుల వారీగా పి.సుగంధకుమార్, ఎస్‌పీహెచ్ కృష్ణంరాజు, జె.పాండురంగారావు, బి.శృతి, ఎస్కే ఇస్మాయేల్ ఆలీబాషా, జి.శకుంతల, షేక్ ఖాజా ముస్వరీన్, ఉదయ్‌కుమార్, రవిశంకర్, ప్రభాకరరావులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రెసిడెంట్ టి.మోనికా సుమన్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సుమన్ త్యాగరాజ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వీఐటీ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్‌కుమార్, ప్రిన్సిపాల్ సీహెచ్ భారతి, అకడమిక్ కో ఆర్డినేటర్ బి.పావని తదితరులు పాల్గొన్నారు.

నేడు మైనార్టీ హక్కులు, బాధ్యతలపై సదస్సు

లబ్బీపేట(విజయవాడతూర్పు): మైనార్టీ రైట్స్ డేను పురస్కరించుకుని ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మైనార్టీ హక్కులు, బాధ్యతలపై ఆదివారం సదస్సు నిర్వహించనున్నట్లు మిల్లీకౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునీర్ అహ్మద్ షేక్ తెలిపారు. గవర్నర్‌పేటలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఈ సదస్సులో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి మిల్లీకౌన్సిల్ సభ్యులు, మైనార్టీ సంఘాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జాతీయ కార్యదర్శి షా ఖాద్రి ముస్తఫా రిఫాయి సదస్సులో పాల్గొని దేశంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న అంశాలపై చర్చిస్తారన్నారు. ముఖ్యంగా వక్ఫ్ చట్టం–1995ను రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఎంపీ హర్నాథ్‌సింగ్ యాదవ్ రాజ్యసభలో ప్రైవేటు బిల్లును ప్రవేశ పెట్టడం వంటి పలు అంశాలపై చర్చించనున్నట్లు మునీర్ అహ్మద్ పేర్కొన్నారు.

పటమట సీఐకి డీజీపీ మెడల్



డీజీపీ నుంచి మెడల్ తీసుకుంటున్న సీఐ కాశీవిశ్వనాథ్

పటమట(విజయవాడతూర్పు): విధి నిర్వహణలో నిద్ధతగా ఉంటూ కేసుల విచారణలో పురోగతి చూపడంతో పటమట సీఐ డి.కాశీవిశ్వనాథ్‌కు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి నుంచి మెడల్ అందుకున్నారు. డీజీపీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో డీజీపీ తనకు మెడల్‌ను బహుకరించారని పటమట సీఐ ఓ ప్రకటనలో తెలిపారు.

కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు



గాయకులను సత్కరిస్తున్న విజయబాబు, నిర్వాహకులు

విజయవాడకల్చరల్: కవులు కళాకారుల సంక్షేమానికి అధికార భాషా సంఘం కట్టుబడి ఉందని అధికార భాషా సంఘం చైర్మన్ పి.విజయబాబు అన్నారు. శ్రీ ఘంటసాల కళాసమితి, శ్రీ లలిత కళా స్రవంతి, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 101వ జయంతి వేడుకలు, సినీ సంగీత విభావరి, గాయనీ గాయకులకు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయబాబు మాట్లాడుతూ.. కళాకారులు సాంస్కృతిక వారధులని, వారి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో భాషా, సంస్కృతి, సంప్రదాయాల కృషికి కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఘంటసాల లాంటి గాయకులు అరుదుగా జన్మిస్తారన్నారు. తెలుగు వారున్నంత వరకు ఘంటసాల స్వరం సజీవంగా నిలిచి ఉంటుందని చెప్పారు. ఎక్స్‌రే సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు కొల్లూరి మాట్లాడుతూ ఘంటసాల కేవలం సంగీత, దర్శకుడు, గాయకుడు మాత్రమే కాదని స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు. ఎక్స్‌రే ప్రధాన కార్యర్శి బోడి ఆంజనేయరాజు మాట్లాడుతూ.. నగరంలో ప్రభుత్వం ఘంటసాల పేరుతో సంగీత కళాశాల నిర్వహిస్తున్నామన్నారు. బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి, ఘంటసాల కళాసమితి వ్యవస్థాపకుడు శర్మ తదితరులు పాల్గొన్నారు. గాయకులు ఘంటసాల చిత్రగీతాలను గానం చేశారు. గాయనీ గాయకులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు.

పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నగదు అందజేస్తున్న అవినాష్, భవకుమార్

పటమట(విజయవాడతూర్పు): తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేసి రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేద్దామని నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పిలుపునిచ్చారు. శనివారం పటమట 14వ డివిజన్ రామాలయం వీధిలో కాలనీ పెద్దలు, రజక సంఘం నాయకులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో అవినాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రజక సోదరులకు అండగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. నియోజకవర్గంలో దోబీఘాట్‌ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని అవినాష్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల సాంబయ్య, రజక సంఘం నాయకులు ఉకోటీ శేషగిరిరావు, పాటిబండ్ల అంజిబాబు, ఉకోటీ రమేష్, కందకట్ల శ్రీను, గుమ్మడి విజయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి గద్దె కళ్యాణ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం

14వ డివిజన్ దర్శిపేటలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవస్థానానికి సంబంధించిన కల్యాణ మండపం అభివృద్ధి పనులకు దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ దేవినేని అవినాష్ రూ.50 వేల విరాళం అందించారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన అవినాష్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఆలయ కమిటీ సభ్యులు కలిసి దేవస్థాన అభివృద్ధికి సహకరించాలని కోరారన్నారు. నాడు వారికిచ్చిన మాట ప్రకారం శనివారం ట్రస్ట్ ద్వారా నగదు అందించామని చెప్పారు. తమ ట్రస్ట్ ద్వారా విజయవాడ నగరంలో విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కార్పొరేటర్ చింతల సాంబయ్య, డివిజన్ అధ్యక్షుడు సెటికం దుర్గాప్రసాద్, దేవస్థానం కమిటీ చైర్మన్ అవుల నర్సయ్య, కమిటీ సభ్యులు శివనారాయణ, సుబ్బయ్య పాల్గొన్నారు.

మరింత విస్తృతంగా మాతా శిశు సంరక్షణ

డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని



వైద్యాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాతా శిశు సంరక్షణ సేవలు మరింత విస్తృతం చేసి పటిష్టవంతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె శనివారం వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ సేవలను వెబ్‌సైట్‌లో నమోదు, సురక్షిత ప్రసవాలు, శిశువులకు ఆరోగ్య సేవల లక్ష్యాలు సాధన వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కార్యక్రమం అమలులో భాగంగా ఈ నెల 18 నుంచి లాంఛనంగా జిల్లాలో కొత్త కార్డుల పంపిణీ, బ్రోచర్‌లు అందించడం వంటి వాటిపై అవగాహన కలిగించారు. కార్డుల పంపిణీ విషయంలో ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వార్డు, గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి ఆరోగ్యశాఖ సిబ్బంది పంపిణీలో పాల్గొనాలన్నారు. కొత్త కార్డులు అందించడంతో పాటు, ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం చేసిన విషయాలను వారికి వివరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ సుమన్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతి, డీపీయంఓ డాక్టర్ నవీన్, డాక్టర్ మాధవి, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కళాకారుల ఆత్మీయ సమావేశం



సినీ గీతాలు ఆలపిస్తున్న గాయకులు

విజయవాడకల్చరల్: తెలుగు కళావాహిని, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, శ్రీ కళాభారతి సంస్థల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళాకారుల ఆత్మీయ సమావేశం, సినీ సంగీత విభావరి కార్యక్రమాలను హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం నిర్వహించారు. తెలుగు అకాడమీ వ్యవస్థాపకుడు చిట్టిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం కళాకారుల కోసం కృషి చేస్తోందన్నారు. కళాసంస్థలు కూడా కళాకారులను ఆదుకోవాలని కోరారు. శ్రీ కళాభారతి అధ్యక్షుడు శింగంశెట్టి చంద్రశేఖర్ తమ సంస్థ ద్వారా పేద కళాకారులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. గాయకుడు చిప్పాడ నాగేశ్వరరావుకు నిర్వాహకులు ఆర్థిక సహాయం అందించారు. చెట్లపల్లి మారుతీ ప్రసన్న, న్యాయవాది చీదెళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు. గాయనీ, గాయకులు డేవిడ్‌రాజు, నూకరాజు, రేణుక, శ్రీనివాసరావులు పలు తెలుగు చిత్రగీతాలను ఆలపించారు.

ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు రాష్ట్ర స్థాయి బహుమతులు



అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పలు అంశాల్లో రాష్ట్ర స్థాయి బహుమతులు లభించాయి. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ చేతుల మీదుగా ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి శనివారం బహుమతులను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యా కమిషనరేట్ ఆధ్వర్యాన అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వార్షిక బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందుకున్నారు. నాక్ ఏ గ్రేడ్, బెస్ట్ ఇన్క్యుబేషన్ సెంటర్, ఉత్తమ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు రిపోర్ట్, ఉత్తమ స్టార్టప్, ఉత్తమ వలంటీర్ విభాగాల్లో కళాశాలకు బహుమతులు లభించాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ జె.నాగేశ్వరరావు, విద్యార్థులు తేజస్విని, సుధీర్, విజయ్‌లు బహుమతులు అందుకున్నారు.

ప్రతి విద్యార్థీ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి



విజేతలతో కోచ్ వెంకటేశ్వరరావు, విజయబాబు, ప్రిన్సిపాల్ పద్మజ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రతి విద్యార్థీ క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఇండియన్ ఉమెన్ బాక్సింగ్ టీమ్ చీఫ్ కోచ్ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని నలంద విద్యానికేతన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన 26వ వార్షిక క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ఆ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని సృష్టించగలమన్నారు. క్రీడాకారుడు తనని తాను మంచి మార్గంలో తీర్చిదిద్దుకుని ఉన్నత స్థానాన్ని పొందాలని పేర్కొంటూ క్రీడా ఔత్సాహికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నలంద విద్యా సంస్థల అధిపతి ఎ.విజయబాబు విజేతల తల్లిదండ్రులకు బహుమతి ప్రదానం చేశారు. ఇంటర్ స్కూల్ పోటీల్లో విజేతలను అభినందించారు. హౌస్‌ల వారీగా విజేతలైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా మైత్రిహౌస్ ఓవరాల్ విజేతగా నిలిచింది. అనంతరం ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక భావాన్ని, బృంద స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయన్నారు. నలంద విద్యానికేతన్‌లో క్రీడలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఢిల్లీ రిపబ్లిక్ డే పేరేడ్‌కు ఎంపికైన తమ ఎన్‌సీసీ కేడెట్ ఎస్.శ్రీహర్షను అభినందించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మధురానగర్(విజయవాడసెంట్రల్): వినియోగదారులు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని ఎన్టీఆర్ జిల్లా వినియోగదారుల రక్షణ కౌన్సిల్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఓ కృష్ణమోహన్ అన్నారు. స్థానిక మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ పి.శైలజ అధ్యక్షతన కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాల తీరును వివరించారు. అలాగే వినియోగదారులను ఎన్ని రకాలుగా మోసం చేస్తారో తెలియజేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేటప్పుడు ఒకటికి రెండు సార్లు పరిశీలించుకుని కొనుగోలు చేయాలని సూచించారు. కామర్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




నాలుగో స్థానంతో ముగించిన భారత్

జూనియర్ పురుషుల హాకీ ప్రపంచకప్‌ను భారత్ నిరాశాజనంగా ముగించింది. భారీ విజయంతో టోర్నీని మొదలు పెట్టిన జట్టు చివరకు నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. కౌలాలంపూర్‌లో శనివారం ముగిసిన ఈ టోర్నమెంట్‌లో శనివారం కాంస్య పతకం కోసం జరిగిన పోరులో భారత్ 1–3 గోల్స్ తేడాతో స్పెయిన్ చేతిలో ఓటమిపాలైంది. భారత్ తరఫున 28వ నిమిషంలో పెనాల్టీని జోజో సునీల్ గోల్‌గా మలచగా...స్పెయిన్ తరఫున అల్వ రెజ్ నికోలస్ 25వ, 51వ నిమిషాల్లో, పెకామ్ పౌ 40వ నిమిషంలో ఫీల్డ్ గోల్స్ సాధించారు. ఈ టోర్నీలో జర్మనీ విజేతగా నిలిచింది. ఫైనల్లో జర్మనీ 2–1 స్కోరుతో ఫ్రాన్స్‌పై విజయం సాధించింది. జర్మనీ తరఫున కార్ట్స్ జాన్ (32వ ని.), హోల్డర్‌మన్ (40వ ని.) గోల్స్ చేయగా, ఫ్రాన్స్ తరఫున వెరీర్ జ్యూల్స్ (17వ ని.) గోల్ సాధించాడు.

పట్టు బిగించిన ఆస్ట్రేలియా

తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 271 ఆలౌట్


లయన్

పెర్త్: పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియా తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. మ్యాచ్ మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి ఆసీస్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (0), లబుషేన్ (2) విఫలం కాగా...ఉస్మాన్ ఖాజా (34 నాటౌట్), స్టీవ్ స్మిత్ (43 నాటౌట్) ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. వీరిద్దరు మూడో వికెట్‌కు ఇప్పటికే అభేద్యంగా 79 పరుగులు జత చేశారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఓవరాల్ ఆధిక్యం 300 పరుగులకు చేరింది. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 132/2తో ఆట కొనసాగించిన పాకిస్తాన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగులకు ఆలౌటైంది. దాంతో ఆసీస్‌కు 216 పరుగుల ఆధిక్యం లభించింది. ఇమామ్ ఉల్ హక్ (199 బంతుల్లో 62; 4 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా...చివర్లో సౌద్ షకీల్ (28), ఆగా సల్మాన్ (28 నాటౌట్) చివర్లో కొన్ని పరుగులు జత చేశారు. 3 వికెట్లు తీసిన నాథన్ లయన్ తన టెస్టు వికెట్ల సంఖ్యను 499కి చేర్చుకోగా...కమిన్స్, స్టార్క్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అయితే ఫాలో ఆన్ ఇవ్వకుండా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగింది.

‘విజయ్ హజారే’ విజేత హర్యానా

ఫైనల్లో 30 పరుగులతో రాజస్తాన్‌పై గెలుపు

రాజ్‌కోట్: దేశవాళీ వన్డే టోర్నీ ‘విజయ్‌హజారే ట్రోఫీ’లో హర్యానా మొదటిసారి చాంపియన్‌గా నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో హర్యానా 30 పరుగుల తేడాతో రాజస్తాన్‌ను ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన హర్యానా 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది. అంకిత్ కుమార్ (91 బంతుల్లో 88; 12 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ అశోక్ మేనరియా (96 బంతుల్లో 70; 8 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేయగా...అనికేత్ చౌదరి 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం రాజస్తాన్ 48 ఓవర్లలో 257 పరుగులకు ఆలౌటైంది. అభిజిత్ తోమర్ (129 బంతుల్లో 106; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) సెంచరీతో పాటు కునాల్ రాథోడ్ (65 బంతుల్లో 79; 4 ఫోర్లు, 5 సిక్స్‌లు) రాణించినా రాజస్తాన్‌కు ఓటమి తప్పలేదు.



భారత మహిళల మరో చరిత్ర

- టెస్టు క్రికెట్‌లో అతి పెద్ద విజయం
- 347 పరుగులతో ఇంగ్లండ్ చిత్తు
- రెండో ఇన్నింగ్స్‌లో 131కే ఆలౌట్

ముంబై: మహిళల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత జట్టు కొత్త రికార్డును నమోదు చేసింది. పరుగులపరంగా అతి పెద్ద విజయాన్ని నమోదు చేసి సొంత గడ్డపై సత్తా చాటింది. ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో భారత్ 347 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. భారత బౌలింగ్ ధాటికి మూడు రోజుల్లోపే ఈ మ్యాచ్ ముగియడం విశేషం . తొలి ఇన్నింగ్స్‌లో 35.3 ఓవర్లు ఆడిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో మరీ పేలవంగా 27.3 ఓవర్లకే కుప్పకూలింది. 479 పరుగుల విజయలక్ష్యంతో శనివారం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 131 పరుగులకే ఆలౌటైంది. హీతర్ నైట్ (21)దే అత్యధిక స్కోరు కావడం ఆ జట్టు పరిస్థితిని చూపిస్తోంది. మిగిలిన బ్యాటర్లలో ఎవరూ కూడా భారత బౌలర్లను కనీసం ప్రతిఘటించలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లుతో చెలరేగిన ఆఫ్‌స్పిన్నర్ దీప్తి శర్మ రెండో ఇన్నింగ్స్‌లోనూ (4/32) ప్రత్యర్థిని పడగొట్టడంలో కీలక పాత్ర పోషించింది. పేసర్ పూజ వస్త్రకర్ ఆరంభంలో 3 కీలక వికెట్లు పడగొట్టగా, లెఫ్టార్మ్ స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్‌కు 2 వికెట్లు దక్కాయి. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 186/6 వద్దనే భారత్ తమ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 292 పరుగుల ఆధిక్యం సాధించిన జట్టు ఇంగ్లండ్ ముందు 479 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. మ్యాచ్‌లో మొత్తం 39 పరుగులిచ్చి 9 వికెట్లు పడగొట్టడంతో పాటు 87 పరుగులు సాధించిన దీప్తి శర్మ ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’గా నిలిచింది. సొంతగడ్డపై భారత మహిళల జట్టు ఇంగ్లండ్‌ను ఓడించడం ఇదే మొదటిసారి (ఆరు టెస్టుల్లో) కావడం విశేషం. తాజా విజయం భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. గురువారంనుంచి వాంఖెడే స్టేడియంలో ఆస్ట్రేలియాతో ఏకైక టెస్టులో తలపడనున్న నేపథ్యంలో తాజా గెలుపు మరింత ప్రేరణ అందించడం ఖాయం. మరో వైపు ఇంగ్లండ్‌తో టెస్టులోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టి అర్ధ సెంచరీ సాధించిన శుభ సతీశ్ ఆసీస్‌తో మ్యాచ్‌కు దూరం కానుంది. ఎడమచేతికి ఫ్రాక్చర్ కావడంతో ఆమె కోలుకునే అవకాశాలు దాదాపుగా లేవు.

స్కోరు వివరాలు:

భారత్ తొలి ఇన్నింగ్స్: 428, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 136, భారత్ రెండో ఇన్నింగ్స్ 186/6 డిక్లేర్డ్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: డంక్లీ (సి) (సబ్) హర్లీన్ 15; బీమాంట్ (బి) రేణుక 17; నైట్ (సి) యస్తిక (బి) పూజ 21; నాట్ సివర్ (బి) పూజ 0; వైట్ (సి) రాణా (బి) దీప్తి 12; జోన్స్ (సి) షఫాలీ (బి) దీప్తి 5; ఎకెల్‌స్టోన్ (బి) రాజేశ్వరి 10; డీన్ (నాటౌట్) 20; క్రాస్ (బి) దీప్తి 16; ఫైలర్ (బి) దీప్తి 0; బెల్ (సి) జెమీమా (బి) రాజేశ్వరి 8; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (27.3 ఓవర్లలో ఆలౌట్) 131. వికెట్ల పతనం:** 1–27, 2–37, 3–37, 4–68, 5–68, 6–83, 7–83, 8–108, 9–108, 10–131. **బౌలింగ్:** రేణుకా సింగ్ 6–1–30–1, స్నేహ్ రాణా 4–0–19–0, పూజ వస్త్రకర్ 4–1–23–3, దీప్తి శర్మ 8–2–32–4, రాజేశ్వరి 5.3–1–20–2.

347 మహిళల టెస్టుల్లో పరుగులపరంగా అతి పెద్ద విజయం. గతంలో శ్రీలంక (309 పరుగులు) పేరిట ఉన్న రికార్డును భారత్ సవరించింది. ఈ రెండూ మినహా ఇతర టెస్టు విజయాలన్నీ 200 పరుగుల లోపు తేడాతోనే వచ్చాయి.

3 ఇంగ్లండ్‌పై భారత్‌కు ఇది మూడో విజయం. 15 టెస్టుల్లో భారత్ 1 మ్యాచ్ ఓడగా 11 ‘డ్రా’గా ముగిశాయి. మిగిలిన రెండు సార్లు ఇంగ్లండ్‌లోనే భారత్ గెలిచింది.

27.3 రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆడిన ఓవర్లు. ఆలౌట్ అయిన సమయంలో ఏ జట్టుకైనా ఇదే అతి చిన్న ఇన్నింగ్స్.

షమీ అవుట్... చహర్ స్థానంలో ఆకాశ్‌దీప్

ముంబై: భారత స్టార్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీ దక్షిణాఫ్రికాతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు దూరమయ్యాడు. కాలి మడమ గాయంతో బాధపడుతున్న షమీ పూర్తిగా కోలుకోలేదు. అతడిని జట్టులోకి ఎంపిక చేసినా... ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే బరిలోకి దిగుతాడని బీసీసీఐ ముందే ప్రకటించింది. అతడిని పరీక్షించిన వైద్య బృందం ఫిట్‌గా లేడని తేల్చడంతో షమీ టెస్టు సిరీస్‌నుంచి తప్పుకోక తప్పలేదు. అతని స్థానంలో బోర్డు ఎవరినీ ఎంపిక చేయలేదు. వన్డే టీమ్‌లో ఉన్న పేస్ బౌలర్ దీపక్ చహర్ వ్యక్తిగత కారణాలతో సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో బెంగాల్ పేసర్ ఆకాశ్‌దీప్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. ఆకాశ్ 28 దేశవాళీ వన్డేల్లో 24.50 సగటుతో 42 వికెట్లు పడగొట్టాడు. మరో వైపు శ్రేయస్ అయ్యర్ తొలి వన్డే మాత్రమే ఆడి టెస్టు సిరీస్‌కు సన్నద్ధమయ్యేందుకు జట్టుతో కలుస్తాడు.


ఆకాశ్

వన్డే సమరానికి సై

- నేడు భారత్, దక్షిణాఫ్రికా మొదటి మ్యాచ్
- ప్రపంచకప్ తర్వాత టీమిండియా తొలి పోరు
- మ.గం.1.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం


మార్క్‌రమ్


రాహుల్

జొహన్నెస్‌బర్గ్: సొంతగడ్డపై వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో అనూహ్యంగా పరాజయంపాలైన దాదాపు నెల రోజుల తర్వాత భారత జట్టు మరో వన్డే పోరుతో బరిలోకి దిగుతోంది. అయితే ఆ టోర్నీలో ఆడిన వారిలో పలువురు కీలక ఆటగాళ్లు లేకుండానే రాహుల్ నాయకత్వంలో యువ క్రికెటర్లతో కూడిన టీమిండియా సిద్ధమైంది. మరో వైపు వరల్డ్ కప్ సెమీఫైనల్లో ఓటమి తర్వాత దక్షిణాఫ్రికాకు కూడా ఇదే తొలి మ్యాచ్. సఫారీ టీమ్ కూడా స్వదేశంలో పలువురు కొత్త ఆటగాళ్లకు అవకాశం కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య ఆదివారం వాండరర్స్ మైదానంలో తొలి వన్డే జరగనుంది. ‘బ్రెస్ట్ క్యాన్సర్’ అవగాహన కార్యక్రమంలో భాగంగా మైదానం మొత్తం గులాబీమయం కానుంది. దక్షిణాఫ్రికా ఆటగాళ్లు గులాబీ రంగు జెర్సీలతోనే బరిలోకి దిగుతారు.

ఎవరెవరికి చాన్స్!

వన్డే సిరీస్ కోసం భారత జట్టులోకి ఎంపిక చేసిన ఆటగాళ్ల బృందంలో 9 మందికి 10కంటే తక్కువ వన్డేలు ఆడిన అనుభవం ఉంది. దేశవాళీ వన్డేల్లో ప్రదర్శనతో పాటు టి20 టీమ్‌లో సభ్యులుగా సత్తా చాటిన కుర్రాళ్లకు ఇక్కడా అవకాశం దక్కనుంది. రుతురాజ్, తిలక్, రింకూ సింగ్‌లాంటి బ్యాటర్లు దీనిని ఉపయోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. మిడిలార్డర్‌లో సంజు సామ్సన్‌కు మ్యాచ్ దక్కుతుందా అనేది ఆసక్తికరం. వన్డేల కోసమే ఎంపిక చేసిన తమిళనాడు ఓపెనర్ సాయి సుదర్శన్‌కు కూడా టీమ్ మేనేజ్‌మెంట్ పరీక్షించవచ్చు. కెప్టెన్‌గా గతంలోనూ మంచి అనుభవం ఉన్న కేఎల్ రాహుల్ ఈసారి కూడా యువ ఆటగాళ్లతో జట్టును ఎలా నడిపిస్తాడనేది చూడాలి. షమీ, బుమ్రా, సిరాజ్‌లు అందుబాటులో లేరు. దాంతో ముకేశ్, అర్ష్‌దీప్, అవేశ్‌లపైనే భారం ఉంది. అయితే స్పిన్‌లో మాత్రం పరిస్థితి మెరుగ్గా ఉంది. ఫామ్‌లో ఉన్న కుల్దీప్‌తో పాటు అక్షర్, పునరాగమనంలో సత్తా చాటాలని పట్టుదలగా ఉన్న చహల్‌లను ఎదుర్కోవడం సఫారీలకు అంత సులభం కాదు.

బ్యాటింగ్‌పైనే భారం...

దక్షిణాఫ్రికా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దూకుడైన ఆటగాళ్లలో మిల్లర్, క్లాసెన్, కెప్టెన్ మార్క్‌రమ్‌లకు పేరుంది. భారత్‌తో టి20 సిరీస్‌లో ఈ ముగ్గురినుంచి చెప్పుకోదగ్గ మెరుపులు రాలేదు. వన్డేల్లోనైనా తమ స్థాయికి తగినట్లుగా ఆడితే సఫారీ జట్టు పైచేయి సాధించగలదు. ఓపెనర్‌గా రీజా హెన్‌డ్రిక్స్‌కు ఇకపై పూర్తి స్థాయిలో అవకాశాలు రానున్నాయి. వాటిని అతను ఎంత సమర్థంగా ఉపయోగించుకుంటాడనేది చూడాలి. బ్యాటింగ్‌లో భారీ స్కోరు సాధించడంపైనే జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. ఎందుకంటే ఆ జట్టు బౌలింగ్ దళంలో పూర్తిగా అనుభవరాహిత్యం కనిపిస్తోంది. విలియమ్స్, బర్జర్, ముల్డర్ లు టీమిండియాకు కట్టడి చేయగలరా అనేది సందేహమే.

జట్ల వివరాలు (అంచనా)

భారత్: రాహుల్ (కెప్టెన్), రుతురాజ్, సుదర్శన్, తిలక్, శ్రేయస్, రింకూ/సామ్సన్, అక్షర్, అర్ష్‌దీప్, అవేశ్, కుల్దీప్, ముకేశ్.

దక్షిణాఫ్రికా: మార్క్‌రమ్ (కెప్టెన్), హెన్‌డ్రిక్స్, డి జోర్జి, వాన్‌డర్ డసెన్, క్లాసెన్, మిల్లర్, ఫెలుక్వాయో, ముల్డర్, బర్జర్, మహరాజ్/ షమ్సీ, విలియమ్స్

పిచ్, వాతావరణం

బ్యాటింగ్‌కు బాగా అనుకూల మైదానం. భారీ స్కోర్లు ఖాయం. గత నాలుగు వన్డేల్లో మూడు సార్లు తొలి ఇన్నింగ్స్‌లో 300కు పైగా స్కోర్లు నమోదయ్యాయి. వర్షసూచన లేదు.

జిల్లా వార్తలు

సైబర్ వల..యువత విలవిల

- పల్నాడు జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు
- లింక్స్ పంపి ఖాతాలు ఖాళీ
- ఆన్‌లైన్ సంపాదన పేరుతో లూటీ
- అవగాహన ఉన్నా మోసపోతున్న యువత
- వెంటనే ఫిర్యాదు చేస్తే నగదు జప్తుకు అవకాశం
- అపరిచిత వ్యక్తులు, సందేశాలతో జాగ్రత్తగా ఉండాలన్న ఎస్పీ రవిశంకర్ రెడ్డి



సాక్షి, నరసరావుపేట: నరసరావుపేట పట్టణానికి చెందిన ఓ యువతి భర్తతో విడిపోయిన తర్వాత బతుకుదెరువు కోసం ఏదైనా ఉద్యోగం కోసం ఎదురు చూస్తోంది. ఇంతలో తన మొబైల్‌కు వర్క్ ఫ్రం హోం ద్వారా పార్ట్‌టైం వర్క్ చేస్తూ ఇంటి వద్దే సంపాదించుకోవచ్చని మెసేజ్ వచ్చింది. టెలిగ్రాం లింక్ పంపి దాని ద్వారా కనెక్ట్ అవ్వాలని సూచించారు. తర్వాత గూగుల్ మ్యాప్ ఓపెన్ చేసి హోటళ్లకు ర్యాంకింగ్ ఇవ్వాలని, వీడియోస్ చూసి లైక్ చేసి ఆ స్క్రీన్ షాట్‌ను గ్రూప్‌లో షేర్ చేయాలని చెప్పారు. అలా చేస్తే టాస్క్‌కి కమీషన్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. ఇలా వచ్చిన కమీషన్ రూ.10 వేలను విత్ డ్రా చేసుకునే అవకాశం లేకుండా చేశారు. ఆ యువతి వారితో టెలిగ్రామ్‌లో అడగగా.. నీ అమౌంట్ డిపాజిట్ చేయాలంటే యూపీఐ ద్వారా కొంతమేర డిపాజిట్ చేసి అన్‌లాక్ అయ్యాక విత్‌డ్రా చేసుకోమన్నారు. వారి మాటలు నమ్మి విడతల వారీగా సుమారు రూ.2 లక్షలు డిపాజిట్ చేయించుకొని సైబర్ నేరగాళ్లు ఆ యువతిని మోసం చేశారు. మోసపోయానని తెలుసుకున్న యువతి నరసరావుపేట వన్‌టౌన్ పోలీసులను సంప్రదించి కేసు నమోదు చేయించారు. అయితే ఆ యువతి వారం రోజుల తర్వాత ఫిర్యాదు ఇవ్వడానికి రావడంతో కేసు నమోదు చేసి ఆ సైబర్ నేరగాడి బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేయడానికి చూస్తే అకౌంట్ ఖాళీ అయ్యింది. మోసపోయామని తెలిసిన వెంటనే సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేసి ఉంటే నగదు వెనక్కి వచ్చే అవకాశం ఉండేది. ఇలా చాలా మంది సైబర్ నేరగాళ్ల బారినపడిన తర్వాత ఏమి చేయాలో తెలియక ఇబ్బందిపడుతున్నారు.

సైబర్ నేరగాళ్లు ఏదో రూపంలో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఫోన్లకు వచ్చే సందేశా(మెసేజ్)లకు కొందరు మోసపోతున్నారు. బ్యాంక్ అధికారులమంటూ వ్యక్తుల ఖాతాల్లోని నగదును మాయం చేస్తున్నారు. మరికొందరు ఉద్యోగాలు, కానుకల పేరిట ఆశచూపి వంచిస్తున్నారు. పరువుపోతుందని కొందరు, ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక కొందరు మిన్నకుండిపోతున్నారు.

పోలీసులు అప్రమత్తం చేస్తున్నా...

ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. గ్రామాలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నా ఏదో రకంగా ప్రజలు మోసపోతూనే ఉన్నారు. సైబర్ నేరగాళ్లు యూపీ, రాజస్తాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్ లాంటి ప్రాంతాలకు చెందిన వారు కావడంతో కేసులు నమోదు చేసినప్పటికి వాటిని ఛేదించడంలో సవాల్‌గా మారుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండటమే సైబర్ నేరాల నివారణకు మార్గమని చెబుతున్నారు.

సకాలంలో ఫిర్యాదు చేస్తేనే...

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు సకాలంలో ఫిర్యాదు చేస్తేనే సొమ్ము రికవరీకి అవకాశం ఉంటుంది. సైబర్ నేరాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సైబర్‌సెల్ నుంచి సమాచారం అందుతుంది. విచారణ తర్వాత పోలీసులు కేసు నమోదు చేస్తారు. సైబర్ నేరగాడి బ్యాంక్ ఖాతాలు తెలుసుకున్న పోలీసులు ఆ ఖాతాలను ఫ్రీజ్ చేసి కోర్టు ద్వారా నగదు తిరిగి రప్పించేలా చర్యలు తీసుకుంటారు. అయితే కొంతమంది మోసపోయిన వెంటనే 1930కి కాల్ చేయాలని తెలియకపోవడం, పరువుపోతుందనో ఆలస్యంగా ఫిర్యాదు చేయడం వల్ల సైబర్ నేరగాడు తస్కరించిన నగదును ఉపసంహరిస్తే ఆ తర్వాత చేసేదేమీ ఉండదు. దీంతో ప్రాథమిక దశలోనే వందల కేసులు ఆగిపోయి, ఎఫ్ఐఆర్ దశ వరకు రావడం లేదు.

పల్నాడు జిల్లాలో మూడేళ్లుగా నమోదైన సైబర్ కేసుల వివరాలు

సంవత్సరం	నమోదైన కేసులు
2020	59
2021	27
2022 (నవంబర్ నెల వరకు)	15

ఉన్నత విద్యావంతులు సైతం...

సైబర్ నేరగాళ్లు రకరకాల మోసాలతో ప్రజలను బుట్టలో వేసుకొని డబ్బులు కొల్లగొడుతున్నారు. నిరక్షరాస్యులు మోసపోయే ఆస్కారం ఎక్కువగా ఉండగా విచిత్రంగా విద్యావంతులు సాంకేతికతపై అవగాహన ఉన్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వలకు అడ్డంగా దొరికిపోతున్నారు. ప్రధానంగా కస్టమర్ కేర్, నకిలీ ప్రకటనలు, ఉద్యోగాలు, పెట్టుబడులు పేరుతో ఎక్కువగా ప్రైవేట్ ఉద్యోగులు, యువత మోసపోతున్నారు. పల్నాడులో ఓ బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆన్‌లైన్ గేమ్ పేరిట ఏకంగా రూ.14 లక్షలకు పైగా మోసపోయి ఎస్పీ కార్యాలయం స్పందనకు వచ్చాడంటే సైబర్ నేరగాళ్ల పన్నాగాలు ఎలా ఉంటున్నాయో అర్థం చేసుకోవచ్చు.



అప్రమత్తతోనే సైబర్ నేరాల నివారణ



సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త మార్గాల్లో నగదు తస్కరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతోనే ఈ నేరాలను అరికట్టగలం. ఇప్పటికే విద్యాసంస్థలు, సచివాయాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అరికడుతున్నాం. సైబర్ మోసాలు జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. ఆలస్యం చేస్తే నగదు రికవరీ చేయడం కష్టమవుతుంది.

– వై రవిశంకర్‌రెడ్డి, పల్నాడు జిల్లా ఎస్పీ

ఎస్‌జీఎఫ్ జాతీయ బ్యాడ్మింటన్ విజేత సూర్యచరిష్మ

విజయవాడస్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్–19 జాతీయ పోటీల్లో ఆంధ్రా క్రీడాకారిణి టి.సూర్యచరిష్మ సత్తా చాటింది. ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ పడమటలోని సీహెచ్ఆర్‌కే ఇండోర్ స్టేడియంలో ఈ నెల 12న ప్రారంభమైన ఈ జాతీయ పోటీలు శనివారం ముగిశాయి. తొలి మూడురోజులు టీం చాంపియన్‌షిప్ బాలబాలికల పోటీలు జరిగిన విషయం తెలిసిందే. శనివారం బాలబాలికల సింగిల్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. బాలికల సింగిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించిన సూర్యచరిష్మ తొలి రౌండ్ నుంచే నిలకడైన ఆటతీరు కనబరిచింది. ఫైనల్స్‌లో 2–0 తేడాతో మహారాష్ట్ర క్రీడాకారిణి ఆర్యకర్గోస్ఖర్‌ను ఓడించి విజేతగా నిలిచింది. రన్నర్ ట్రోఫీని ఆర్యకర్గోస్ఖర్ అందుకుంది. మూడో స్థానంలో రిజుల్ (చండీగర్), నాల్గో స్థానంలో మోనిక (కర్నాటక), ఐదో స్థానంలో సమృద్ధి భరద్వాజ్ (పంజాబ్), ఆరో స్థానం వినయ్‌దాస్ (కేరళ), ఏడవ స్థానంలో లిజా థాంక్ (పంజాబ్), ఎనిమిదవ స్థానంలో మాన్య రల్హన్ (పంజాబ్) నిలిచారు. బాలుర సింగిల్స్‌లో సువిర్ ప్రధాన్ (మహారాష్ట్ర) విజేతగా నిలవగా, రన్నర్ ట్రోఫీని అకుల్‌మాలిక్ (చండీగర్) అందుకున్నారు. మూడో స్థానంలో ఆర్యన్‌త్యాగి (రాజస్థాన్), నాల్గో స్థానంలో షికర్ రల్లన్(పంజాబ్), ఐదో స్థానంలో రాహుల్ ద్రావిడ్ (ఆంధ్రప్రదేశ్), ఆరో స్థానంలో మంత్ర సొనిజ (మధ్యప్రదేశ్), ఏడవ స్థానంలో ర్యాన్ రంజన్(ఢిల్లీ), ఎనిమిదో స్థానంలో కోమల్ (ఆంధ్రప్రదేశ్) క్రీడాకారులు నిలిచారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్‌కుమార్, టోర్నీ జాతీయ ఆర్గనైజర్ రాజురాణా, ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తిరాజు, సిద్ధార్థ కాలేజ్ ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటేశ్వరరావు విజేతలకు ట్రోఫీలు అందజేశారు.



బాలికల విభాగంలో సత్తా చాటిన సూర్య చరిష్మ

ముగిసిన వీరారాధన

పల్నాటి వీరులకు ఘనంగా వీడ్కోలు పలికిన ప్రజలు

కారెంపూడి: పల్నాటి రణక్షేత్రం కారెంపూడి (కార్యమపూడి)లో పల్నాటి వీరారాధన ఉత్సవాలు రాత్రితో ముగిశాయి. శనివారం జరిగిన కళ్లిపాడు ఘట్టంతో ఐదు రోజుల వీరారాధన ఉత్సవాలు ముగిశాయి. నాగులేరు గంగధారి మడుగు ఒడ్డున ఉదయం పల్నాటివీరుల ఆయుధాలకు వీరాచారవంతులు పూజ కట్టుకున్నారు. ఆయుధాలను అలంకరించుకున్నారు. తర్వాత పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవతో చెన్నకేశవస్వామి చెంతకు తరలివెళ్లారు. ఆయుధాలతో వీరాచారవంతులు చెన్నకేశవునికి మొక్కిన అనంతరం అర్చకుడు సత్యనారాయణాచార్యులు ఇచ్చిన తీర్థం తీసుకున్నారు. అక్కడ నుంచి అంకాలమ్మ తల్లి ఆలయానికి వెళ్లి అక్కడ కూడా శిరస్సు వంచి ఆయుధాలతో అమ్మవారిని మొక్కారు.

ఉద్విగ్నంగా లంకన్న ఒరుగు ఘట్టం

ఆలయం నుంచి ప్రధాన వీధిలోకి వచ్చాక నాగమ్మ వేషం ధరించిన శేషు అనే ఆచారవంతుడు వారికి తారసపడడం అక్కడ నుంచి నాగమ్మ వేషంలో ఉన్న ఆచారవంతుని తరుముకుంటూ పల్నాటి వీరాచారవంతులు వీరుల గుడి ఆవరణలో ఈశాన్య దిక్కున కళ్లి తోరణం వద్ద ఉన్న లంకన్న ఒరుగు వద్దకు పరుగులతో చేరుకున్నారు. బ్రహ్మనాయుడు పాత్రలో ఉన్న పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ నిర్జీవంగా పడి ఉన్న లంకన్నను లేపి అతనికి శంఖుతీర్థం ఇచ్చి ప్రాణ ప్రతిష్ఠ చేసిన సన్నివేశం ఆవిష్కృతమైంది. లంకన్నగా ఇక్కుర్తికి చెందిన ఆవుల బాలచంద్ర శనివారం ప్రారంభ ఘడియల నుంచి శవంలాగా ఉండేలా అక్కడ ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం పల్నాటి వీరాచారవంతులు పీఠాధిపతితో విషాదవదనాలతో పరుగున తరలివచ్చి లంకన్నను లేపే ఘట్టం ఉద్విగ్నంగా కొనసాగింది. తర్వాత లంకన్నను నాగులేరు గంగధారి మడుగు పడమర వైపునకు తీసుకెళ్లారు. అక్కడ లంకన్నతో స్నానం చేయించి అనంతరం వీరుల గుడికి చేరుకుని ఆయనతో కత్తి సేవ చేయించారు.


చెన్నకేశవుని చెంత పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవతో వీరాచారవంతులు


కళ్లికొరిగిన వీరుల ఆయుధాలు

అనంతరం మధ్యాహ్నం వీరుల ఆయుధాలకు నాగులేరు గంగధారి మడుగు ఒడ్డునే అలంకారాలు తీసివేశారు. ఆయుధాలను నాగులేరులో శుభ్రం చేసి వీరాచారవంతులు కూడా స్నానాలు చేశారు. చీకటి పడిన తర్వాత అక్కడ నుంచి అలంకారాలు లేని ఆయుధాలతో రణక్షేత్ర వీధుల్లో గోవింద నామ స్మరణతో పరుగులతో కలియతిరిగారు. ఆ సమయంలో చాలా మంది ప్రజలు రోడ్లపై పడుకున్నారు. వీరాచారవంతులు తమ ఆయుధాలతో వారిని దాటుకుంటూ వెళ్లారు. అలా వారంతా వీరుల గుడికి తూర్పున ఉన్న కళ్లిపోతు రాజు మండపం వద్ద ఏర్పాటు చేసిన కళ్లిమండెపై వీరుల ఆయుధాలను వాల్చారు. అప్పటికే వీరాచారవంతుల కుటుంబ సభ్యులు అన్ని సర్దుకుని ఆ ప్రాంతానికి చేరారు. వారు మళ్లీ రణక్షేత్ర పొలిమేరలోకి రాకుండా వారి స్వగ్రామాలకు పయనమయ్యారు. అనంతరం వేలాదిగా ప్రజలు తరలివచ్చి కళ్లి మండలు తీసుకుని పొలిపొలి అంటూ కేకలు పెడుతూ ఇళ్లకు చేరారు. ఐదు రోజులపాటు రణక్షేత్రంలో జరిగిన పల్నాటి వీరారాధన ఉత్సవాలు ముగిశాయి. పల్నాటి వీరాచారవంతులకు వారి ఆయుధాలకు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.

పట్టుదలతో పరీక్షలకు సిద్ధం కావాలి

రిజిస్ట్రేషన్స్, స్టాంపుల శాఖ కమిషనర్ రామకృష్ణ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పట్టుదల, ఆత్మ విశ్వాసంతోపాటు సాధించాలనే తపనతో అభ్యర్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖ కమిషనర్ వి. రామకృష్ణ అన్నారు. హరప్పన్ సివిల్ సొసైటీ సహకారంతో పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం చారిటబుల్ ట్రస్ట్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1 శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు శనివారం పుస్తకాల బహూకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు పట్టుదలతో విజయం సాధించాలనే తపనతో చదవాలని సూచించారు . తన జీవిత అనుభవాలను పంచుకున్నారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పుస్తకాలతో పాటు ప్రస్తుత వార్త పత్రికల్లోని ఎడిటోరియల్ తప్పక చదవాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టరు డి.శ్రీనివాసన్ మాట్లాడుతూ స్టడీ సర్కిల్స్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులందరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక కళా సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ఉండాలన్నారు. కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, బిళ్లా సంజీవయ్య, కంచర్ల అంబేడ్కర్, సిద్ధార్థ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మన్నం రాజారావు , జి. నటరాజు, కండెల్లి సురేంద్ర, లంకపల్లి రజినీష్ బాబు, నాగరాజు, నారాయణరెడ్డి , అంకమ్మరాజు, మాన్వషిణి తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు బహూకరిస్తున్న రామకృష్ణ

ప్రోత్సాహకానికి దరఖాస్తు చేసుకోండి : కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకానికి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 19వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ప్రభుత్వం రూ. లక్ష ప్రోత్సాహం అందిస్తుందన్నారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులు జ్ఞానభూమి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

క్లుప్తంగా...

ముగిసిన పల్నాటి వీరారాధనోత్సవాలు



శంకుతీర్థం ఇస్తున్న పీఠాధిపతి తరుణ్‌చెన్నకేశవ

కారెంపూడి: పల్నాటి రణక్షేత్రం కారెంపూడిలో ఐదు రోజులుగా జరుగుతున్న పల్నాటి వీరారాధన ఉత్సవాలు శనివారం రాత్రితో ముగిశాయి. ఉదయం నాగులేరు గంగధారి ఒడ్డున వీరుల ఆయుధాలకు పూజ చేసి నడుముకు కట్టుకుని పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవతో కలిసి చెన్నకేశవస్వామి, అంకాలమ్మ తల్లి సన్నిధికి తరలివెళ్లి తీర్థం తీసుకున్నారు. అక్కడ నుంచి నాయకురాలు వేషంలో ఉన్న ఆచారవంతుడిని తరుముకుంటూ పరుగులు పెడుతూ వీరుల గుడి ఆవరణలో కళ్లితోరణం వద్ద ఉన్న లంకన్న ఒరుగుకు చేరారు. అక్కడ మృతి చెందిన వ్యక్తిలా పడి ఉన్న వీరాచారవంతుడు (ఆవుల బాలచంద్ర)కు పీఠాధిపతి శంకుతీర్థం ఇచ్చి పైకి లేపే సన్నివేశం జరిగింది. సాయంత్రం నాగులేరు గంగధారి మడుగు వద్ద వీరుల అలంకారాలను వీరాచారవంతులు తొలగించారు. పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ ఇచ్చిన శంకుతీర్థం స్వీకరించి కళ్లిపోతురాజు మండపం వద్ద ఏర్పాటు చేసిన కళ్లి మండెపై వీరుల ఆయుధాలను వాల్చి ఐదు రోజుల వీరారాధన ఉత్సవాలకు వీరాచారవంతులు ముగింపు పలికారు. అనంతరం స్వస్థలాలకు తరలివెళ్లారు. క్రీ.శ. 1182 ప్రాంతంలో జరిగిన పల్నాటి యుద్ధంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ పల్నాటి వీరుల ఆయుధాలతో ఏటా యుద్ధం జరిగిన వారిని స్మరించుకుంటూ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

వ్యాపారవేత్తకు వలపు వల

- గదిలోకి చొరబడి డబ్బు కోసం గొడవ
- దంపతులు, మరో ఇద్దరి అరెస్టు



బాధితుడు అతావుల్లా (కళ్లజోడు వ్యక్తి), పక్కన నిందితులు

బనశంకరి: వ్యాపారవేత్తను హనీట్రాప్ చేసి నగదు గుంజాలనుకున్న కేసులో దంపతులు, మరో ఇద్దరిని శనివారం బెంగళూరు నగర సీసీబీ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే... ఖలీమ్, సబా దంపతులు, ఓబెద్ రకీమ్, అతీక్‌లతో కలిసి అతావుల్లా అనే వ్యాపారవేత్తకు వల విసిరారు. పథకం ప్రకారం అతావుల్లాను కలిసిన ఖలీమ్ తన భార్యను వితంతువుగా పరిచయం చేసి ఆమెను చూసుకోవాలని కోరాడు. ఈ క్రమంలోనే అతావుల్లాకు సబా దగ్గరైంది. ఇటీవల రాజరాజేశ్వరి నగరలో హోటల్‌లో రూమ్ బుక్ చేయాలని సబా అతావుల్లాను కోరింది. దీనికి అంగీకరించిన అతావుల్లా ఆమెను తీసుకుని హోటల్ రూమ్‌కు వెళ్లాడు. కొంతసేపటికి ఖలీమ్, రకీబ్, అతీక్ వారి రూంలోకి చొరబడ్డారు. అతావుల్లాను బెదిరించి భారీగా డబ్బు ఇవ్వాలని, లేకపోతే ఈ విషయం కుటుంబ సభ్యులకు చెబుతామని బెదిరించారు. భయపడిన అతావుల్లా చివరకు రూ.6 లక్షలు ఇస్తానని ఒప్పుకున్నాడు. ఇంతలో సమాచారం అందుకున్న సీసీబీ పోలీసులు దాడిచేసి ఈ ముఠాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రాజరాజేశ్వరినగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బోద కాలుకు ఆధునిక శస్త్ర చికిత్సలు


సర్జన్స్ జాతీయ సదస్సులో డాక్టర్ సుమితా శంకర్ ప్రజెంటేషన్




అధునాతన శస్త్ర చికిత్సలపై విశ్లేషిస్తున్న ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుమితాశంకర్

లబ్బీపేట(విజయవాడ తూర్పు): ఎలిఫెంటియాసిస్ (ఫైలేరియాసిస్)తో బాధపడుతున్న రోగికి అధునాతన పద్ధతుల్లో శస్త్ర చికిత్స ద్వారా వ్యాధిని నయం చేసిన విధానంపై డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో పరిశోధనా విభాగం డైరెక్టర్, ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుమితా శంకర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విశాఖపట్నంలో మూడు రోజుల పాటు జరిగిన సర్జన్స్ 83వ జాతీయ సదస్సులో ఐదు వేల మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అధునాతన శస్త్ర చికిత్సలతో ఏనుగు కాళ్లలాంటి కాళ్లు ఉన్న రోగులకు ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా వ్యక్తిగత భాగాల్లో క్యాన్సర్ చికిత్స కోసం ఇరువైపులా ఇంగువినల్ బ్లాక్ డిసెక్షన్ చేయించుకున్న వ్యక్తులు, స్క్రోటల్ లింఫోడెమా సమస్యలను సరళీకృతం చేసిన సందర్భాలను ఆమె సదస్సులో విశ్లేషించారు. నెగెటివ్ ప్రెజర్ కంప్రెసివ్ థెరపీ (ఎన్‌పీసీటీ), లింఫో లిపోసక్షన్‌లో తగ్గించడం ద్వారా శస్త్ర చికిత్స భద్రతను మెరుగుపరుస్తుందని నిరూపించినట్టు ఆమె తెలిపారు. ఈ విధానాలను ఆరోగ్యశ్రీలో చేర్చినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి శస్త్ర చికిత్సలను చేయాలంటే ప్రైవేటు ఆస్పత్రుల్లో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఖర్చు అవుతుందని పేర్కొన్నారు.

గోబర్.. గాభరా!



- భూగోళాన్ని వేడెక్కిస్తున్న మీథేన్, నైట్రస్ ఆక్సైడ్
- పశువుల జీర్ణ ప్రక్రియలో భారీగా గ్యాస్ విడుదల
- కార్బన్‌డయాక్సైడ్ కంటే అధికంగా ప్రభావం
- వాతావరణంలో పెను మార్పులకు కారణం
- ఎంత ఆలస్యంగా జీర్ణం అయితే అంత ఇబ్బందే
- రసాయన చర్యలతో మీథేన్ ఉత్పత్తిని పెంచుతున్న బ్యాక్టీరియా



ఇప్పుడంటే ప్రతి ఇంట్లోనూ గ్యాస్ స్టవ్‌లొచ్చాయిగానీ కొన్నాళ్లు 'గోబర్ గ్యాస్' (పశువుల పేడతో తయారైంది) కూడా ఓ వెలుగు వెలిగింది! గ్రామాల్లో పశు సంపద అధికంగా ఉండే ఇళ్లలో వీటిని బాగానే ఆదరించారు. చిన్నపాటి బావి లాంటి గుండ్రటి ఇనుప డ్రమ్ముల్లో నిల్వ చేసిన పేడ కరగడం ద్వారా నెమ్మదిగా మీథేన్ విడుదలవుతుంది. దీన్ని పైపు ద్వారా తరలించి వంటకు వినియోగించడం తెలిసిందే. అంత చాకిరీ చేసే ఓపిక లేకపోవడంతో కాల క్రమంలో గోబర్ గ్యాస్ కనుమరుగైంది. అలా వంటకు ఉపయోగపడ్డ మీథేన్ ఇప్పుడు వాతావరణంలో మంటకు కూడా కారణమవుతోంది!!

– పల్లా రవికిరణ్, ఏపీ సెంట్రల్ డెస్క్

వాహనాల పొగ, ఏసీలు, ఫ్రిడ్జ్‌ల నుంచి విడుదలయ్యే క్లోరో ఫ్లోరో కార్బన్లకు మించి పశువుల నుంచి వెలువడే గ్యాస్ భూతాపానికి దారి తీస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పశువులు ఆహారాన్ని జీర్ణం చేసుకునే క్రమంలో, వాటి వ్యర్థాల నుంచి వెలువడే మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాయువులు భూగోళాన్ని వేడెక్కిస్తున్నాయి. వాతావరణంలో ప్రతికూల మార్పులకు కారణమవుతున్నాయి. ఎంత ఆలస్యంగా జీర్ణం అయితే అంత ఎక్కువగా గ్యాస్ విడుదల అవుతుంది. కాబట్టి వాటికి తేలిగ్గా జీర్ణమయ్యే, సహజ సిద్ధమైన ఆహారాన్ని అందించాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

నైట్రస్‌ఆక్సైడ్.. నిప్పుల కొలిమి

కార్బన్‌డయాక్సైడ్ కంటే మీథేన్ గ్యాస్ 28 రెట్లు అధికంగా భూ తాపానికి కారణమవుతోంది. నిల్వ చేసిన పశువుల పేడ నుంచి అధిక మోతాదులో వెలువడే నైట్రస్ ఆక్సైడ్ బొగ్గు పులుసు వాయువు కంటే దాదాపు 265 రెట్లు అధికంగా వాతావరణం వేడెక్కటానికి దారి తీస్తోంది. పశువులు తీసుకునే ఆహారంలో చోటు చేసుకుంటున్న మార్పులు దీనికి కొంతవరకూ కారణం. ప్రస్తుతానికి ఈ సమస్యను పూర్తి స్థాయిలో అరికట్టలేకున్నా మెరుగైన యాజమాన్య పద్ధతులు, పాల దిగుబడిని పెంచుకోవడం, దాణాలో కొన్ని రకాల మందులను చేర్చడం ద్వారా కొంతవరకు నియంత్రించవచ్చు. 2070 నాటికి జీరో కర్బన ఉద్గారాల లక్ష్యంగా మన దేశం వేగంగా అడుగులు వేస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల వాడకం క్రమంగా ఊపందుకుంటోంది. సౌర విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఈ తరుణంలో గ్రీన్‌హౌస్ వాయువులను నియంత్రించడంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత నెలకొంది.

సమతుల్య ఆహారంతో..

అమెరికాలోని హోల్‌స్టీన్ ఆవులతో పోలిస్తే మన దేశంలో సంకర జాతికి చెందిన పశువులు 4.8 శాతం అధికంగా గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేస్తున్నాయి. ఇక దేశవాళీ ఆవులు 11.8 శాతం అధికంగా ఉత్పత్తి చేస్తున్నాయి. భూతాపాన్ని అరికట్టేందుకు 2030 నాటికి మీథేన్‌ఉద్గారాలను 11–30 శాతం వరకు నియంత్రించాలని, 2050 నాటికి 24–47 శాతం వరకు కట్టడి చేయాలని నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సూచించింది. 3 ఎన్వోపీ (నైట్రాక్సీ ప్రొఫెనాల్)ను పశువులకు అందించే దాణాలో కలపడం ద్వారా మీథేన్ ఉద్గారాలు 30 శాతం వరకు తగ్గుతున్నట్లు కన్సల్టేటివ్ గ్రూప్ ఆన్ ఇంటర్నేషనల్ అగ్రికల్చర్ రీసెర్చ్(సీజీఐఏఆర్) తాజా నివేదిక వెల్లడించింది. పశువుల ఆరోగ్యానికి ఇది సురక్షితమేనని సూచించింది. సంతులిత (సమతుల్య) ఆహారాన్ని ఇవ్వడం ద్వారా కూడా 15 శాతం దాకా ఉద్గారాలు తగ్గే అవకాశం ఉందని మరో సర్వే తెలిపింది.



98 శాతం మీథేన్ వీటి నుంచే

1. వ్యవసాయం
2. ఆయిల్ అండ్ గ్యాస్
3. బొగ్గు తవ్వకాలు
4. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ఘన వ్యర్థాల నిర్వహణ)
5. వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ (వ్యర్థ జలాల నిర్వహణ)

స్వల్పంగా పెరిగినా మంటలే!

- మీథేన్ ఎంత ఎక్కువగా విడుదలైతే పుడమి అంత అధికంగా వేడెక్కుతుంది.
- ఉష్ణాన్ని బంధించి ఉంచే శక్తి కారణంగా మీథేన్ శాతం స్వల్పంగా పెరిగినా వాతావరణంలో భారీ మార్పులకు దారి తీస్తుంది.
- పశువులు తీసుకునే ఆహారం మీథేన్ విడుదలను ప్రభావితం చేస్తుంది. ఎక్కువ మొత్తంలో తీసుకోవడం, నాసిరకం మేతను ఇవ్వడం మీథేన్ విడుదలను పెంచుతుంది.
- పశువుల ఆరోగ్యానికి చేటు చేయకుండా మీథేన్ విడుదలను నియంత్రించే టీకాపై న్యూజిలాండ్ పరిశోధన చేస్తోంది.
- బ్రోమోఫార్మ్ లాంటివి పశువుల శరీరంలోని బ్యాక్టీరియా మీథేన్ ఉత్పత్తి చేయటాన్ని 65 శాతం వరకు తగ్గించినట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నా దీని వాడకానికి సంబంధించి పలు సందేహాలున్నాయి. పశువుల శరీరంలోకి చేరిన శైవలాలు (ఆల్గే) వాటి పాలు, మాంసం ద్వారా మనుషుల దేహంలోకి ప్రవేశించి థైరాయిడ్ గ్రంథి పనితీరును అస్తవ్యస్థం చేసే ప్రమాదం ఉందనే వాదనలున్నాయి. అందువల్లే అన్ని రకాల ఔషధాలను శాస్త్రవేత్తలు సిఫారసు చేయడం లేదు.

సంక్లిష్ట జీర్ణ ప్రక్రియ..

పశువులు ఆహారాన్ని జీర్ణం చేసుకునే క్రమంలో మీథేన్ వాయువును ఉత్పత్తి చేస్తాయి. వాటిలో జీర్ణ ప్రక్రియ కొంత సంక్లిష్టంగా పొట్ట నాలుగు అరలుగా (రూమినెంట్స్) ఉంటుంది. పీచు పదార్థాలు త్వరగా జీర్ణం కావు. పాక్షికంగా జీర్ణమైన ఆహారాన్ని మళ్లీ నోటిలోకి తీసుకొచ్చి నెమరు వేస్తాయి. తిన్న ఆహారం కిణ్వ ప్రక్రియకు (పులవడం) గురైనప్పుడు మీథేన్ విడుదలవుతుంది. ఇది నోటి ద్వారా త్రేన్పులు రూపంలో, అపాన వాయువు రూపంలో వెలువడుతుంది. ఎంత తక్కువ సమయంలో ఆహారం జీర్ణం అయితే మీథేన్ ఉత్పత్తి అంత తగ్గిపోతుంది. బోవర్, రెడ్సీ వీడ్, అగోలిన్, ఒరిగానో లాంటి వాటిని పశువుల మేత, దాణాలో కలిపి ఇవ్వడం ద్వారా త్వరగా జీర్ణమయ్యేలా చేస్తాయి. ఎఫ్‌డీఏ ఆమోదించిన నైట్రాక్సీ ప్రొఫనాల్‌ను దాణాలో కలపడం వల్ల మీథేన్ శాతం బాగా తగ్గుతుంది. జొన్నలు, సజ్జలు తగినంత మోతాదులో అందిస్తే పీచు పదార్థాలు ఎక్కువగా ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఖనిజ లవణాల మిశ్రమాన్ని తగిన మోతాదులో ఇవ్వాలి. ఇక పశువుల ఎరువును సరైన విధంగా నిల్వ చేయనప్పుడు నైట్రస్ ఆక్సైడ్ పెద్ద మొత్తంలో విడుదలవుతుంది. యాసిడ్‌ను ఉత్పత్తి చేసే బ్యాక్టీరియాలు పేడను ఆర్గానిక్ ఆమ్లాలుగా మారుస్తాయి. మీథేన్‌ను ఉత్పత్తి చేసే బ్యాక్టీరియాలు దీన్ని మీథేన్, కార్బన్‌డయాక్సైడ్‌గా మారుస్తాయి. గ్రీన్‌హౌస్ వాయువుల్లో మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వాతావరణం వేడెక్కడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. పశువులకు సహజ సిద్ధమైన మేత, దాణా అందిస్తూ పాల దిగుబడి పెరిగేలా నాణ్యమైన జాతులను సాకాలి.



– డాక్టర్ శ్రీధర్, ప్రొఫెసర్, ఎల్పీఎం డిపార్ట్‌మెంట్ హెడ్, ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్సెస్, గన్నవరం.

10 రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం

- నేటి నుంచి తిరుప్పావై పారాయణం
- టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి వెల్లడి



ఆలయంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి శ్యాంసుందర్

తిరుమల: వైష్ణవ సంప్రదాయాలను పాటిస్తూ తిరుమలలోని శ్రీవారి క్షేత్రంలో ఈ నెల 23 నుంచి జనవరి 1 వరకు వైకుంఠ ద్వారాన్ని 10 రోజుల పాటు తెరిచి శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తామని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి శనివారం తెలిపారు. తిరుమలలో గదులు పరిమితంగా ఉన్న కారణంగా ఈ పర్వదినాల్లో రద్దీ దృష్ట్యా తిరుపతిలో గదులు పొందవచ్చన్నారు. ఈ ఏడాది కూడా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ వీఐపీలకు పరిమితంగానే బ్రేక్ దర్శనం ఇవ్వనున్నట్లు చెప్పారు. సిఫారసు లేఖలు స్వీకరించబోమని తెలిపారు. వైకుంఠ ద్వార దర్శన ఫలితం 10 రోజులపాటు ఉంటుందని చెప్పారు. తొలిరోజైన వైకుంఠ ఏకాదశి నాడే దర్శనం చేసుకోవాలనే తొందరపాటు లేకుండా 10 రోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని భక్తులకు సూచించారు. కాగా, ఈ నెల 17వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు తిరుమల శ్రీ పెద్దజీయర్ స్వామి మఠంలో ఉదయం 7–8 గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేయనున్నారు. దీన్ని ఎస్వీబీసీ ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. తిరుమల ఆస్థాన మండపంలో వేదాంత విద్వాంసులు డాక్టర్ గోవర్ధనం స్వామినాథాచార్యులు (హైదరాబాద్) నెల రోజులపాటు ఉదయం 8–9 గంటల వరకు తిరుప్పావై ప్రవచనాలు చేస్తారు. ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవకు బదులుగా తిరుప్పావై నివేదిస్తారు.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంసుందర్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయాధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం పండితులు వేద ఆశీర్వచనాలను, అధికారులు ప్రసాదాలను అందజేశారు.

ఈ-కామర్స్, ఉద్యోగాల పేరిట అత్యధిక సైబర్ మోసాలు

- సైబర్ నేరాల్లో ఈ కామర్స్ పేరుతో జరిగినవి 35 శాతం
- ఉద్యోగాల పేరుతో జరిగిన మోసాలు 28 శాతం
- ఈ ఏడాది ఇప్పటివరకు సైబర్ ముఠాలు కొల్లగొట్టింది రూ.5,574కోట్లు
- సైబర్ బాధితుల్లో పురుషులే ఎక్కువ
- బాధితుల్లో 59 శాతం మంది ఫిర్యాదు చేసేందుకు విముఖత
- 'యూ గవ్' సర్వేలో వెల్లడి



సాక్షి, అమరావతి: ఈ-కామర్స్‌లో విక్రయాలు, ఉద్యోగాలు.. దేశంలో సైబర్ నేరగాళ్లకు ప్రధాన ఆయుధాలు. సైబర్ నేరాల్లో ఈ రెండే మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. విపరీతంగా పెరుగుతున్న ఆన్‌లైన్ షాపింగ్ అభిరుచి, ఉద్యోగాల కోసం యువత ప్రయత్నాలను ఆసరా చేసుకుని సైబర్ ముఠాలు భారీగా మోసాలకు పాల్పడుతున్నాయి. ప్రధానంగా నగర, పట్టణవాసులను లక్ష్యంగా చేసుకునే ఈ ముఠాలు చెలరేగుతున్నాయని ప్రముఖ మార్కెటింగ్ రిసెర్చ్ సంస్థ 'యు గవ్' సర్వేలో వెల్లడైంది. ఆన్‌లైన్ మోసాలపై ఈ ఏడాది నవంబరులో దేశంలో 180 నగరాలు, పట్టణాల్లో ఆ సంస్థ సర్వే చేసింది. సర్వేలోని ప్రధానాంశాలు..

- దేశంలో సైబర్ ఆర్థిక నేరాలు భారీగా పెరుగుతున్నాయి. 2022లో మోసాలకంటే ఈ ఏడాది (2023లో) ఇప్పటికే ఈ మోసాలు రెట్టింపయ్యాయి. కేంద్ర హోం శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం 2023 నవంబర్‌నాటికే దేశంలో రూ.5,574 కోట్లు కొల్లగొట్టారు. 2022లో రూ.2,296కోట్లు కొల్లగొట్టారు.
- దేశంలో జరిగిన సైబర్ నేరాల్లో ఈ-కామర్స్ పేరిట జరిగినవి 35 శాతం, ఉద్యోగావకాశాల పేరిట జరిగినవి 28శాతం.
- ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు, ఈమెయిల్స్ రూపంలో సైబర్ ముఠాలు వారానికి ఓసారి అయినా ప్రయత్నిస్తున్నాయని 54 శాతం మంది చెప్పారు. రోజూ అటువంటి మోసపూరిత ఎస్ఎంఎస్‌లు, ఈమెయిల్స్ వస్తున్నట్లు 30 శాతం మంది తెలిపారు.
- సైబర్ నేరాల బారిన పడి మోసపోయామని 20 శాతం మంది చెప్పారు. స్నేహితులు, పరిచయస్తులు ఆన్‌లైన్ మోసాలతో నష్టపోయారని 47 శాతం మంది తెలిపారు.
- సైబర్ మోసగాళ్ల బాధితుల్లో మహిళలకంటే పురుషులే ఎక్కువగా ఉన్నారు. ప్రతి వంద మంది పురుషుల్లో 35 శాతం, అలాగే ప్రతి వంద మంది మహిళల్లో 24 శాతం వారు ఆన్‌లైన్ మోసానికి గురైనట్లు వెల్లడించారు.
- దేశంలో సైబర్ నేరాల బాధితుల్లో అత్యధికంగా 23 శాతం మంది ద్వితీయ శ్రేణి నగరాల ప్రజలు ఉన్నారు.
- సైబర్ మోసాల బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి మాత్రం సుముఖత చూపడం లేదు. 59 శాతం మంది వారు మోసపోయినప్పటికీ ఫిర్యాదు చేయలేదని చెప్పారు.
- పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో 48 శాతం మంది వారు కోల్పోయిన డబ్బును తిరిగి పొందారు.
- సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉంటున్న వారిలో 69 శాతం మంది వారి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించడం లేదు. 59 శాతం మంది అనుమానాస్పద ఫోన్ నంబర్లు, ఈ మెయిల్స్ బ్లాక్ చేస్తున్నారు. 57 శాతం మంది అనుమానాస్పద సాఫ్ట్‌వేర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంలేదు. 47 శాతం మంది తెలియని వారికి వస్తువుల కొనుగోలు ఇతరత్రా వ్యవహారాల పేరిట ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు బదిలీ చేయడంలేదు. ఈ జాగ్రత్తలతో వారు సైబర్ నేరగాళ్ల వల నుంచి తప్పించుకుంటున్నట్లు సర్వే వెల్లడించింది.

రూ.20 కోట్ల శునకం

హైదరాబాద్ మియాపూర్‌లో సందడి చేసిన కకేషియన్ షెపర్డ్ జాతి కుక్క



హైదరాబాద్: భారత్‌లో అరుదుగా పెంచే కకేషియన్ షెపర్డ్ జాతికి చెందిన కాడబామ్ హేడర్ అనే శునకం ఖరీదు అక్షరాలా రూ.20 కోట్లు. ఇది శనివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో సందడి చేసింది. దీన్ని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు స్థానికులు ఎగబడ్డారు. నగరంలో పెట్ షో నిమిత్తం దీన్ని బెంగళూరు నుంచి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో అనేక పోటీల్లో తన శునకం పాల్గొని ఇప్పటివరకు 32 పతకాలు సాధించిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పలు ప్రదర్శనలతో పాటు సినిమాల్లోనూ నటించిందని వివరించారు. తన వద్ద రూ.10 కోట్ల విలువచేసే టిబెటన్ మాస్టిఫ్, రూ.8 కోట్ల విలువచేసే అలాస్కన్ మాలమ్యూట్ జాతి శునకాలు కూడా ఉన్నాయన్నారు. మూడేళ్ల కాడబామ్ హేడర్ రోజుకు 3 కేజీల చికెన్ తీసుకుంటుందని.. ఈ కుక్క కోసం నెలకు రూ. 3 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తండ్రిని చంపిన తనయుడు

తలపై కొట్టి.. డీజిల్ పోసి నిప్పంటించి ఘాతుకం.. కృష్ణాజిల్లా భావదేవరపల్లిలో ఘటన

నాగాయలంక (అవనిగడ్డ): చెడు వ్యసనాలకు బానిసైన ఓ కొడుకు అప్పులు తీర్చేందుకు ఇంటి స్థలం విక్రయించ లేదని తండ్రిని దారుణంగా హత్య చేసిన ఘటన కృష్ణాజిల్లా నాగాయలంక మండలం భావదేవరపల్లిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన బండే హరిమోహనరావు(48) భార్య 20 ఏళ్ల కిందటే చనిపోయింది. కుమార్తెకు వివాహం చేశారు. 25 సంవత్సరాల కుమారుడు పవన్ కల్యాణ్ ఇదే గ్రామంలోని అమ్మమ్మగారి ఇంటివద్ద ఉంటున్నాడు. దీంతో చిన్న పూరిపాకలో హరిమోహనరావు ఒక్కడే నివసిస్తున్నాడు. కొడుకు పవన్ కల్యాణ్ చెడు వ్యసనాలకు బానిసగా మారి తెలిసిన వారందరి దగ్గర అప్పులు చేశాడు. వాటిని తీర్చడానికి హరిమోహనరావు ఉంటున్న ఇంటి స్థలాన్ని విక్రయించాల్సింగా తరచూ గొడవపడుతున్నాడు. దీనికి తండ్రి అంగీకరించడం లేదు. దీనిని మనసులో పెట్టుకున్న పవన్‌కల్యాణ్ శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో తండ్రి ఉంటున్న ఇంటికి వచ్చి గొడవపడి బలమైన ఆయుధంతో అతని తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. ఆపై డీజిల్ పోసి నిప్పు అంటించి అక్కడి నుంచి పారిపోయాడు. హరిమోహనరావు మృతదేహం ఇంట్లోనే మంచంపై పూర్తిగా కాలిపోయిన స్థితిలో ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు శనివారం ఉదయం ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఆసియా యూత్ ఫోరంలో ఏపీ విద్యార్థి ప్రతిభ

అఫ్లాటౌన్ ఇంటర్నేషనల్ క్విజ్ పోటీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి మూడో స్థానం



హర్షిత్ హోరియాక్స్

సాక్షి, అమరావతి: అఫ్లాటౌన్ ఇంటర్నేషల్ నిర్వహించిన ఆసియా యూత్ ఫోరంలో భాగంగా జరిగిన క్విజ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి సత్తా చాటాడు. రెండురోజుల క్రితం అఫ్లాటౌన్ ఇంటర్నేషనల్ ఇండొనేషియా 2వ ఆసియా యూత్ ఫోరం సదస్సును వర్చువల్‌గా నిర్వహించారు. చైనా, పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్, ఇండొనేషియా, ఫిలిప్పీన్స్, మలేసియా, భారత్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని పది జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలో శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి ఐ.హర్షిత్ హోరియాక్స్ తృతీయ బహుమతి సాధించాడు. ప్రభుత్వ పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతులు చదువుతున్న విద్యార్థుల్లో వ్యవస్థాపక మనస్తత్వాన్ని, ఆర్థిక నైపుణ్యాలతో సహా 21వ శతాబ్దపు నైపుణ్యాలను నేర్పించేందుకు ఎంటర్‌ప్రెన్యూరల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఈఎండీపీ)ను ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యాశాఖ అమలు చేస్తోంది. ఈ ప్రోగ్రాంలో శిక్షణ పొందుతున్న ఆసియా దేశాల విద్యార్థులకు ప్రతి 4 నెలలకు ఒకసారి అఫ్లాటౌన్ ఇంటర్నేషనల్ ఆసియా యూత్ ఫోరంను నిర్వహిస్తోంది. గతంలో శ్రీలంక ఈ అవకాశం పొందగా, ఇప్పుడు ఇండోనేషియా 2వ ఆసియా యూత్ ఫోరం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఏపీ విద్యార్థులు భారతదేశం తరఫున పాల్గొని అభ్యసన అంశాలు, సామాజిక సమస్యలపై చర్చించడంతోపాటు వాటికి పరిష్కారాలను సైతం సూచించారు. ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి వచ్చిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, ట్యాబ్స్, ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి డిజిటల్ బోధన ద్వారా విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞతో రాణిస్తున్నారని అఫ్లాటౌన్ ఆసియా ప్రోగ్రాం మేనేజర్ లక్కీ లుమింగ్‌కేవాస్ అభినందించారు. యూత్ ఫోరంలో పాల్గొన్న విద్యార్థులు, క్విజ్‌లో తృతీయ స్థానం పొందిన విద్యార్థిని ఎస్‌సీఈఆర్టీ టీచర్ టి.పద్మావతి, ఈఎండీపీ జోనల్ మేనేజర్ ఓరుగంటి అగ్నిహోత్ర శర్మ అభినందించారు.

న్యూజిలాండ్ జట్టులో తెలుగోడు

- అండర్–19 ప్రపంచ క్రికెట్ కప్ జట్టుకు ఎంపిక
- స్వగ్రామం కృష్ణాజిల్లా కంకిపాడు మండలం చలివేంద్రపాలెం
- ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్న దేవిరెడ్డి స్నేహిత్‌రెడ్డి
- అంతర్జాతీయ క్రీడాకారుడుగా గుర్తింపు సాధించాలని తపన



దేవిరెడ్డి స్నేహిత్‌రెడ్డి

కంకిపాడు (పెనమలూరు): సాధారణంగా ఎవరైనా స్వదేశంలో ఉంటూనే క్రీడలో రాణిస్తూ జట్టులో స్థానం కోసం పోటీ పడుతుంటారు. అదే విదేశాల్లోనే ఉంటూ అక్కడే ఆ దేశపు జట్టులో స్థానం దక్కటం అంటే విశేషమే. ఇప్పుడీ ఘనత మన తెలుగు కుర్రోడు ఈ ఘనత సాధించాడు. చదువుకునేందుకు న్యూజిలాండ్ వెళ్లి వ్యాపారం చేస్తూ స్థిరపడ్డ తెలుగు కుటుంబానికి చెందిన ఈ చిన్నోడు ఆ దేశ అండర్–19 ప్రపంచ కప్ క్రికెట్ జట్టులో స్థానం సంపాదించి తను పుట్టిన ఊరిని, 'కృష్ణా' కీర్తి కిరీటాన్ని రెపరెపలాడించాడు. ఆల్‌రౌండర్‌గా అక్కడ ఎంతగానో రాణిస్తున్న మన యువ క్రికెటర్ విజయగాథ ఏమిటంటే..

చలివేంద్రపాలెం నుంచి..

కృష్ణాజిల్లా కంకిపాడు మండలం చలివేంద్రపాలెంకు చెందిన రైతు దేవిరెడ్డి వెంకటరెడ్డి, సత్యమాంబ దంపతుల కుమారుడు శివరామకృష్ణారెడ్డి డిగ్రీ అనంతరం న్యూజిలాండ్‌లో ఎంబీఏ పూర్తిచేసి స్వదేశానికి వచ్చి బోయపాటి శ్లారాదీప్తిని వివాహం చేసుకుని తిరిగి న్యూజిలాండ్ వెళ్లి అక్కడే కేఫ్ వ్యాపారం చేస్తూ స్థిరపడ్డారు. వీరి కుమారుడే దేవిరెడ్డి స్నేహిత్‌రెడ్డి అలియాస్ లక్కీరెడ్డి.

చిన్న నాటి నుంచే క్రికెట్ వైపు అడుగులు..

నిజానికి.. శివరామకృష్ణారెడ్డికి క్రికెట్ అంటే ఎంతో మక్కువ. ఆంధ్రలో అండర్–13కు ఎంపికై ప్రతిభ చాటారు. కానీ, తదనంతర కాలంలో న్యూజిలాండ్‌కు వెళ్లి వ్యాపారం చేస్తూ అక్కడ స్థిరపడినా కూడా క్రికెట్‌పై ఉన్న మక్కువను చంపుకోలేదు. అక్కడి క్లబ్స్‌లో తరచూ టోర్నమెంట్స్‌లో ఆడుతుండేవారు. ఈ క్రమంలో.. తన మూడేళ్ల కుమారుడు స్నేహిత్ రెడ్డిని తన వెంట తీసుకెళ్లి ఆట నేర్పించసాగారు. దీంతో లక్కీరెడ్డి నెమ్మదిగా అందులో మెళకువలు నేర్చుకుంటూ నైపుణ్యం సాధించాడు. అలా తన సత్తాచాటి అండర్–11 జట్టులో చోటు సంపాదించాడు. ఆ తర్వాత.. న్యూజిలాండ్‌లోని హామిల్టన్ ఓల్డ్ బాయ్స్ హైస్కూల్‌లో ప్లస్–2 విద్యనభ్యసిస్తూనే తన ఆట తీరుతో స్కూల్ క్రీడా జట్టులో స్థానం పొందాడు. అనంతరం.. 14 ఏళ్లకు హామిల్టన్ మెన్స్ టీమ్‌లో స్థానం పొంది హామిల్టన్ సీనియర్ మెన్స్ టీం ప్రీమియర్ లీగ్‌లో బ్యాట్స్‌మెన్‌గా, స్పిన్ బౌలర్‌గా ఆల్‌రౌండర్‌గా రాణించాడు. అనంతరం.. నార్తన్ జిల్లాల్లో వివిధ క్రికెట్ టోర్నమెంట్లలో అసమాన ప్రతిభ చాటి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అలా, నార్తన్ జిల్లాల నుంచి ఫ్రాంఛైజీ టీమ్‌లో అండర్–17 టోర్నమెంట్‌లో ఆడి అత్యంత విలువైన ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఇలా న్యూజిలాండ్ దేశంలోని నార్తన్ జిల్లాలకు టోర్నమెంట్లు ఆడి తన ప్రతిభతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ స్నేహిత్‌రెడ్డి 17 ఏళ్ల వయస్సులో అండర్–19 ప్రపంచ కప్‌కు ఎంపికై న్యూజిలాండ్ దేశానికి ప్రాతినిధ్యం వహించనున్నాడు. 2024 జనవరి 21 నుంచి దక్షిణాఫ్రికాలో ఈ ప్రపంచకప్ పోటీలు జరగనున్నాయి. ప్రస్తుతం లక్కీరెడ్డి కోచ్‌లు క్రిస్ కుగ్గెలెయిన్, బిజె వాట్లింగ్‌ల పర్యవేక్షణలో సాధన చేస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ ప్రస్థానంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. క్రికెట్ చరిత్రలో మైలురాళ్లను నమోదు చేయాలన్నది దేవిరెడ్డి స్నేహిత్‌రెడ్డి అంటున్నాడు. ఆల్ ది బెస్ట్ లక్కీరెడ్డి.

మోదపల్లికి చెందిన డిప్పల రమేష్‌కు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2022లో ఇచ్చిన రెండెకరాల అటవీ హక్కులు(ఆర్వోఎఫ్ఆర్) పట్టా భూమిలో కాఫీ తోటల సాగుతో ఆర్థికంగా నిలదొక్కుకున్నాడు. తన బావ కిల్లో భాస్కరరావుకు ప్రభుత్వం రూ.25 వేల విలువైన బేబీ పల్పర్ మిషన్ ఇవ్వడంతో దానితో కాఫీ పండ్ల(ఫ్రూట్) నుంచి గింజలుగా మార్చే ప్రక్రియను నిర్వహిస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం కాఫీ తోటల సాగుకు అవసరమైన అన్ని రకాల సాయాలతో పాటు.. రైతు భరోసాని కూడా ఇస్తోందన్నాడు. ముగ్గురు పిల్లల్ని చదివిస్తున్నానని, తన భార్య స్వప్నకు ప్రభుత్వం అమ్మ ఒడి ఇస్తోందన్నాడు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తన భార్య కొత్తగా డ్వాక్రా గ్రూపులోనూ చేరిందని తెలిపాడు. 60 కుటుంబాలున్న తమ గ్రామంలో కాఫీ సాగులో ఒకరికొకరు సహకరించుకుంటున్నట్టు వివరించాడు.


తోటలో కాఫీ పిక్కలను కోసి సంచులకెత్తి మోసుకొస్తున్న గిరిజనులు

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో కాఫీ తోటల సాగు పెను మార్పులకు నాంది పలికితే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సహకారం తమ జీవన ప్రమాణాలను మెరుగుపరిచిందని ఆ ప్రాంతంలో ఎవరిని కదలించినా సగర్వంగా చెబుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 11 మండలాల్లో 2,46,139 గిరిజన రైతులు 2,58,021 ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారు. అనంతగిరి, అరకువ్యాలీ, డుంబ్రిగూడ, హుకుంపేట, పెద్దబయలు, ముంచింగ్‌పుట్, పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల్లో కాఫీ సాగు జరుగుతోంది. సంప్రదాయ పోడు వ్యవసాయం నుంచి వాణిజ్య పంట కాఫీ సాగు వైపు గిరిజనం అడుగులేస్తోంది. అరబికా, రోబస్టా అనే రెండు రకాల కాఫీని సాగు చేస్తున్నారు. అరబికా తేలిక పాటి కాఫీ గింజలతో రుచి, సువాసనతో పాటు రోబస్టాతో పోలిస్తే అరబికాలో సగం మాత్రమే కెఫిన్ ఉంటుంది. దీని వల్ల కాఫీ బోర్డు సాంకేతిక సలహా మేరకు ఏపీలోని ఏజెన్సీ ప్రాంతంలో అరబికా రకాన్ని ఎక్కువగా పండిస్తున్నారు.

సాక్షి గ్రాండ్ రిపోర్ట్

సముద్ర మట్టానికి 3,600 అడుగులకుపైగా ఎత్తులో ఉండే ఏజెన్సీ ప్రాంతం కాఫీ తోటల పెంపకానికి అనువైన ప్రదేశం. ఏటవాలు ఎత్తయిన పర్వత శ్రేణులపై.. పొడవైన సిల్వర్ ఓక్ చెట్ల మధ్య.. సూర్యకిరణాలు, పొగ మంచు కూడా తాకని నేలపై కమ్మని కాఫీ తోటలు సాగవుతున్నాయి. మిరియాలు, మిర్చి వంటి అంతర పంటలూ ఉన్నాయి. వందేళ్ల కిందట నుంచి ఇక్కడ సాగవుతున్న కాఫీకి నాలుగన్నరేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో గిరిజన బతుకు చిత్రం మెరుగుపడింది.

‘కాఫీ’తో కమ్మదనం.. గిరిజన జీవనం!

కాఫీ సాగుతో గిరిజనులకు లాభాల పంట

- ప్రభుత్వ ప్రోత్సాహంతో మెరుగుపడిన బతుకు చిత్రం
- పోడు వ్యవసాయం నుంచి వాణిజ్య పంట కాఫీ సాగు
- అల్లూరి జిల్లా 11 మండలాల్లో 2,58,021 ఎకరాల్లో కాఫీ సాగు
- 2,46,139 మంది గిరిజన రైతుల జీవితాల్లో లాభాల ఘుమఘుమలు

పాడేరు నుంచి సాక్షి ప్రతినిధి
యిర్రింకి ఉమామహేశ్వరరావు

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మండలం గుర్రాగరువులో అత్యంత బలహీన గిరిజన సమూహం(పీవీటీజీ) కోదు తెగకు చెందిన కొర్రా వెంకట్రావు తన తమ్ముడితో కలిసి 8 ఎకరాల్లో కాఫీ తోటలు సాగు చేస్తున్నాడు. కాఫీ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో లాభాల పంట పండిస్తున్నాడు. కాఫీ తోటలో మిరియాలను అంతర్ పంటగా సాగు చేయడంతో ఏడాదికి ఎకరాకు రూ.లక్షకు పైగా ఆదాయం పొందుతున్నాడు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక.. కాఫీ, మిరియాల సాగులో అధిక దిగుబడులు సాధించే మెలకువలపై ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. పెట్టుబడికి రైతు భరోసా, తోటలను బాగు చేసుకునేలా ఉపాధి పనులు, మొక్కలు, సంచులు, టార్పాలిన్, కాఫీ గింజల ప్రాసెసింగ్‌కు బేబీ పల్పర్‌లు, డ్రైయింగ్ యార్డ్స్, మిరియాల కోతకు నిచ్చెనలు అందించింది. ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలనూ అందిస్తోందని, సీఎం జగన్ చేస్తున్న మేలును మరిచిపోలేమని వెంకట్రావు చెప్పాడు. గుర్రాగరువులో కోదు తెగకు చెందిన 120 కుటుంబాలున్నాయని, కాఫీ సాగుతో అందరూ ఆర్థికంగా నిలదొక్కుకున్నారని వెంకట్రావు వివరించాడు.

సాగు నుంచి ప్రాసెసింగ్ వరకూ..

కాఫీ మొక్కలు నాటేందుకు మూడేళ్ల ముందు సిల్వర్ ఓక్ చెట్లు నాటతారు. ఓక్ చెట్లు ఎత్తుగా, గుబురుగా పెరిగాక నాటి కాఫీ మొక్కలు.. మూడు, నాలుగేళ్లకు కాపుకొస్తాయి. కాఫీ మొక్కలు ఆరేళ్ల నుంచి మంచి దిగుబడి ఇవ్వడంతో పాటు 40 ఏళ్ల పాటు ఫలసాయాన్ని అందిస్తాయి. ఒక్కసారి నాటితే ఏటా సంరక్షణ చర్యలు చేపడితే లాభాల పంటే. నవంబర్ నుంచి జనవరి వరకు కాఫీ పండ్లు(ఫ్రూట్) కోతకొస్తాయి. ఎకరానికి కాఫీ పండ్లు దాదాపు 350 కిలోల నుంచి 600 వరకు దిగుబడి వస్తాయి. అందులో అంతర్ పంట మిరియాలైతే 50 నుంచి 65 కిలోల వరకు దిగుబడి వస్తుంది. కాఫీ పండ్లను రెండు పద్ధతుల్లో ప్రాసెసింగ్ చేసి విక్రయిస్తుంటారు. పార్చ్‌మెంట్ కాఫీని తయారు చేయడం (తడి పద్ధతి), చెర్రీ కాఫీని తయారు చేయడం(పొడి పద్ధతి)లో గింజల ప్రాసెసింగ్ ఉంటుంది.


కోతకొచ్చిన కాఫీ గింజల పండ్లను ఐటీడీఏ కాఫీ ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్‌కు చూపిస్తున్న గిరిజన రైతు వెంకట్రావు

అవార్డులు.. ప్రశంసలు

ఈ ఏడాది సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు బెంగళూరులో నిర్వహించిన ప్రపంచ స్థాయి ‘ఫైన్ కప్’ పోటీలో ఏపీ ప్రభుత్వం తరఫున కాఫీ పెవిలియన్ ఏర్పాటు చేశారు. దీంట్లో ప్రథమ స్థానంలో నిలిచిన అరకు కాఫీ ‘ఫైన్ కప్’ అవార్డును దక్కించుకుంది. పెదబయలు మండలం లక్ష్మీపురం పంచాయతీ కప్పల గ్రామానికి చెందిన కిల్లో అశ్విని ఈ అవార్డు సాధించడం విశేషం. ప్రపంచ కాఫీ పోటీల్లో 12 ఏళ్ల తర్వాత మన కాఫీకి అంతర్జాతీయ అవార్డు దక్కింది. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయో సోషల్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ గతేడాది ఆగస్టు 9 నుంచి 11 వరకు కోల్‌కతాలో నిర్వహించిన జాతీయ సదస్సులో 14 రాష్ట్రాలు పాల్గొనగా.. మన కాఫీ మొదటి స్థానంలో నిలవడంతో జాతీయ అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో నిర్వహించిన జి-20 సదస్సుల్లోనూ అందించిన అరకు కాఫీ రుచిని చూసిన ప్రపంచ దేశాల ప్రతినిధులు ప్రశంసలతో ముంచెత్తారు. కాగా, కాఫీ చరిత్ర మొత్తాన్ని కళ్లకు కట్టేలా అరకులోని కాఫీ మ్యూజియం ఉంది.


రాష్ట్ర ప్రభుత్వం అందించిన మినీ పల్పర్(యంత్రం) ద్వారా కాఫీ పిక్కలను ప్రాసెస్ చేసి గింజలను వేరు చేస్తున్న మోదాపల్లికి చెందిన డిప్పల రమేష్

ఆర్గానిక్ కాఫీకి అరుదైన రికార్డు..

సేంద్రియ పద్ధతి(ఆర్గానిక్)లో సాగు చేసే మన కాఫీకి ప్రపంచంలో డిమాండ్ ఉంది. ఏపీ ఏజెన్సీలో ఉత్పత్తవుతున్న కాఫీ గింజలను కొనుగోలు చేసి బెంగళూరులో కాఫీ పొడి చేసి జర్మనీ, వియత్నాం, బ్రెజిల్, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. 2007లో ఆదివాసీ రైతులు ఉత్పత్తి చేసిన అరకు కాఫీ.. దేశంలోనే మొట్టమొదటి ఆర్గానిక్ కాఫీ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. ప్యారిస్‌లో అరకు కాఫీ బ్రాండ్ పేరుతో కాఫీ షాప్ తెరిచారు. ఆ తర్వాత అరకు కాఫీ రుచులు జపాన్, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్ దేశాలకూ పాకాయి. రుచికరమైన కాఫీ బ్రాండ్‌లకు పేరొందిన బ్రెజిల్, సుమత్రా, కొలంబోతో పాటు ఇతర దేశాలనూ వెనక్కి నెట్టి అరకు కాఫీ ముందుంది. స్థానికంగా రైతులు, కొందరు వ్యాపారులు సైతం కాఫీ గింజలను తమ యూనిట్లలో పొడిని తయారు చేసి వంద గ్రాములు, పావు కిలో, అర కిలో ప్యాకెట్లుగా విక్రయిస్తుంటారు.

అన్ని దశల్లోనూ ప్రభుత్వ సహకారం


ఏజెన్సీలో కాఫీ సాగును ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గిరిజన కాఫీ సాగుదారులకు సాంకేతిక శిక్షణ, మార్గనిర్దేశం చేస్తున్నాం. ప్రాథమిక నర్సరీల్లో కాఫీ, సిల్వర్ ఓక్ మొక్కలను పెంచి సరఫరా చేస్తున్నాం. మామిడి, జామ, నేరేడు, మిరియాల మొక్కలనూ అందిస్తున్నాం. 4,927 బేబీ పల్పర్లు(ఒక్కొక్కటి రూ.25 వేలు) సబ్సిడీపై అందించాం. 9,685 సిమ్మెంట్ డ్రైయింగ్ యార్డులు నిర్మించాం. ఓక్ చెట్టు ఎక్కేందుకు వీలుగా 9,065 అల్యూమినియం నిచ్చెనలిచ్చాం.

– వి.అభిషేక్, ప్రాజెక్ట్ అధికారి, పాడేరు ఐటీడీఏ.

అరకు కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్


అరకు కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్ ఇమేజ్‌ను అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న కాఫీకి అన్ని పరీక్షలు చేసి ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇస్తున్నాం. ఇప్పటి వరకు 10 వేల ఎకరాల కాఫీ తోటలకు ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇచ్చాం.


– జి.సురేష్‌కుమార్, జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్

గిరిజన రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం


గిరిజన రైతులకు ప్రభుత్వం ఊతమిస్తోంది. ఈ ఏడాది కాఫీ ఫ్రూట్ కిలో రూ.43, అరబిక్ పార్చిమెంట్ కాఫీ రూ.280, అరబిక్ చెర్రీ కాఫీ రూ.145, రుబాస్టా చెర్రీ కాఫీ రూ.70 మద్దతు ధరగా నిర్ణయించాం. జీసీసీతోపాటు బయటి వ్యాపారులు సైతం మద్దతు ధరకు కొనుగోలుతో గిరిజనులకు మేలు జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది.ప్రభుత్వం రూ.7.70 కోట్లతో జి.మాడుగుల, జీకే వీధిలో రెండు పల్పింగ్ యూనిట్లు నిర్మిస్తోంది.

– పీడిక రాజన్నదొర, ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ.

ఓటుపై అవగాహన



ఒంగోలులోని మినీ స్టేడియంలో శనివారం ఓటు నమోదు, వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు పాల్గొని ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ కాలేజీల విద్యార్థులు ‘ఐ ఓట్’ అక్షరమాలను, ఇండియా మ్యాప్‌ను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

రేపు విజయవాడకు ఎన్‌డబ్ల్యూడీఏ డీజీ

సాక్షి,అమరావతి:గోదావరి–కావేరి అనుసంధానం విషయంలో లేవనెత్తిన అభ్యంతరాలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించడానికి కేంద్రం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులో అంతర్భాగంగా కర్ణాటకలో బెడ్తి–వరద అనుసంధానం చేపట్టినట్లే రాష్ట్రంలోనూ నదుల అనుసంధానం చేపట్టాలని చేసిన ప్రతిపాదనపై కూడా చర్చించనుంది. ఇందుకు సోమవారం విజయవాడలో రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి తదితరులతో జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) డైరెక్టర్ జనరల్ భోపాల్‌సింగ్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్ కోటాలో వాడుకోని 141.3 టీఎంసీలకు 106 టీఎంసీల వరద జలాలను జత చేసి.. తెలంగాణలోని ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్(కృష్ణా), సోమశిల(పెన్నా), గ్రాండ్ ఆనకట్ట(కావేరి) వరకూ నీటిని తరలించడం ద్వారా గోదావరి–కావేరి అనుసంధానం చేయాలని ఎన్‌డబ్ల్యూడీఏ తొలుత ప్రతిపాదించింది. దీనిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేశాయి. గోదావరి నికర జలాల్లో మిగులు లేదని.. నీటి లభ్యతను శాస్త్రీయంగా తేల్చాకే అనుసంధానం చేపట్టాలని డిమాండ్ చేశాయి. దాంతో ఛత్తీస్‌గఢ్ కోటాలో వాడుకోని 141.3 టీఎంసీలను గోదావరి–కావేరి అనుసంధానం తొలి దశలో భాగంగా ఇచ్చంపల్లి నుంచి తరలించేలా ఎన్‌డబ్ల్యూడీఏ మళ్లీ ప్రతిపాదించింది. ఆవిరి ప్రవాహ నష్టాలుపోగా ఆంధ్రప్రదేశ్‌కు 41.8, తెలంగాణకు 42.6, తమిళనాడుకు 38.6, పుదుచ్చేరికి 2.2, కర్ణాటకకు 9.8 టీఎంసీలను అందించాలని ప్రతిపాదించింది. దీనిపై ఛత్తీస్‌గఢ్ సర్కార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ కోటాలో నీటిని తరలిస్తే న్యాయపోరాటం చేస్తామని తేల్చిచెప్పింది. గోదావరి, ఉపనదుల నికర జలాల్లో ఎగువ రాష్ట్రాలకు కేటాయించగా మిగిలిన నీరు, వరద జలాలపై పూర్తి హక్కును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు ట్రిబ్యునల్ ఇచ్చింది. ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిచూపుతూ.. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేలా గోదావరి–అనుసంధానం చేపట్టాలని గత నెల 22న ఎన్‌డబ్ల్యూడీఏ పాలక మండలి సమావేశంలో స్పష్టం చేసింది. ఇప్పటికే నిర్దేశించిన ఆయకట్టుకు నీళ్లందించడం కోసం నాగార్జునసాగర్, సోమశిల రిజర్వాయర్లను నిర్మించామని.. అనుసంధానంలో భాగంగా ఈ రిజర్వాయర్లను వినియోగించుకుంటే వాటి కింద ఉన్న ఆయకట్టుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. అనుసంధానంలో తరలించే గోదావరి జలాలను నిల్వ చేయడం కోసం ప్రత్యేకంగా రిజర్వాయర్లు నిర్మించాలని ప్రతిపాదించింది. గోదావరి–కావేరి అనుసంధానంలో అంతర్భాగంగా కర్ణాటకలో బెడ్తి–వరద అనుసంధానం చేపట్టినట్లే.. రాష్ట్రంలోనూ నదుల అనుసంధానం చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. వీటిపై కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ సానుకూలంగా స్పందించారు. విజయవాడలో రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై చర్చించి, నివేదిక ఇవ్వాలని ఎన్‌డబ్ల్యూడీఏ డీజీ భోపాల్‌సింగ్‌ను ఆదేశించారు.



అచీవర్స్ జాబితాలో ఏపీ

- లాజిస్టిక్స్ ఇండెక్స్‌లో తొలి స్థానం

న్యూఢిల్లీ: సరుకు రవాణా సేవల సామర్థ్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ మరో ఘనతను సొంతం చేసుకుంది. లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్–2023లో అచీవర్స్‌గా నిలిచిన 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఏపీ తొలి స్థానం సొంతం చేసుకుంది. కర్ణాటక, తమిళనాడు, చండీగఢ్, గుజరాత్, సిక్కిం, త్రిపుర, ఢిల్లీ, అసోం, హరియాణా, పంజాబ్, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ సైతం అచీవర్స్‌గా స్థానం దక్కించుకున్నాయి. వివిధ రాష్ట్రాలలో సరుకు రవాణా సౌలభ్యం–2023 పేరుతో రూపొందిన నివేదికను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం విడుదల చేశారు. రాష్ట్రాల్లో సరుకు రవాణా పర్యావరణ వ్యవస్థ పనితీరు ఆధారంగా ర్యాంక్ ఇస్తారు. ఎగుమతులు, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి అవసరమైన సరుకు రవాణా సేవల సామర్థ్యాన్ని లాజిస్టిక్స్ ఇండెక్స్ చార్ట్ సూచిస్తుంది. దేశ వాణిజ్యాన్ని మెరుగుపరచడానికి, లావాదేవీల ఖర్చులను తగ్గించడానికి అవసరమైన రాష్ట్రాల్లో సరుకు రవాణా పనితీరును మెరుగుపరచడంపై దృష్టిని పెంపొందించడం ఈ సూచిక లక్ష్యం. వాటాదారులు ఎదుర్కొంటున్న కీలక రవాణా సంబంధ సవాళ్లు, సూచనాత్మక సిఫార్సులను నివేదికలో పొందుపరుస్తారు. లాజిస్టిక్స్ పనితీరును మెరుగుపరిచేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య పోటీని పెంపొందించడంలో నివేదిక కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి చెప్పారు. 2023 మే–జూలై మధ్య దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రాథమిక సర్వే ఆధారంగా నివేదిక రూపొందింది. సూచీలో మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఫాస్ట్ మూవర్స్, అస్పైరర్స్‌గా నిలిచాయి.

ఆ మూడు గంటల్లోనే మృత్యు ఘంటికలు

- సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్యే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు
- ఎన్‌సీఆర్‌బీ–2022 నివేదిక వెల్లడి

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్యే ఎక్కువగా రోడ్డు ప్రమాద ఘటనలు జరుగుతున్నాయి. ఆ మూడు గంటల్లోనే ప్రమాదాలు అత్యధికంగా నమోదవుతున్నట్లు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ)–2022 నివేదిక వెల్లడించింది. 2022లో దేశవ్యాప్తంగా 4,46,768 రోడ్డు ప్రమాదాలు నమోదుకాగా.. ఈ మూడు గంటల్లోనే 90,663 ప్రమాదాలు జరిగినట్టు నివేదిక తెలిపింది. కార్యాలయాల పనివేళలు ముగించుకుని ఇళ్లకు వెళ్లే వారు, పలు రకాల పనులపై ఇంటి నుంచి బయటికి వచ్చే వాహనదారులతో రోడ్లు రద్దీగా ఉండటం... అలాగే, సాయంత్రం వేళల్లో సరైన వెలుతురు లేకపోవడం, వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు తదితర కారణాలతోనే సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్టు రోడ్డు భద్రత నిపుణులు చెబుతున్నారు. 2022లో తెలంగాణలో నమోదైన రోడ్డు ప్రమాదాలను గంటల వారీగా పరిశీలిస్తే..

రోడ్డు ప్రమాదాల నమోదు గంటల వారీగా ఇలా...

సమయం	దేశంలో	రాష్ట్రంలో	హైదరాబాద్‌లో
అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 3 గం.	23,688	1,094	203
తెల్లవారుజామున 3 నుంచి 6 గం.	25,680	952	136
ఉదయం 6 నుంచి 9 గం. వరకు	47,793	2,163	307
ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గం.	64,473	2,988	357
మధ్యాహ్నం 12 నుంచి 3 గం.	66,756	3,312	381
మధ్యాహ్న 3 నుంచి 6 గం.	77,514	4,051	411
సాయంత్రం 6 నుంచి రాత్రి 9గం.	90,663	4,544	379
రాత్రి 9 నుంచి అర్ధరాత్రి 12 గం.	50,201	2515	342
మొత్తం రోడ్డు ప్రమాదాలు	4,46,768	21,619	2,516

తెలంగాణ

ఆత్మీయతకు నిలువెత్తు రూపు వైఎస్సార్

తెలంగాణ శాసనసభలో మహానేత ప్రస్తావన

సాక్షి, హైదరాబాద్: గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం తెలంగాణ శాసనసభలో ఓవైపు వాడీవేడిగా చర్చ జరుగుతుండగా మరోవైపు పలువురు సభ్యులు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రస్తావన తేవటం ఆసక్తిగా మారింది. తొలుత మజ్లిస్ పార్టీ సభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ రాజశేఖరరెడ్డి ఆత్మీయత గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ముస్లింలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలనే అంశాన్ని ప్రస్తావించినప్పుడు ఆయన వైఎస్ గురించి క్లుప్తంగా విశ్లేషించారు. ‘డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని ప్రతిసారీ తలుచుకుంటాను. ఎందుకంటే ఆయన మనస్తత్వం ఎంతో ఆకట్టుకునేది. ఆయనను మరవలేం. ఆయన చాలా సానుభూతిపరుడు, ప్రేమ ఆప్యాయతలు చూపే మనిషి. మేం కాంగ్రెస్‌కు దగ్గరగా ఉంటామన్న అభిప్రాయం ఏర్పడడానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డినే కారణం. ఆయన మా సమస్యలను వేగంగా పరిష్కరించటం వల్లనే ఆయనంటే మాకు అభిమానం. మా విన్నపాలను కార్యరూపంలోకి తెచ్చేవారు. అందుకే మేం కచ్చితంగా రాజశేఖరరెడ్డికి చాలా సన్నిహితంగా ఉండేవాళ్లం’ అని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని, ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావించినప్పుడు కూడా వైఎస్ ప్రస్తావన తెచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ల అంశాన్ని అప్పట్లో పేర్కొందని, కానీ అమలులోకి రాలేదని, ఇప్పుడు కాంగ్రెస్ దాన్ని అమలు చేస్తుందా అని ప్రశ్నించారు. దాని అమలు ఏమోగానీ.. రాజశేఖరరెడ్డి అమలులోకి తెచ్చిన 4 శాతం రిజర్వేషన్లను కాపాడాల్సిన అవసరం ఉందని అక్బరుద్దీన్ పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత

- హామీల అమలు కోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లతోపాటు మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటివన్నీ అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే మంత్రివర్గ సమావేశం నిర్వహించి ఆరు గ్యారంటీలకు ఆమోదం తెలిపామని.. వాటికి చట్టబద్ధత కల్పించే కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రేవంత్ మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలోని వైఫల్యాలను ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. ‘‘కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. ఓటమి తర్వాతైనా బీఆర్‌ఎస్‌లో మార్పు వస్తుందని ఆశించాం. శాసనసభలో గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న ఇతరులకు అవకాశం ఇస్తారనుకున్నాం. కానీ ఇప్పుడు కూడా ఆ కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారు. ‘మా పార్టీ.. మా ఇష్టం’ అనేది ఎక్కువకాలం చెల్లదు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు అడుగుతాం, కడుగుతామని శ్రీశ్రీ అన్నారు. నిరంకుశత్వం ఎక్కువకాలం ఉండదు. మేం ప్రగతిభవన్ గడీలను బద్దలుకొట్టాక ప్రజలు తమ సమస్యలు చెప్పుకొనేందుకు రావడాన్ని బీఆర్‌ఎస్ నేతలు సహించలేకపోతున్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రగతిభవన్‌కు వస్తే అనుమతి లేదని హోంగార్డే వెనక్కి పంపారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సీఎంను కలిసేందుకు ప్రగతిభవన్‌కు వెళ్తే.. అనుమతి లేదని పోలీసులు వెనక్కి పంపిన చరిత్రను తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు. ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను కూడా ప్రగతిభవన్‌లోకి ప్రవేశం లేదని వెనక్కి పంపారు. మంత్రులు కూడా సీఎంను కలిసే అవకాశం లేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉంది. ఇప్పుడా ఇనుప కంచెలను పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలకు స్వేచ్ఛ కల్పించాం. ఎవరైనా స్వేచ్ఛగా వచ్చి తమ సమస్యలు చెబితే వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది’’ అని పేర్కొన్నారు.



ప్రతిభా పురస్కారాల సాక్షిగా...



నిస్వార్థంగా సేవ చేసిన వారు కొందరైతే.. పూట గడవని స్థితి నుంచి పదిమంది ఆకలి తీర్చే స్థాయికి ఎదిగిన వారు మరికొందరు... అలాగే పిన్న వయస్సులోనే ప్రతిభ చూపేవారు... తమ ప్రతిభను సమాజ హితం కోసం... దేశానికి పతకాల పంటను అందించడం కోసం తోడ్పడే వారు... ఎంచుకున్న రంగంలో విశేష కృషి చేసిన వారు ఎందరో... ఇలాంటి వారిలో ప్రతి ఏటా తమ దృష్టికి వచ్చిన కొందరిని సాక్షి గుర్తించి అభినందిస్తోంది... సత్కరించి గౌరవిస్తోంది. ఇందులో భాగంగా 9వ ఎడిషన్‌కు సంబంధించిన 'సాక్షి' ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ హాలులో నవంబర్ 16, గురువారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దలు, ప్రముఖుల సమక్షంలో కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో పురస్కారాలు అందుకున్న వారి వివరాలు, స్పందనలు.

లాన్స్‌నాయక్ బొగ్గల సాయి తేజ | స్పెషల్ జ్యూరీ పురస్కారం (మరణానంతరం)

చిత్తూరుజిల్లాలోని ఎగువ రేగడ పల్లి గ్రామానికి చెందిన యువతేజం బొగ్గల సాయితేజ బాల్యం నుంచే సైన్యంలో చేరాలని కలలు కన్నారు. 2013లో బెంగళూరు రెజిమెంట్‌లో ఆర్మీజవాన్‌గా చేరి తన ఆశయాన్ని నెరవేర్చుకున్నారు. స్వల్పకాలంలోనే ఉన్నతాధికారుల మన్ననలు పొందారు సాయితేజ. అతని శక్తి యుక్తులను గుర్తించిన త్రివిధ దళాధిపతి బిపిన్ రావత్... ఆయనను తన వ్యక్తిగత భద్రతాసిబ్బందిలో ఒకరిగా నియమించుకున్నారు. అయితే... అనూహ్యంగా 2021 డిసెంబర్‌లో తమిళనాడులో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో బిపిన్ రావత్‌తోపాటు సాయి తేజ కూడా అమరుడయ్యారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు. సోదరుడు మహేష్ కూడా సైన్యంలో ఉన్నారు. విధి నిర్వహణలో అమరుడైన వీర జవాన్ లాన్స్ నాయక్ సాయితేజకు సెల్యూట్ చేస్తూ సాక్షి ఎక్సలెన్స్ – మరణానంతర పురస్కారాన్ని కుటుంబ సభ్యులకు అందజేసింది సాక్షి మీడియా గ్రూప్.


● భార్య: శ్యామల, తండ్రి మోహన్, తల్లి: భువనేశ్వరి


సాయితేజ (ఫైల్ ఫొటో)

తల్లిదండ్రుల స్పందన: మా సాయితేజ చిన్నప్పటి నుంచే దేశం గురించి ఆలోచించే వాడు. దేశసేవ గురించి ఎన్నో విషయాలు చెప్పేవాడు. తనే సొంతంగా వెళ్లి ఆర్మీలో సెలక్ట్ అయ్యాడు. అక్కడ దేశం కోసం అమరుడయ్యాడు. కొడుకు మీద మీద ప్రేమతో గుడికట్టి, మేమూ ఆ ప్రాంగణంలోనే ఉంటున్నాం. ఈ అవార్డు మాకు నిత్య స్మరణీయం.

పంతంగి భార్గవి | యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ (ఎడ్యుకేషన్)


● భార్గవి

పంతంగి భార్గవి తండ్రి ఒక ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీ గార్డు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఈ చదువుల తల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకుంది. అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గౌలిదొడ్డిలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కాలేజీలో సీటు సంపాదించుకుంది. ఐఐటీలో సీటు సాధించడమే లక్ష్యంగా పుస్తకాలతో కుస్తీ పట్టి చిక్కుప్రశ్నలు పరిష్కరించే మెళకువలను ఆకళింపు చేసుకుంది భార్గవి. కరోనా మహమ్మారి విరుచుకుపడినా మనోధైర్యం కోల్పోకుండా ఆన్‌లైన్ క్లాసుల ద్వారా సాధన కొనసాగించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఎగ్జామ్‌లో ర్యాంక్ సాధించి బాంబే ఐఐటీలో ఇంజినీరింగ్‌లో చేరింది... సాధన చేస్తే సాధ్యం కానిదేమీ లేదని నిరూపించిన భార్గవిని యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ – ఎడ్యుకేషన్ అవార్డ్‌తో సత్కరించింది సాక్షి మీడియా గ్రూప్.


● భార్గవి అక్క ఝాన్సీ, తండ్రి పరమేశ్

భార్గవి సోదరి స్పందన:
మా అమ్మానాన్న మమ్మల్ని చదివించడానికి ఎంత కష్టపడ్డారో మాటల్లో చెప్పలేను. నేను బీటెక్ చేసి టీసీఎస్‌లో ఉద్యోగం చేస్తున్నాను. తమ్ముడు చదువుకుంటున్నాడు. చెల్లికి ఇంత గొప్ప పురస్కారం లభించడం మాకెంతో సంతోషంగా ఉంది. మాటలు రావడం లేదు.

జాస్పర్ పాల్ | యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ (సోషల్ సర్వీస్)

హైదరాబాద్‌కు చెందిన 27 ఏళ్ల జాస్పర్‌పాల్.... 2014లో ఒక ఘోర రోడ్డుప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. అది దేవుడు తనకు ఇచ్చిన పునర్జన్మగా భావించిన జాస్పర్ ఆ క్షణమే ఒక గట్టి సంకల్పం తీసుకున్నారు. నిలువ నీడ లేని వృద్ధులను చేరదీసి ఆశ్రయం కల్పించేందుకు 2017లో సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ స్థాపించారు. ఫుట్‌పాత్‌లపై నిస్సహాయంగా పడి ఉన్న వృద్ధులను చేరదీసి.. జీవిత చరమాంకంలో వారికి ఊరట కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 2000 మందికి ఆశ్రయం కల్పించారు. 300 మందిని తిరిగి వారి కుటుంబసభ్యుల వద్దకు చేర్చారు. హైదరాబాద్‌లో జాస్పర్ నిర్వహిస్తున్న షెల్టర్‌హోమ్స్‌లో సుమారు 200 మంది ఆశ్రయం పొందుతున్నారు. అంతేకాదు...ఫ్రీ హాస్పిటల్ ఫర్ ది హోమ్‌లెస్ పేరుతో నిలువ నీడలేని వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న జాస్పర్ పాల్‌ని సాక్షి యంగ్ అచీవర్ ఆఫ్ ద ఇయర్ – సోషల్ సర్వీస్ అవార్డు వరించింది.


దీప్తి రావుల (టి-హబ్ సీఈవో), ప్రశాంత్‌కుమార్ (గ్రూప్-ఎం సౌత్ ఏషియా మేనేజింగ్ ఇండియా, సీఈవో)ల నుంచి అవార్డు స్వీకరిస్తున్న జాస్పర్ పాల్

పురస్కార గ్రహీత స్పందన: తొమ్మిదేళ్లుగా సామాజిక సేవలో ఉన్నాను. రకరకాల కారణాలతో వృద్ధులను వారి పిల్లలు వదిలేయడం గమనించాను. ఒంటరి వృద్ధులను చూసినప్పుడు బాధగా అనిపించేది. దీనికో పరిష్కారం కనుక్కోవాలని ఓల్డేజ్ హోమ్ ఏర్పాటు ద్వారా ఎందరో వృద్ధులను కాపాడగలిగాను. దీన్ని సాక్షి గుర్తించి అవార్డు ఇవ్వడం... పెద్దల ఆశీస్సులు లభించినంత ఆనందంగా ఉంది.

పార్టిసిపేటరి రూరల్ డెవలప్‌మెంట్ ఇన్షియేటివ్ సొసైటీ | ఎక్సలెన్స్ ఇన్ ఫార్మింగ్ (ప్రొ. ఎస్వీ రెడ్డి, ప్రెసిడెంట్ అండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్)



రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచి వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తోంది పార్టిసిపేటరి రూరల్ డెవలప్‌మెంట్ ఇన్షియేటివ్ సొసైటీ. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వ్యవసాయం, పర్యావరణం, ఎరువులు, పురుగుమందుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అధిక దిగుబడులు సాధించేలా రైతులకు మెళకువలు నేర్పించి, సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకునేలా శిక్షణ ఇస్తోంది. ఫలితంగా ఒక్కో రైతుకు ఎకరాకు పది వేల నుంచి 25 వేల వరకు అధికంగా ఆదాయం చేకూరుతోంది. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తున్న ఈ సొసైటీని ఎక్సలెన్స్ ఇన్ ఫార్మింగ్ అవార్డుతో సత్కరించింది సాక్షి మీడియా గ్రూప్.

పురస్కార గ్రహీత స్పందన: సరిగ్గా చేసుకుంటే వ్యవసాయం లాభదాయకమే. ఖర్చులు తగ్గించుకోవాలి, కొత్త వంగడాలతో శ్రద్ధగా సేద్యం చేయాలి. రైతులకు నేను చెప్పే మాట ఒక్కటే... 'రసాయన ఎరువులకు బదులు గ్రీన్‌లేబుల్ ఉన్న పెస్టిసైడ్స్‌ని వాడాలి'. తెలుగు నేలకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఇచ్చిన ఈ అవార్డు అమ్మ ప్రశంసలా ఉంది.

కేడర్ల రంగయ్య | ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్



కొమురంభీం జిల్లా కెరమెరి మండలం సావర్ఖేడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కేడర్ల రంగయ్య తాను పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉంటూ... తన ఇద్దరు పిల్లలను సర్కారు బడిలో చేర్పించారు. ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు నచ్చచెప్పి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. రంగయ్య కృషిఫలితంగా విద్యార్థుల సంఖ్య 50 నుంచి 280 కి పెరిగింది. ఇక్కడ చదువుకున్న పిల్లలు జిల్లాస్థాయిలో టాపర్స్‌గా నిలిచారు. సామాజిక రుగ్మతలైన బాల్యవివాహాలు, మద్యపానానికి వ్యతిరేకంగా పోరాడారు. బెల్ట్‌షాపులు తొలగింపు కోసం నిరాహార దీక్ష చేశారు. ఫలితంగా బాల్యవివాహాలకు అడ్డుకట్ట పడింది. మద్యపానంపై స్వచ్ఛంద నిషేధం అమలవుతోంది. విద్యార్థుల భవితకు పాటుపడుతున్న ఈ ఉత్తమ ఉపాధ్యాయుణ్ణి ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డుతో సత్కరించింది సాక్షి మీడియా గ్రూప్.

పురస్కార గ్రహీత స్పందన: పిల్లలను చైతన్యవంతం చేయడం ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయవచ్చన్నది నా ఆలోచన. నాకు భార్య సహకారం ఉంది. సాక్షి పురస్కారం నా బాధ్యతను పెంచింది. మరింత ఉత్సాహంగా పని చేసి లక్ష్యాన్ని సాధిస్తా.

డాక్టర్ పద్మావతి పాట్టబత్తిని | ఎక్సలెన్స్ ఇన్ సోషల్ డెవలప్‌మెంట్



వైకల్యం ఆమె అభిరుచిని అడ్డుకోలేకపోయింది. సంకల్పం ఆమెకు కొత్తదారి చూపింది. ఆవిడే పద్మావతి పాట్టబత్తిని. పసితనంలో పోలియో బారినపడ్డా, చెక్కు చెదరని మనోబలంతో తనను తాను తీర్చి దిద్దుకున్నారు. సంగీత పాఠాలు నేర్చుకున్నారు. తనలోని కళాభిరుచికి రెక్కలు తొడిగి రంగస్థల నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు. దివ్యాంగుల కోసం ఒక సంస్థను ఏర్పాటుచేసి వారికి కంప్యూటర్స్, నృత్యం, సంగీతం, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పిస్తున్న పద్మావతిని పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు వరించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. కళలు, సామాజిక సేవారంగంలో ప్రతిభ చూపుతూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న పద్మావతిని ఎక్సలెన్స్ ఇన్ సోషల్ డెవలప్‌మెంట్ అవార్డుతో సత్కరించింది సాక్షి మీడియా గ్రూప్.

పురస్కార గ్రహీత స్పందన: చిన్ననాటి నుంచి ఆర్టిస్టుగా ఉండటం వల్ల నాలాగా కళాకారులు అవ్వాలనుకునే దివ్యాంగులకు సాయం చేయాలనుకున్నాను. నేను ఎదుర్కొన్న సమస్యలు మిగతావారు ఫేస్ చేయకూడదని వారికి మెరుగైన అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నాను. నా కృషిని గుర్తించి, ఈ అవార్డును ఇవ్వడం ఆనందంగా ఉంది.

డా. బి. పార్థసారథి రెడ్డి, ఛైర్మన్ (హెటిరో డ్రగ్స్) - బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ లార్జ్ స్కేల్ (సుధాకర్ రెడ్డి, హెటిరో గ్రూప్ డైరెక్టర్)



హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న హెటిరో ఫార్మాస్యూటికల్స్ తమ విభిన్నమైన ఉత్పత్తులతో పరిశోధన, అభివృద్ధి, మార్కెటింగ్ పరంగా దేశవిదేశాల్లో విశేషమైన గుర్తింపు పొందింది. ప్రపంచంలోనే అత్యధికంగా యాంటీ రెట్రోవైరల్ డ్రగ్ ఉత్పత్తి చేస్తున్న ఈ ఫార్మా కంపెనీ హెచ్‌ఐవీ చికిత్సలో వినియోగించే డ్రగ్స్‌ను వందకు పైగా దేశాలకు ఎగుమతి చేస్తోంది. స్వైన్‌ఫ్లూ, కోవిడ్ చికిత్సలో వినియోగించిన ఔషధాలను పెద్దమొత్తంలో ఉత్పత్తిచేసి రికార్డు సృష్టించింది. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఔషధాల ఉత్పత్తికి అంకితమై, విశేష కృషి చేస్తున్న హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ డా. బి.పార్థసారథి రెడ్డిని బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ లార్జ్‌స్కేల్ అవార్డుతో సత్కరించింది సాక్షి.

స్పందన: (సుధాకర్ రెడ్డి, డైరెక్టర్, అవార్డు అందుకున్నారు)
మా వంతు సామాజిక బాధ్యతగా ప్రజలకు అవసరమైన ఔషధాల తయారీలో ముందుంటున్నాం. అదే నిబద్ధతతో ప్రయోగాలను కొనసాగిస్తూ మందులను తక్కువ ధరకు అందించడానికి ప్రయత్నిస్తాం.

సునీల్ యల్లాప్రగడ | బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ (స్మాల్, మీడియమ్)



కాంపోజిట్ మెటీరియల్స్‌తో సరికొత్త ప్రొడక్ట్స్ తయారు చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది ట్రియోవిజన్ కాంపోజిట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్. రైల్వేస్, ఆటోమోటివ్, విండ్, మెరైన్, డిఫెన్స్ తదితర సంస్థలకు అవసరమైన డిజైన్, టూలింగ్, కాంపోజిట్ ప్రొడక్ట్స్ సరఫరా చేస్తోంది. ట్రియోవిజన్ ఉత్పత్తులు కఠినమైన వాతావరణ పరిస్థితులను కూడా తట్టుకుంటాయి. రసాయనాలు, మంటల నుంచి రక్షణ కల్పిస్తాయి. తుప్పుపట్టవు. దేశీయంగానే కాకుండా గ్రీస్, యుఏఈ, నైజీరియా తదితర దేశాలకూ తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది ట్రియోవిజన్. కాంపోజిట్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో వినూత్నమైన ప్రయోగాలు చేస్తూ దేశవిదేశాల్లో వేగంగా విస్తరిస్తున్న ట్రియోవిజన్ కాంపోజిట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత సునీల్ యల్లాప్రగడను సాక్షి స్మాల్ / మీడియం స్కేల్ – బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ – అవార్డు వరించింది.

పురస్కార గ్రహీత స్పందన: మేం తయారుచేస్తున్న ఉత్పత్తులను స్వదేశంలోనే కాదు విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నాం. మా కృషిని గుర్తించి బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్ అవార్డుతో సాక్షి మీడియా సంస్థ సత్కరించడం చాలా గొప్ప అనుభూతిని ఇచ్చింది.

కొమెర అంకారావు (జాజి) | ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ (ఇండివిడ్యువల్)



పల్నాడు ప్రాంతానికి చెందిన కొమెర అంకారావుకు విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే రోజూ అడవికి వెళ్లి విత్తనాలు చల్లడం... మొక్కలు నాటడం అలవాటు. అడవిలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరేయడం, వేసవిలో మొక్కలకు నీళ్లుపోసి సంరక్షించడం, వారంలో నాలుగు రోజులు అడవుల్లోనే సంచరించడం, రెండురోజులు పర్యావరణం పట్ల పిల్లల్లో అవగాహన కల్పించడం అభిరుచులు. తన పొలంలో సేంద్రియ పద్ధతిలో పంట పండించి పక్షులకు ఆహారంగా వదిలేస్తారు. అంకారావు నిస్వార్థ సేవకుగాను పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వరించాయి. వన్యప్రేమికుడైన అంకారావు ఉరఫ్ జాజిని ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ – ఇండివిడ్యువల్ అవార్డుతో సత్కరించింది సాక్షి.

పురస్కార గ్రహీత స్పందన: ఈ పని చేస్తే అవార్డులు వస్తాయని కూడా తెలియదు. సుచిర్ ఇండియా నుంచి సంకల్పతార, దయానంద సరస్వతి సంస్థ నుంచి వృక్షమిత్ర, చెన్నై ప్రైవేట్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పురస్కారాలందుకున్నాను. అవార్డులు వస్తాయని పనిచేయలేదు. అవార్డులు రాకపోయినా పని ఆపను.

నెక్స్‌ఎరా ఎనర్జీ రీసోర్సెస్ | ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ (కార్పొరేట్) (ఎమ్.వెంకట నారాయణ రెడ్డి, సీఈవో)



వ్యర్థాల నుంచి ఎనర్జీని ఉత్పత్తి చేయడం, బయో ఇంధనం, సౌరశక్తి ఆధారిత పునరుత్పాదక ఎనర్జీ ప్రాజెక్టులను నిర్వహించడం నెక్స్ ఎరా ఎనర్జీ రీసోర్సెస్ సంస్థ ప్రధాన ఉద్దేశం. వాతావరణ మార్పులను నియంత్రిస్తూ... క్లీన్‌ఎనర్జీతో ఈ సంస్థ పలు వినూత్న కార్యక్రమాలు చేపట్టింది. పునరుత్పాదక ఇంధన పరిజ్ఞానానికి సంబంధించి శిక్షణాకోర్సుల నిర్వహణతోపాటు ఆపరేటర్లు, టెక్నీషియన్లకు అవసరమైన శిక్షణ అందిస్తోంది. వ్యర్థాల నుంచి ఇంధన ఉత్పత్తి, సోలార్ ఆఫ్- గ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసింది ఈ సంస్థ. ప్రకృతి వనరుల సద్వినియోగంతో సామాజిక, ఆర్థిక, వ్యవసాయ అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందిస్తున్న నెక్స్‌ట్ ఎరా ఎనర్జీ రీసోర్సెస్ ప్రతినిధి ఎస్. వెంకట నారాయణరెడ్డిని ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ – కార్పొరేట్ అవార్డ్‌తో సత్కరించింది సాక్షి.

పురస్కార గ్రహీత స్పందన: సాక్షి సంస్థ మా సర్వీస్‌ను గుర్తించి అవార్డు ఇవ్వడం ఊహించని సంతోషం. సేవ చేసే వారిని గుర్తించి గౌరవించడం పెద్ద బాధ్యత. సాక్షి అంత పెద్ద బాధ్యతను నిరంతరాయంగా నిర్వహించడం అభినందనీయం.

రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ | ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్జర్వేషన్ (ఎన్జీఓ) (ఉదయ్ పిలాని, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్)



పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించింది రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్. హానికారకమైన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం, వాటిని రీ సైక్లింగ్ చేయడం అనే బృహత్కార్యాన్ని తన భుజాన వేసుకుంది ఈ క్లబ్. గత పదేళ్లుగా విశాఖలోని బీచ్, అపార్ట్‌మెంట్స్, మార్కెట్ ప్రాంతాల్లో ఇండియా యూత్ ఫర్ సొసైటీతో కలిసి జీవీఎం సహకారంతో ఒక ప్రాసెసింగ్ ప్రాజెక్ట్‌ను నిర్వహిస్తోంది. వీరు నిర్వహిస్తున్న అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్, సెమినార్స్, వర్క్‌షాప్స్ ఫలితంగా ప్రజల్లో ఆశాజనకమైన మార్పు అంకురిస్తోంది. పుడమితల్లిని కాపాడుకునేందుకు తోడ్పాటునందిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ తరఫున ఉదయ్ పిలానిని ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంట్ కన్సర్వేషన్ – ఎన్జీవో అవార్డ్‌తో సత్కరించింది సాక్షి.

పురస్కార గ్రహీత స్పందన: పర్యావరణంపై చూపే ప్రేమ ఈ రోజు ఇంతమంది ముందుకు తీసుకువచ్చింది. సాక్షి ఎక్సలెన్స్ అవార్డు సత్కారం మా రోటరీ క్లబ్‌కు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ఈ అవార్డు ఒక మైల్‌స్టోన్ లాంటిది.

డాక్టర్ చినబాబు సుంకవల్లి | ఎక్సలెన్స్ ఇన్ హెల్త్‌కేర్



క్యాన్సర్ సోకి ఖరీదైన వైద్యం చేయించుకోలేక ప్రాణాల మీద ఆశ వదిలేసుకున్నవారికి నేనున్నానని భరోసా కల్పిస్తున్నారు డాక్టర్ చినబాబు సుంకవల్లి. ముందస్తు రోగ నిర్ధారణ పరీక్షలతో క్యాన్సర్ ముప్పు తప్పించవచ్చనే ఆలోచనతో 2013లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఆర్థికస్తోమత లేని రోగులకు అవసరమైన వైద్యం అందించి వారికి కొత్త జీవితాన్ని అందిస్తున్నారు. మురికివాడలు, పల్లెలు, పట్టణాలు, గిరిజన తండాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్స్ నిర్వహిస్తూ వ్యాధిపై అవగాహన కల్పిస్తోంది ఈ ఫౌండేషన్. ఈ సంవత్సరం ఇప్పటివరకు సుమారు లక్షమందికి వైద్య పరీక్షలు చేశారు. క్యాన్సర్ రోగులకు తనవంతు సేవ చేస్తున్న సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ చినబాబు సుంకవల్లిని సాక్షి ఎక్సలెన్స్ ఇన్ హెల్త్ కేర్ అవార్డ్‌తో పురస్కరించింది.

పురస్కార గ్రహీత స్పందన: వైద్యరంగంలో చికిత్స మాత్రమే కాదు, అంతకుమించిన సేవలు కూడా ఉంటాయి. ముఖ్యంగా క్యాన్సర్ రోగులకు ధైర్యం చెప్పి సాంత్వన కలిగించడం, క్యాన్సర్ స్క్రీనింగ్ గురించి చైతన్యవంతం చేయడం వంటివి. మా సేవలను గుర్తించి సాక్షి ఇచ్చిన ఈ అవార్డు రెట్టించిన ఉత్సాహంతో పని చేయడానికి దోహదం చేస్తుంది.

నెలకుర్తి సిక్కిరెడ్డి | యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ (స్పోర్ట్స్)



తన ఆటతీరుతో జాతీయ.. అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్న నెలకుర్తి సిక్కిరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు. తల్లి గృహిణి. బాల్యం నుంచి క్రీడలపై కూతురికి ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించారు పేరెంట్స్. ఆమెకు బ్యాడ్మింటన్‌లో మెళకువలు నేర్పించేందుకు పుల్లెల గోపీచంద్ అకాడమీలో చేర్పించారు. అక్కడ ఆటలో కఠోరమైన శిక్షణ తీసుకున్న సిక్కిరెడ్డి స్వల్పకాలంలోనే ప్రపంచస్థాయి క్రీడాకారిణిగా ఎదిగింది. 2007లో కెరీర్‌లో తొలి అంతర్జాతీయ జూనియర్ ప్రపంచ కప్ పోటీలో పాల్గొంది. బ్యాడ్మింటన్ లో విశేష ప్రతిభ చూపిన సిక్కిరెడ్డిని కేంద్రప్రభుత్వం అర్జున అవార్డుతో సత్కరించింది. తనకిష్టమైన క్రీడల్లో సత్తా చాటుతూ ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్న సిక్కిరెడ్డిని సాక్షి ఎక్సలెన్స్ యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ – స్పోర్ట్స్ అవార్డు వరించింది.

పురస్కార గ్రహీత స్పందన: చెప్పలేనంత ఆనందంగా ఉంది. నేను కెరీర్ మొదలు పెట్టిన తొలిరోజుల్లో ప్రారంభమైన సాక్షి, మొదటి నుంచి నాకు ప్రోత్సాహాన్నిస్తోంది. ప్రతి అవార్డూ దేనికదే ప్రత్యేకం. దేని గొప్పతనం దానిదే. సాక్షి పురస్కారం అర్జున అవార్డు మరోసారి అందుకున్నంత ఆనందాన్నిస్తోంది.

కృష్ణ కుమ్మరి | యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్


జెనిఫర్ లార్సన్ (యు.ఎస్. కాన్సల్ జనరల్, హైదరాబాద్) నుంచి అవార్డు స్వీకరిస్తున్న కృష్ణ కుమ్మరి

ఇస్రోలో సైంటిస్ట్‌గా చేరి తన కల నెరవేర్చుకున్నాడు యువశాస్త్రవేత్త కృష్ణ కుమ్మరి. స్వగ్రామం జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవల్లి. తల్లిదండ్రులు లక్ష్మీదేవి, మద్దిలేటి. కూలిపనే వారి జీవనాధారం. ఒకవైపు పేదరికం...దానికితోడు చిన్నతనంలో సోకిన పోలియో. టెన్త్ వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన కృష్ణ... తిరుపతిలో డిప్లొమో, హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసి క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం సాధించారు. ఇక చాలు అనుకోలేదు... 2018లో ఇస్రోలో సైంటిస్ట్‌గా చేరారు. చంద్రయాన్ – 3 ప్రాజెక్టులో పనిచేసే అవకాశం లభించింది. గ్రౌండ్ డేటా ప్రాసెసింగ్ విభాగంలో పనిచేసి ప్రాజెక్ట్ విజయవంతం కావడానికి దోహదపడ్డాడు కృష్ణ. చంద్రయాన్ 3 ప్రయోగంతో దేశప్రతిష్ఠను ఇనుమడింపచేసిన శాస్త్రవేత్తల బృందంలో ఒకరైన కృష్ణని యంగ్ అచీవర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో సత్కరించింది సాక్షి మీడియా గ్రూప్.

పురస్కార గ్రహీత స్పందన: ఒక కుగ్రామంలో పుట్టి పెరిగిన నేను, ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటూ ఇస్రో వరకు వెళ్లాను. కానీ, అవార్డులు నన్ను వరిస్తాయని ఊహించలేదు. ఇంత గొప్ప వేదికపైన సాక్షి ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.

స్వర్గీయ సి.ఆర్. రావు | తెలుగు ఎన్నారై ఆఫ్ ద ఇయర్


డాక్టర్ యు.యుగంధర్

పద్మ విభూషణ్ డాక్టర్ కల్యంపూడి రాధాకృష్ణ రావ్... కర్ణాటకలోని బళ్లారి జిల్లా హడగళిలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ కోల్‌కతాలో ఎం.ఎ. స్టాటిస్టిక్స్ చదివి... కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో డైరెక్టర్‌గానూ, అనంతరం అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ బఫెలోలో రీసెర్చ్ ప్రొఫెసర్‌గానూ సేవలందించారు. 477 పరిశోధన పత్రాలను సమర్పించి 19 దేశాల నుంచి 39 డాక్టరేట్లు అందుకున్నారు. అమెరికా అత్యున్నత నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారాన్ని అందుకున్నారు. భట్నాగర్ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. గణాంక శాస్త్రంలో విప్లవాత్మకమైన ఆలోచనలకు బీజం వేసినందుకు ఆ రంగంలో నోబెల్ బహుమతికి సమానమైన ఇంటర్నేషనల్ ప్రైజ్ ఆఫ్ స్టాటిస్టిక్స్–2023 అవార్డును అందుకున్నారు సీఆర్ రావు. 102 ఏళ్ల వయసులో ఇటీవలే తుదిశ్వాస విడిచారు. గణాంక శాస్త్రంలో ఆయన అందించిన విశేషమైన సేవలను స్మరించుకుంటూ ఎక్సలెన్స్ ఇన్ ఎన్‌ఆర్‌ఐ అవార్డ్‌తో గౌరవించింది సాక్షి మీడియా గ్రూప్. డాక్టర్ సిఆర్ రావు మేనల్లుడు డాక్టర్ యు.యుగంధర్ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ -ఏఐఎమ్ఎస్‌సిఎస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ క్యాంపస్) అవార్డును స్వీకరించారు.


● రోజా రమణికి జీవన సాఫల్య పురస్కారం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, వై.ఎస్. భారతీ రెడ్డి. చిత్రంలో రోజా రమణి భర్త చక్రపాణి


● నమ్రతా శిరోద్కర్


● కైకాల లక్ష్మీనారాయణ, శ్యామలా దేవి, కాశీనాథుని నాగేంద్రనాథ్, వాడ్రేవు పద్మావతీ దేవి, వై.ఎస్. భారతీ రెడ్డి, స్రవంతి, ఆదిశేషగిరి రావు

ఆనందం.. భావోద్వేగం 'సాక్షి'గా...

ప్రతిభను గుర్తించి ఇచ్చే అవార్డు ఎవరికైనా బోలెడంత ఆనందాన్నిస్తుంది. ఎక్సలెన్స్‌ని అభినందిస్తూ 'సాక్షి' మీడియా గ్రూప్ పలువురు చిత్రరంగ ప్రతిభావంతులకు 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డులు అందించినప్పుడు అవార్డు గ్రహీతల్లో ఆ ఆనందమే కనిపించింది.
నవంబర్ 16న 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డుల వేడుక ఆనందం, భావోద్వేగాలతో సంబరంగా జరిగింది. ఆ వేడుక విశేషాలు ఈ విధంగా...


● భారతీ సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, నిర్మాత 'దిల్' రాజు నుంచి అవార్డు అందుకుంటున్న నిర్మాత అభిషేక్ అగర్వాల్


● భీమ్స్


● విమల్ కృష్ణ


● వీవీ వినాయక్ నుంచి అవార్డు అందుకుంటున్న కాసర్ల శ్యామ్


● వీబీటీ యూనివర్సిటీ (ఏపీ) వైస్ చాన్స్‌లర్ డా. ఎస్వీ కోటారెడ్డి, శ్యామలాదేవి నుంచి అవార్డు అందుకుంటున్న మోహనా భోగరాజు


● ఆశిష్ రెడ్డి


● శశికిరణ్ తిక్క

మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది. ఎందుకంటే నా తొలి చిత్రం 'భక్త ప్రహ్లాద' విడుదలై 55 ఏళ్లయిన సందర్భంగా ఈ పురస్కారాన్ని అందుకుంటున్నాను. కళలు, కళాకారుల పట్ల 'సాక్షి' ఎంతో ఔన్నత్యంతో వ్యవహరిస్తుందనడానికి ప్రతీక ఈ పురస్కారాలు. ఇంతకాలం ఇండస్ట్రీలో ఉన్నందుకు నాకు దక్కిన ఈ గౌరవం నన్నెంతో సంతోషపరిచింది.
– ప్రముఖ నటి, డబ్బింగ్ ఆర్టిస్ట్ రోజా రమణి (జీవన సాఫల్య పురస్కారం)

★★★

నా భర్త మహేశ్ (మోస్ట్ పాపులర్ యాక్టర్ – 'సర్కారువారి పాట') గారి తరపున 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డు అందుకోవడం గౌరవంగా భావిస్తున్నాను. భారతిగారికి, 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డు గ్రూప్‌కి, జ్యూరీ మెంబర్స్‌కి థ్యాంక్స్. ఈ గుర్తింపు, గౌరవం ఇచ్చిన మా ఫ్యాన్స్‌కి కృతజ్ఞతలు. మీ అభిమానం ఎప్పుడూ ఇలాగే ఉండాలి.
– నమ్రతా శిరోద్కర్

★★★

'సాక్షి ఎక్సలెన్స్' అవార్డులవేడుకకు నేను హాజరు కావడం ఇదే తొలిసారి. నైన్త్ ఎడిషన్ రన్ చేస్తున్నందుకు శుభాకాంక్షలు. భారతీ మేడమ్‌కి, 'సాక్షి'కి ధన్యవాదాలు. 'దిల్' రాజు అన్న గారి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం మోర్ స్పెషల్.
– నిర్మాత అభిషేక్ అగర్వాల్ (క్రిటికల్లీ అక్లైమ్డ్ మూవీ – 'కార్తికేయ 2')

★★★


● 'నీ జీనూ ప్యాంటు చూసి బుల్లెమ్మో...' పాటకు భార్య జుబైదాతో కలిసి స్టెప్పులేసిన అలీ



కృష్ణగారు 'అందరూ బాగుండాలి.. అందులో నేనుండాలి' సినిమా చూసి, నన్ను ఇంటికి పిలిస్తే వెళ్లాను. 'నీ సినిమా చూశానయ్యా.. బాగా చేశావ్. నువ్వు కూడా చాలా అందంగా ఉన్నావ్' అన్నారు. 'మీ అందం ముందు మాది ఎంత సార్.. మీరు సిమ్లా ఆపిల్‌లా ఉంటారు' అని నేను అనగానే ఆయన మురిసిపోయారు. అలాంటి కృష్ణగారి తమ్ముడు ఆది శేషగిరిరావుగారి చేతుల మీదుగా అవార్డు అందుకుంటానని అనుకోలేదు. భారతిగారికి, 'సాక్షి ఎక్స్‌లెన్స్' అవార్డ్స్‌కి థ్యాంక్స్. మా సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ అవార్డు నా ఒక్కడిదే కాదు.. నా టీమ్ అందరిదీ.
– అలీ (పాపులర్ ఓటీటీ ఫిల్మ్ – ('అందరూ బాగుండాలి..అందులో నేనుండాలి')

ఈ అవార్డు గురించి మాట్లాడే ముందు నేను ఓ ఎమోషనల్ ఘటన గురించి చెబుతాను. 'బెంగాల్ టైగర్' సినిమా చేసిన తర్వాత నా చేతిలో సినిమాలు లేనప్పుడు, నేను ఆల్మోస్ట్ చివరి దశలో ఉన్నప్పుడు తిరిగి నన్ను ప్రథమ దశకు చేర్చిన నా హీరో, రవి తేజగారికి ఈ వేదికపై నుంచి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నాను. ఈ అవార్డుని నేను ఆయనకు అంకితం చేస్తున్నాను. ఏం చేయాలో తెలియని ఓ దిక్కు తోచని స్థితిలో నేను ఉన్నప్పుడు, ఇక జీవనం కొనసాగించడం చాలా దుర్లభమేమో అనే స్థితిలో... నేను, నా ఫ్యామిలీ ఈ భూమి నుంచి, జనం నుంచి దూరం కావాలని.. ఓ సెల్ఫీ వీడియో తీసుకున్నటువంటి బాధాకరమైన ఘటన అది. ఆ తర్వాతి రోజు రవితేజగారు ఫోన్ చేసి, 'ఎక్కడ ఉన్నావ్' అన్నారు. 'ఇంట్లో ఉన్నాను సార్' అన్నాను. 'వెళ్లి సినిమా చెయ్' అన్నారు. ఆ సినిమా పేరు 'ధమాకా'. నేను, నా కుటుంబం ఈ రోజు సజీవంగా ఉన్నామంటే దానికి కారణం మాస్ మహారాజా రవితేజ సార్. 'సాక్షి' టీవీతో నాకు మంచి అనుబంధం ఉంది. ఎన్నో పాటలు రాశాను. జగన్‌మోహన్ రెడ్డిగారికి అంకితం చేశాను. అలా నన్ను ప్రోత్సహించినందుకు, జగన్ సార్‌కి, 'సాక్షి' మీడియాకి రుణపడి ఉన్నాను.
– భీమ్స్ (పాపులర్ మ్యూజిక్ డైరెక్టర్ – 'ధమాకా')

★★★



"ఇటీవలే ధనలక్ష్మి (మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్ తల్లి) గారితో ఓ గంట మాట్లాడాను. ఏంటి శేష్.. నెలకు ఒకసారే మాట్లాడుతున్నావ్.. రెండు నెలలకు ఒకసారే కలుస్తున్నావ్ అన్నారు. బెంగళూరుకు ఏదో ఒక బహుమతితో వస్తానమ్మా అన్నాను. ఈ 'సాక్షి' అవార్డు ఓ చక్కని బహుమతి. కొన్ని రోజుల్లో బెంగళూరు వెళ్తున్నాను. సందీప్ అమ్మగారికి ఈ అవార్డు ఇస్తాను. సందీప్ ఉన్నికృష్ణన్ చేసిన త్యాగానికి ఇదొక చిన్న అభినందనలాంటిది. ఆయన దేశం కోసం చేసిన సేవలకు, త్యాగంతో దేశాన్ని నిలబెట్టిన దానికి నేను ఎప్పుడూ థ్యాంక్‌ఫుల్‌గా ఉంటాను. అమితాబ్ బచ్చన్, రజనీకాంత్‌గార్లకు ఫ్యాన్స్ ఎలా ఉంటారో.. అలా నేను సందీప్‌గారికి అభిమానిని. ఆయన మంచి మానవతావాది. నన్ను ఆశీర్వదించినందుకు థ్యాంక్యూ సార్.. జై హింద్. 'మేజర్'కి నాకు అవకాశం కల్పించిన మహేశ్ సార్, నమ్రత మేడమ్‌లకు, 'మేజర్'ను ప్రారంభించిన నిర్మాత అనురాగ్‌కు, ఈ జర్నీని నిజం చేసిన దర్శకుడు శశికి థ్యాంక్స్.
– అడివి శేష్ (జ్యూరీ స్పెషల్ అవార్డు – 'మేజర్')

ఈ రోజు ఇంతమంది పెద్దల ముందు 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉంది. ముఖ్యంగా ప్రభాస్‌గారంటే నాకు చాలా అభిమానం. అలాంటిది శ్యామలాదేవిగారి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం మరింత సంతోషంగా ఉంది. 'బింబిసార'లో ఈ పాట (నీతో ఉంటే చాలు...) పాడే అవకాశం ఇచ్చిన సంగీత దర్శకుడు కీరవాణి గారికి థ్యాంక్స్. 'సాక్షి' అవార్డు నాకు చాలా స్ఫూర్తినిస్తుంది.. యాజమాన్యానికి ధన్యవాదాలు.
– మోహనా భోగరాజు (మోస్ట్ పాపులర్ సింగర్)

★★★

ఇది నా తొలి అవార్డు. నేను ఎన్ని సినిమాలు తీసినా, ఎన్ని అవార్డులు గెలుచుకున్నా సరే.. 'డీజే టిల్లు', ఈ అవార్డు నాకు స్పెషల్. ఈ సినిమాను మేం కరోనా టైమ్‌లో చిత్రీకరించాం. చాలామంది వారి వ్యక్తిగత జీవితాలను పక్కనపెట్టారు. మానసికంగా కాస్త ఒత్తిడికి లోనైనా వంద శాతం ఎఫర్ట్స్ పెట్టారు. వాళ్లు ఆ విధంగా ఎఫర్ట్స్ పెట్టక పోయినట్లయితే ఈ అవార్డుతో నేను ఇప్పుడు ఇక్కడ నిల్చునేవాణ్ణి కాను. వారందరికీ థ్యాంక్స్. 'ఏంటి మీ అబ్బాయి పదేళ్లుగా ఖాళీగా ఉన్నాడా?' అనే మా చుట్టు పక్కలవారి ప్రశ్నలను భరిస్తూ, నన్ను ప్రోత్సహించిన నా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నేను ఈ కథను చెప్పినప్పుడు, ఈ కథను, నాలోని పిచ్చిని నమ్మి చాన్స్ ఇచ్చిన సిద్ధుకు, నిర్మాతలు చినబాబుగారు, వంశీ అన్న, ముఖ్యంగా త్రివిక్రమ్‌గారికి ధన్యవాదాలు.
– విమల్‌కృష్ణ (డెబ్యూడెంట్ డైరెక్టర్ – 'డీజే టిల్లు)

★★★

"నాకు వచ్చిన తొలి అవార్డు ఇది. ప్రతిష్ఠాత్మక అవార్డు ఇచ్చిన 'సాక్షి'కి ధన్యవాదాలు. పాట తల్లి కొంగు పట్టుకుని వరంగల్ నుంచి హైదరాబాద్ వచ్చాను. నన్ను ఆదరించిన సినీ రంగం, అభిమానించిన ప్రేక్షకులు, నాకు అవకాశాలిచ్చి ప్రోత్సహించిన దర్శక-నిర్మాతలు, హీరోలు.. సంగీత దర్శకులు... అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. 'డీజే టిల్లు'లో నాకు పాట రాసే అవకాశం ఇచ్చిన సంగీత దర్శకుడు రామ్ మిరియాల, దర్శకుడు విమల్ కృష్ణ, హీరో సిద్ధు, నిర్మాతలు చినబాబు, వంశీగార్లకు కృతజ్ఞతలు. మరిన్ని మంచి పాటలు రాస్తాను.
– కాసర్ల శ్యామ్ (మోస్ట్ పాపులర్ లిరిసిస్ట్ – 'డీజే టిల్లు' టైటిల్ సాంగ్)

★★★



నన్ను ఈ వేడుకకు ఆహ్వానించినందుకు 'సాక్షి' టీమ్‌కు ధన్యవాదాలు. విజేతలకు శుభాకాంక్షలు. రెండేళ్లుగా క్యాన్సర్ ట్రీట్‌మెంట్ తీసుకున్నాను. క్యాన్సర్‌తో పోరాడాను. ఇప్పుడు నార్మల్‌గా ఉంది. ఈ వేదిక పై ఉండటం సంతోషంగా ఉంది. త్వరలోనే యాక్టింగ్ స్టార్ట్ చేస్తాను. కెమెరాపై నాకున్న ప్రేమే నన్ను ముందుకు నడిపిస్తుంటుంది. మా అమ్మగారి జ్ఞాపకార్థం ఇటీవలే నేను 'యామిని క్యాన్సర్ ఫౌండేషన్'ను ఆరంభించాను. మహిళల ఆరోగ్యం, జెనెటిక్ కాన్సర్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తాం.
– నటి హంసానందిని

ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన 'సాక్షి' టీమ్‌కు ధన్యవాదాలు. నా కెరీర్‌లో తొలి సినిమా 'రౌడీ బాయ్స్' నాకు స్పెషల్ ఫిల్మ్. రాజు ('దిల్' రాజు) గారికి థ్యాంక్స్. నా తొలి సినిమాకు దర్శకుడు హర్ష కొనుగంటి, అనుపమా పరమేశ్వరన్ చాలా సపోర్ట్ చేశారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్ అన్న చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది.
– ఆశిష్ రెడ్డి (డెబ్యూడెంట్ లీడ్ యాక్టర్ – 'రౌడీ బాయ్స్')



అవార్డ్స్ ఫంక్షన్స్‌లో గ్రహీతలు అవార్డులు తీసుకున్నప్పుడు ఎమోషనల్ స్పీచ్‌లు ఇస్తే.. దీనికి ఎందుకు ఇంత చేస్తున్నారు? అనుకునేదాన్ని. అలా అనుకున్నందుకు ఇప్పుడు గిల్టీగా ఫీలవుతున్నాను. ఇప్పుడు ఇలా ఓ వేదికపై అవార్డు తీసుకుంటుంటే.. అవార్డులు ఎంత ప్రత్యేకమో తెలుస్తోంది. ఈ అవార్డుతో 'మసూద' సినిమాను నాకు మరింత స్పెషల్‌గా చేసిన 'సాక్షి'కి, భారతి మేడమ్‌కి ధన్యవాదాలు. 'గంగోత్రి' సినిమా (చైల్డ్ ఆర్టిస్ట్) విడుదలై 20 ఏళ్లయింది. ఇప్పుడు బెస్ట్ డెబ్యూడెంట్ లీడ్ యాక్ట్రస్ అవార్డు తీసుకున్నాను. మా దర్శకుడు సాయికిరణ్, తిరువీర్, నిర్మాత రాహుల్‌గార్లు.. ఇలా టీమ్ అందరికీ థ్యాంక్స్. 'మసూద'కు ప్రేక్షకులు ఇచ్చిన ఆదరణ మాకు ప్రోత్సాహాన్నిచ్చింది.
– కావ్యా కల్యాణ్‌రామ్

★★★

"మా టీమ్ అందరికీ 'మేజర్' ఎమోషనల్ మూవీ. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో, రిలీజ్ సమయంలో ఎలాంటి ఎమోషన్‌తో ఉన్నామో.. ఇప్పుడూ అదే ఎమోషన్‌తో ఉన్నాం. గ్రేట్ సోల్జర్‌కు మేం చేయగలిగిన ట్రిబ్యూట్‌గా ఈ సినిమా చేశాం. మహేశ్‌బాబుగారు, నమ్రత మేడమ్, శరత్, అనురాగ్, సోనీ పిక్చర్స్‌కు ధన్యవాదాలు. ముఖ్యంగా నా స్నేహితుడు హీరో అడివి శేష్‌కు. వీరందరూ 'మేజర్' సినిమాకు నన్ను దర్శకుడిగా ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు.
– శశికిరణ్ తిక్క (క్రిటికల్లీ అక్లైమ్డ్ డైరెక్టర్ – 'మేజర్')

గడచిన ఏడాది నుంచి ఈ ఏడాది వరకూ తెలుగు సినిమా రంగం ఎందరో ప్రముఖులను కోల్పోయింది. కళాతపస్వి కె. విశ్వనాథ్, ప్రజానటి జమున, సూపర్ స్టార్ కృష్ణ, రెబల్ స్టార్ కృష్ణంరాజు, నవరస నటనాసార్వభౌమ కైకాల సత్యనారాయణ, సీనియర్ నటులు శరత్‌బాబు, చంద్రమోహన్, చలపతిరావు, ఎం. బాలయ్య, ప్రముఖ నటుడు నందమూరి తారకరత్న, నటుడు-నిర్మాత రమేశ్‌బాబు, ప్రముఖ దర్శకుడు వి. సాగర్, రచయిత కందికొండ... ఇలా ఎందరో. వీరి మృతికి సంతాప సూచకంగా మౌనం పాటించి, నివాళులు అర్పించింది 'సాక్షి'. దివంగత ప్రముఖుల్లోని కొందరి కుటుంబ సభ్యులను ఆహ్వానించింది. ఈ ప్రత్యేక నివాళి కార్యక్రమంలో పాల్గొన్న వారి స్పందన...

ఈ రోజు మాకు చాలా సంతోషకరమైన రోజు. 'సాక్షి' సంస్థకి, భారతిగారికి మా కుటుంబ సభ్యులందరి తరపున కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. నాన్నగారితో పాటు ఇక్కడ వీడియోల్లో చాలా మంది పెద్దవాళ్లను చూపించారు. వారిని లేట్ (చనిపోయిన) అనలేం. వాళ్లు ఎప్పుడూ మనతోనే ఉన్నారు. మీరు ఇచ్చిన ఈ గౌరవం, ప్రోత్సాహం, ప్రేమ, అభిమానానికి మా కుటుంబంలోని అందరం మళ్లీ మళ్లీ 'సాక్షి'కి, భారతి గారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాం.
– కళాతపస్వి కె. విశ్వనాథ్ తనయుడు కాశీనాథుని నాగేంద్రనాథ్

ఈ అవార్డు కృష్ణగారిది. 'సాక్షి' యాజమాన్యానికి, ముఖ్యంగా భారతిగారికి, వారి టీమ్‌కి కృతజ్ఞతలు, అభినందనలు. 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డుల్లో ప్రతి ఏడాది ఒక విశిష్టత కనిపిస్తుంటుంది. కేవలం సినిమా వాళ్లకే కాకుండా ఎన్నో రంగాల వారికి అవార్డులు ఇవ్వడం సంతోషం. నేను ఎన్నో అవార్డు వేడుకలు చూశాను కానీ, తొలి నుంచి 'సాక్షి'లో వైవిధ్యం ఉంటుంది.. ఇందుకు హృదయపూర్వకంగా వారికి అభినందనలు.
– సూపర్‌స్టార్ కృష్ణ సోదరుడు, నిర్మాత జి. ఆదిశేషగిరి రావు

ఈ రోజు 'సాక్షి', భారతి గారు ఇంత అద్భుతమైన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. ఈ వేడుక నా మనసుకు బాగా దగ్గరైంది. ఈ ఏడాది సినీ రంగానికి చాలా పెద్ద నష్టం జరిగింది. అమ్మ కూడా ఈ ఏడాది దూరం అయిపోయారు. 'నా కళ్ల ముందే ఇంతమంది వెళ్లిపోతున్నారు.. నా టైమ్ ఎప్పుడొస్తుందో' అంటుండేవారు అమ్మ. అంతేకాదు.. అమ్మ మరో మాట కూడా అనేవారు. 'ఒక ఆర్టిస్ట్‌కి మరణం ఎప్పుడూ ఉండదు.. తరతరాలుగా వాళ్లని ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటారు' అని. 'సాక్షి' అవార్డు అనేది ఆమెకు నిజమైన నివాళి. థ్యాంక్యూ టు సాక్షి.
– ప్రజానటి జమున కుమార్తె స్రవంతి

ఐదేళ్ల వెనక్కి వెళితే.. కృష్ణంరాజుగారు, నేను ఇదే వేదికని అలంకరించాం. ఆయనకి భారతిగారు 'సాక్షి ఎక్సలెన్స్' అవార్డు ఇచ్చారు. అలాగే కృష్ణంరాజుగారి చేతుల మీదుగా రామ్‌చరణ్‌కి, మరికొందరికి అవార్డులు ఇప్పించారు భారతి గారు. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మరచిపోలేం. ఈ రోజు నిజంగా నాకు చాలా ఆనందంగా ఉంది. నటీనటులకు మరణం లేదు.. ఎందుకంటే ఎంతోమంది అభిమానులను, వారసులను, కుటుంబ సభ్యులను సంపాదించుకున్నారు. వీళ్లందరిలోనూ వాళ్లు ఉంటారు. కృష్ణంరాజు, కృష్ణ, వైఎస్ రాజశేఖర రెడ్డిగార్లు... వీళ్లందరికీ మరణం లేదు. అన్ని రంగాల్లో ఉన్న ప్రతిభావంతులను గుర్తించి, వారిని సత్కరించడం భారతిగారి గొప్పతనం.. సంస్కారం. వైఎస్ రాజశేఖర రెడ్డి.. కృష్ణంరాజుగార్ల మధ్య ఎంతో అనుబంధం ఉంది. కృష్ణంరాజుగారి ఆశయాలు ఎన్నో ఉన్నాయి.. ఆయన వారసుడిగా వాటన్నింటినీ ముందుకు తీసుకెళతాడు మా ప్రభాస్. అలాగే కృష్ణగారి అబ్బాయి మహేశ్ బాబు కూడా ఎంతో మంది చిన్నారుల వైద్యానికి సాయం చేస్తున్నారు. ఇలా వాళ్ల వారసులు మనలోనే ఉన్నారు కాబట్టి వారికి మరణం లేదు. 'ఒక పత్రికను నడపడం అంటే మామూలు విషయం కాదు.. ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయి. అలాంటిది భారతిగారు చాలా సింపుల్‌గా ఉంటూ ఆ సంస్థని ఎంతో ముందుకు తీసుకెళ్లారు.. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి' అంటుండేవారు కృష్ణంరాజు గారు. ఈ సంస్థని మరింత ముందుకు తీసుకెళ్లాలని భారతిగారిని కోరుతున్నాను.
– రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి

అందరికీ నమస్కారం. నాన్నగారికి ఈ అవార్డు ఇచ్చినందుకు భారతిగారికి, 'సాక్షి'కి అభినందనలు తెలుపుకుంటున్నాను.
– కైకాల సత్యనారాయణ తనయుడు కైకాల లక్ష్మీనారాయణ

'సాక్షి' అవార్డుల వేడుకలో పలువురు ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. వారి స్పందన ఈ విధంగా..

అందర్నీ ప్రోత్సహిస్తూ ఎన్నో ఏళ్లుగా అవార్డులు ఇస్తున్న 'సాక్షి' యాజమాన్యానికి, ముఖ్యంగా భారతిగారికి ధన్యవాదాలు. కళాకారులైనా, సంఘ సేవకులైనా.. అవార్డులనేవి ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. ఆ ఆనందాన్ని ప్రతి ఏడాది అందరికీ పంచుతున్న 'సాక్షి'కి అభినందనలు.
– దర్శకుడు వీవీ వినాయక్

విభిన్న రంగాలవారిని ఎంపిక చేసి, అవార్డులు ఇచ్చి, ప్రోత్సహిస్తున్నందుకు 'సాక్షి' యాజమాన్యానికి, భారతిగారికి థ్యాంక్స్. 'కశ్మీరీ ఫైల్స్'తో ఇండియా మొత్తం హల్‌చల్ చేసిన నిర్మాత అభిషేక్ అగర్వాల్ మా కంటే ఎంతో ముందున్నాడు. గ్రేట్ ఫిల్మ్ 'మేజర్'. ఇండియా మొత్తం 'మేజర్' సినిమాను అప్రిషియేట్ చేశారు. వీరితో పాటు ఇంకా అవార్డు అందుకున్న అందరికీ శుభాకాంక్షలు.
– నిర్మాత 'దిల్' రాజు



సాక్షి ఎక్సలెన్స్' అవార్డ్స్ వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉంది. అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు.
– నిర్మాత నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి)

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



2nd మ్యారేజ్ /CNB/ 43Y/ 5.6/ BA/ JOB/35K per month/ No Properties/ Hyd వరుడుకు అందమైన వధువు కావలెను. 8978315155 [H-793635]

క్రిస్టియన్ మాల/M.Tech/Govt. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్/ONGC/1.30 Lakhs. PM/ 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-13229]

గౌడ/M.Tech/C.Govt.స్టేషన్ మాస్టర్/ రైల్వే/80,000/-PM/6'ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-13229]

కుల ప్రసక్తి లేని, 37 సం॥ల బిజినెస్ చేస్తున్న వరుడికి రెండవ, విడో పిల్లలు ఉన్న వారైనా వధువు కావలెను. జౌరీ ప్రసక్తి లేదు. Ph: 6301055248, 7396730091 [HA-13229]

క్రిస్టియన్ మాదిగ/M.Tech/C.Govt. ఇన్స్‌పెక్టర్/కస్టమ్స్ Dept/80,000/-PM/6' ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-13229]

వడ్డెర/కట్న ప్రసక్తి లేదు /B.Tech / C. Govt. Asst. మేనేజర్ / SBI / 60,000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-13229]

SC మాల 43 ఒంటరి రెండవ బిజినెస్ / మంచి ఆస్తి ఇల్లు గల వరునికి 1వ లేదా 2వ వధువు (కుల పట్టింపు లేదు) కావలెను. ఫోన్: 8919914094. (డైరెక్ట్). [H-788498]

రజక/కట్న ప్రసక్తి లేదు/M.Tech/కెనరా బ్యాంక్ మేనేజర్/80000/-PM/ 5'9" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. 7013449343 [HA-13235]

రెడ్డి/5'3"/35yrs, Ph.D. Govt. Teacher /Well Settled. Own House/డిగ్రీ & PG చేసిన, అందమైన అమ్మాయి కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9908240768 [HA-13235]

పద్మశాలి/CNB/5'10"/ M.Tech (IIT) Gate All India 5th Rank, 1.5 Cr PA వరునికి తగిన వధువు కావలెను. Ph: 9381696641 [H-788166]

CNB క్రిస్టియన్ మాల 46 ఎరుపు, లేటు మ్యారేజ్, 3 Cr స్థిరాస్తి, Hyd లో ప్రైవేట్ సర్వేయర్‌కు తగిన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ 9948604039 [Y-1124143]

★★

రెడ్డి/28 సం॥/Fair / ప్రైవేట్ జాబ్ - B.Com / 1.5cr ప్రాపర్టీ గల వరునికి, కనీసం 10th ఇంటర్ చదివిన అందమైన వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు.9703378966 (నో బ్రోకర్స్) [A-784501]

కుల, కట్న ప్రసక్తి లేదు. డిగ్రీ/35 సం., 5'5" ఎత్తు బిజినెస్ చేస్తున్న వరుడికి డిగ్రీ ఆపైన చదివిన 1వ & 2వ వధువు కావలెను. (నో బ్రోకర్స్) (అర్జంట్) 9347908346, 8088801146. [B-1206373]

డైరెక్ట్/45/ప్రభుత్వ ఉద్యోగము చేయు చున్న వరుడికి కుల, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కోరకు కావలెను. డైరెక్ట్ - సెల్: 8341712438. [L-606281]

కమ్మ (ఏనయ్య)/ 43 వయస్సు/ 6.1 పొడవు/ మొదటిపెళ్ళి/ ఆస్తి 5 కోట్లు/ చదువు MIT/APPSC గ్రూపు-1 పాసైన అందమైన వరుడుకి వధువు కావలెను. Ph : 77609 49727, 72074 87220 [R-1151383]

బ్రాహ్మణులు, శాఖా పట్టింపులేదు. వయస్సు 30, 5.5H, Fair B.Tech., Job LNT, జీతం 50 వేలు, ఆస్తులు కలిగిన వరుడుకి వధువు కావలెను. Ph : 77949 11019 [R-1151837]

SC మాల వ: 28 (క్రిస్టియన్) రెండవ వివాహం వరుడికి వధువు కావలెను. కులంతో పట్టింపు లేదు. Native స్థలం : MVP కాలనీ, విశాఖపట్నం. జాబ్ : ప్రైవేట్ జ్యువెలర్, ఫ్లోర్ మేనేజర్. జీ : 30K. ఫోన్: 97046 54583, 99593 28053 [V-11785]

వరుడు కావలెను



బ్రాహ్మణ/47yr/5'4"/PG/ కుల పట్టింపులేదు / 2వ మ్యారేజ్/ఫెయిర్/Govt ఎంప్లాయి 70K (pm) & 2 సొంత ఇల్లులు కలిగి పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 7993666235 [H-793635]

MBA డైవర్సీ 2వ పెళ్లి 37 yrs Govt ఎంప్లాయ్ 2,50,000/- (pm) కులపట్టింపు లేని వెల్ సెటిల్డ్ అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్న) సంప్ర: 7386550413 [H-793635]

రెడ్డి/విడో/ఒంటరి/53Y/hyd lo డెయిరీ ఫామ్/ సొంత క్లాత్ షోరూం/మంచి ఆస్తి గల వధువుకి కుల,ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (మనీ సపోర్ట్) (నో బ్రోకర్స్) 7799083500, 7386660643 [H-793635]

కాపు/ విడో /32y / 5'4" / Fair / MA / Govt.లెక్చరర్ / 95,000/-PM/పిల్లలులేని వధువుకు తగిన వరుడు కావలెను. Ph : 6309344166 [H-787754]

కుల ప్రసక్తి లేదు/ విడో /49y / Dipam Officer/ 2 L PM/Own House/ 40 ఎ॥ ల్యాండ్స్ /కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7842769928 [H-787754]

రెడ్డి/ డైవర్సీ/26y/5'5"/Fair/BE, SWE / ప్రముఖ MNC కంపెనీలో జాబ్ చేస్తున్న పిల్లలు లేని వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకు వరుడు కావలెను. Ph: 9985746131 [H-787754]

రెండవ పెళ్ళి/విడో/48y/తిరుపతి/Own House (Rents)/Well Settled/Own Lands గల ఏ బాదరబందీలేని అందమైన ఏకైక వధువు కు FC/BC వరుడు కావలెను. Ph: 7997175138 [H-787754]

రెడ్డి/విడో/28y/Fair / M.Tech / SWE/ 1.5L PM/ Own House/కోట్ల ప్రాపర్టీ గల పిల్లలులేని అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9985748142 [H-787754]

ముదిరాజ్/B.Tech/Govt.Asst.ఇంజినీర్/ట్రాన్స్‌కో/60,000/-PM/5'4" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-13229]

వడ్డెర/ఏకైక కుమార్తె/B.Tech/ Govt. సబ్ ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/80,000/-PM/5'5" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-13229]

SC హిందూమాల/B.Tech, IIT, MBA, IIM /C.Govt.Asst.ఇంజినీర్/IOCL/1 Lakh. PM/ 5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-13229]

గౌడ/B.Tech / C.Govt. బ్యాంక్ క్యాషియర్/ ఇండియన్ బ్యాంక్/ 42000/- PM/ 5'4"ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515942275 [HA-13229]

SC హిందూమాదిగ/B.Tech/ C.Govt. టెక్నికల్ Asst. /ఇస్రో/60,000/-PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-13229]

బ్రాహ్మణ/విడో/ 58y/ ప్రభుత్వ పెన్షనర్, రెండు ఇళ్ళు గల ఒంటరి వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9121509718 [H-793395]

పద్మశాలి/58y/ విడో/5'4"/ Govt. టీచర్/ 80,000/-pm/ 2 సొంత ఇళ్ళు / ట్యూషన్స్ 50,000/-pm ఎవరూలేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 6281731720 [H-793395]

FC/విడో/60y/5'4"/ రిటైర్డ్ పెన్షనర్/ సొంత ఇల్లు & రెంట్స్/ 5 ఎకరాల పొలం/ సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు స్నేహభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9030711984 [H-793395]

2వ పెళ్లి/కుల ప్రసక్తిలేదు/39y/ B.Tech, EEE/ Govt. ఆఫీసర్/ 2 లక్షలు (pm), సొంత ఇల్లు + కారు, పిల్లలులేని 100 కోట్ల ఆస్తి గల V. ఫెయిర్, వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలున్నా & ఇల్లరికం Ok). Ph: 8341454870 [H-793395]

SC మాల హిందూ/B.Tech/ 25y/5'4"/ సాఫ్ట్‌వేర్ ఇన్ఫోసిస్ (Hyd), 60K per month/ చాలా అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-793395]


హిందూ/ 2వ పెళ్లి, లేట్ మ్యారేజ్ వధువులు కలరు. వరులు కావలెను. 40Yrs+ కుల ప్రసక్తి లేదు. Ph: 8340059430 [HA-13235]

కుల పట్టింపు లేదు/23y&25y&26y&27y& 29y&30y&31y&33y&35y&37y&39y&40y&41y&43y &45y&47y&49y&50y&51&52y&54&55y&57y&59 y/"మా సేవ" (Since 1998): PH/WA: 9291503949 [HA-13235]

రెడ్డి/2nd మ్యారేజ్ : కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/Age: 29, Qly: డిగ్రీ/సొంత వ్యాపారం కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (ఇల్లరికం OK) Ph: 9515673252 [HA-13235]

రెడ్డి 30yr/5'8"/కుల పట్టింపులేదు/ఫెయిర్/ MA.B.ed/ Govt ఎంప్లాయ్ 50k (PM) వెల్‌సెటిల్ ఫ్యామిలీ బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం ok) సంప్ర: 8008474869 [H-793635]

వేదికలు



శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/2nd పెళ్లి/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690009 [H-793387]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-793556]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13236]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13236]

Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13236]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13236]

Kamma, Kapu, Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Ph: 9949233422/Blue Trend Matrimonial (P) Ltd. [HA-13236]

పెళ్లి సంబంధాలు-కాపు, మున్నూరు కాపు, తెలగ, బలిజ, చౌదరి, రెడ్డి కులస్తులకు, సాఫ్ట్ వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ వారికి Specialగా చూడబడును. పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1983]

★★

Kalyani Matrimony: గౌడ, కాపు మరియు అన్ని కులాల వారి ఉన్నతమైన సాంప్రదాయబద్ధమైన పెండ్లి సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535/ 9533133969. kalyanimatrimony.in [H-793389]

Reddys-Naidus Matrimony- రెడ్లు- నాయుడులకు మాత్రమే-ఫ్రీ రిజిస్ట్రేషన్ & క్విక్ రెస్పాన్స్, వాట్సప్: 7337355435, చిత్తూరు. [T-4793]

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V-797086]

అన్ని కులాల వారికి పెళ్ళి సంబంధాలు చూడబడును. శ్రీ సింహాచలం మ్యారేజ్ బ్యూరో. అడ్రస్ : సీతమ్మధార, విశాఖపట్నం. ఫోన్: 97046 54583, 99593 28053 [V- 11784]

సచివాలయ ఉద్యోగులపై దౌర్జన్యం సరికాదు

డెమోక్రాటిక్ ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): సచివాలయం ఉద్యోగులపై అంగన్‌వాడీల దౌర్జన్యాన్ని డెమోక్రాటిక్ ఏపీ గ్రామ,వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ఖండించింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.జోసెఫ్ కిషోర్, జి.రాజ్యలక్ష్మి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవుపలికారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే అంగన్‌వాడీ కేంద్రాల ఇన్‌చార్జులుగా పనిచేసేందుకు సచివాలయాల ఉద్యోగులు సిద్ధమయ్యారని తెలిపారు. సచివాలయ ఉద్యోగులపై దౌర్జన్యానికి పాల్పడడం సరైన చర్య కాదని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ సమ్మె కారణంగా ప్రజలకు అసౌకర్యం కలగకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం సచివాలయ సిబ్బందిని ఇన్‌చార్జులుగా నియమించిందని సంఘ కోశాధికారి టి.దుర్గా ప్రసాద్, వ్యవస్థాపక అధ్యక్షుడు నూతన్ కుమార్‌రెడ్డి తదితరులు పేర్కొన్నారు.

మీ ముగ్గురికీ శంకరగిరిమాన్యాలే..

- నీకంత సీన్ ఉంటే 175 సీట్లలో సింగిల్‌గా పోటీచేయగలవా?
- చంద్రబాబుకు మంత్రి అంబటి రాంబాబు సవాల్
- మా పార్టీ గెలుపే ధ్యేయంగా కొన్ని సీట్లలో మార్పులు
- ఇప్పుడు మళ్లీ 175కి 175 గెలిచే దిశగా అడుగులు వేస్తున్నాం
- వైఎస్ జగనే మళ్లీ సీఎం కావాలని 60 శాతానికి పైగా ప్రజలు కోరుకుంటున్నారు
- యువగళం పాదయాత్ర అట్టర్‌ఫ్లాప్



సాక్షి, అమరావతి :రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో తండ్రీ కొడుకులు చంద్రబాబు, లోకేశ్ ఓడిపోవడం ఖాయమని.. వారికి శంకరగిరిమాన్యాలు తప్పవని, పవన్‌కళ్యాణ్‌ది కూడా అదే పరిస్థితి అని మంత్రి అంబటి రాంబాబు తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ దెబ్బకు చంద్రగిరిలో చంద్రబాబు ఓడి కుప్పం పారిపోయాడని.. అలాగే, వైఎస్ జగన్ దెబ్బకు మంగళగిరిలో లోకేశ్, రెండుచోట్ల దత్తపుత్రుడు పవన్ చిత్తుచిత్తుగా ఓడిపోయి రోడ్లపై తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుకు దమ్ము, ధైర్యం అంత సీన్ ఉంటే 175 సీట్లలో సింగిల్‌గా పోటీచేయగలరా? అని సవాల్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

బాబు మతిస్థిమితం కోల్పోయారు..

జగన్ ఒక్కడిపై అందరూ ఎందుకు గుంపుగా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు? జనసేనతో జతకట్టి చంద్రబాబు ఎందుకు ఎన్నికలకు వస్తున్నారు? రాజమండ్రి జైలుకు వెళ్లొచ్చాక చంద్రబాబు మతిస్థిమితం కోల్పోయారు. అందుకే వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల మార్పుపై అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారు. సీఎం జగన్‌పైనా, ప్రభుత్వంపైనా పిచ్చి విమర్శలు ఎన్నిచేసినా చంద్రబాబుకు మళ్లీ ఓటమి ఖాయం. ఈసారి టీడీపీ, జనసేనల ఉనికి ఉండదు. ఆ దిశగానే మా పార్టీ వ్యూహరచన చేస్తోంది. వైఎస్ జగనే మళ్లీ సీఎం కావాలని 60 శాతానికి పైగా ప్రజలు కోరుకుంటున్నారు. వారే మా పార్టీకి బలం. 175 సీట్లు గెలవడమే మా టార్గెట్. పార్టీ గెలుపే ధ్యేయంగా కొన్ని సీట్లు మార్పులు జరుగుతున్నాయి. ఈ విషయంలో చంద్రబాబు అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి. నిజానికి.. చంద్రబాబు ఏనాడైనా ప్రభుత్వ స్కూళ్లను పట్టించుకున్నారా? ఆయన కేవలం ప్రైవేట్ స్కూళ్లకు మాత్రమే రాచబాట వేశారు. అలాగే, ఒక్కసారైనా పేదలకు ఇళ్ల పట్టాలిచ్చారా? కానీ, 30 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చిన నాయకుడు వైఎస్ జగన్. టీడీపీ దిగజారిపోయిన పార్టీ. ఎన్నికల తర్వాత ఆ పార్టీ భూస్థాపితమే.

పోలవరాన్ని నాశనం చేసింది బాబే..

ఇక పోలవరం ప్రాజెక్టును నాశనం చేసింది చంద్రబాబే. దీనిపై ఆయనతో ఎక్కడైనా నేను చర్చకు సిద్ధం. అంకెల గారడీతో ఆయన ప్రజలను మోసం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల తర్వాత చంద్రబాబుకు రిటైర్మెంట్ ఖాయం. టీడీపీ, జనసేన రెండు పార్టీలను కాలగర్భంలో కలిపేస్తాం.

పవన్‌కు ఎన్ని సీట్లు ముష్టి వేస్తారు బాబు?

పవన్‌కళ్యాణ్‌కు చంద్రబాబు అసలు ఎన్ని సీట్లు ముష్టి వేయాలనుకుంటున్నారు? అలాగే, పవన్ ఎన్ని సీట్లు తీసుకోవాలనుకుంటున్నారు? పవన్ ఏమైనా పదేళ్లకు కాంట్రాక్టు మాట్లాడుకున్నారా? గతంలో టీడీపీ, జనసేన రెండు పార్టీలు ఉమ్మడిగా పోటీచేసి అధికారంలోకి వచ్చినప్పుడు, కాపాడిన రాష్ట్ర భవిష్యత్తేంటో వాళ్లు చెప్పాలి. అధికారంలోకి రాగానే ఇద్దరూ ఒకరినొకరు విమర్శించుకున్నారు. ఇద్దరిదీ కలహాల కాపురం అని తేలిపోయింది. వాళ్లిద్దరూ కలిసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మళ్లీ ఇప్పుడు కలుస్తామంటున్నారు. అలాగే, మోదీని విమర్శించిన చంద్రబాబు మళ్లీ బీజేపీతో కలుద్దామనుకుంటున్నారు.

అంగన్‌వాడీల దాడులను అరికట్టండి

'మహిళా పోలీస్' వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్

సాక్షి, అమరావతి: అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తోన్న దాడులను అరికట్టి, వాళ్లు తమపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించాలని ఏపీ గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై విజయవాడలోని రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్‌కు సంఘం ప్రతినిధులు వినతిపత్రమిచ్చారు. ఈ వివరాలను శనివారం మీడియాకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మహాలక్ష్మి సుంకర విడుదల చేశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమ్మెతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహార పంపిణీకి ఆటంకం ఏర్పడిందన్నారు. పేద వర్గాలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను మహిళా పోలీసులతో ఓపెన్ చేయించమని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. శాంతియుతంగా పోరాడుతున్నామని చెప్పి అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకులు పలు చోట్ల సచివాలయ ఉద్యోగుల విధులకు ఆటంకం కల్గిస్తూ దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. కొన్ని చోట్ల మహిళా పోలీసులపై అంగన్‌వాడీలు అక్రమ కేసులు పెట్టారని దీనిపై స్పందించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గ్రామాల అభివృద్ధిని అడ్డుకోబోయి..

బోర్లాపడ్డ విపక్షాలు



గ్రామీణ ప్రాంతాలకు రావాల్సిన నిధుల్ని 8 నెలలు అడ్డుకొన్న విపక్షాలు

- రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా తిప్పికొట్టడంతో నిధులు విడుదల చేస్తున్న కేంద్రం
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏటా కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు
- గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులు రూ.2,010 కోట్లు
- తొలుత రూ.988 కోట్లు విడుదల చేసిన కేంద్రం
- ఆ తర్వాత టీడీపీ, జనసేన నేతలు, బీజేపీ నేత పురందేశ్వరి ఫిర్యాదులు
- వాటిపై పరిశీలనకు వచ్చిన కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులు
- కేంద్రం సందేహాలను పూర్తిగా నివృత్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- విపక్షాలు, పురందేశ్వరి చేసినవి తప్పుడు ఫిర్యాదులని స్పష్టీకరణ
- తదుపరి నిధుల విడుదలకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సిఫారసు
- రెండో విడత నిధులు రూ.388 కోట్లు విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక శాఖకు లేఖ
- ఈ ఆర్థిక సంవత్సరం నిధులతో కలిపి రాష్ట్రానికి రావాల్సింది రూ.3 వేల కోట్లు
- దఫాలవారీగా విడుదలవుతాయంటున్న అధికారులు

సాక్షి, అమరావతి : ఎక్కడైనా ప్రతిపక్షాలు ప్రభుత్వం చేసే తప్పుల్ని ఎత్తిచూపుతాయి. ఇంకా వీలయితే ప్రజలకు ఏ విధంగా మరింత మంచి చేయవచ్చో సలహాలూ ఇస్తాయి. అంతేకానీ ప్రజలకు జరిగే మేలును, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవు. కానీ, రాష్ట్రంలోని ప్రతిపక్షాల తీరు ఇందుకు పూర్తి భిన్నం. ప్రజల మంచికంటే వారి వ్యక్తిగత ప్రయోజనాలు, అధికారమే పరమావధి. ఇందుకోసం ప్రజలకు అందాల్సిన నిధులను, రాష్ట్ర అభివృద్ధిని కూడా ఏమాత్రం సంకోచం లేకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే, వైఎస్ జగన్ ప్రభుత్వం ఎక్కడా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కుంటుపడకుండా అత్యంత సమర్థవంతంగా వ్యవహరిస్తోంది. దీంతో విపక్షాల ఆటలు సాగడంలేదు. ఇదే తీరులో తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు, బీజేపీలోని చంద్రబాబు తాబేదార్లు కేంద్ర నిధులను అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నమూ విఫలమైంది. అదీ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకొనేందుకు కుటిల యత్నం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులను విపక్ష నేతలు అడ్డుకోబోయారు. వీటిని ఆపితే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని, తద్వారా వారి రాజకీయ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లవచ్చన్నది వారి వ్యూహం. పుంఖానుపుంఖాలుగా వారు చేసిన ఫిర్యాదులతో 8 నెలలపాటు గ్రామీణ ప్రాంతాలకు కేంద్రం ఇచ్చే నిధులను ఆపగలిగారు కానీ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వివరాలను కేంద్రానికి అందించడంతో ఇప్పుడా నిధులన్నీ మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాయి.

ఇవీ ఆ నిధులు

15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థలన్నింటికీ కలిపి కేంద్ర ప్రభుత్వం ఏటా రూ. 2,000 కోట్లకు పైగా నిధులు ఇస్తుంది. కేంద్రం ఈ నిధులను రెండుగా వర్గీకరించింది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సిఫారసుల మేరకు 40 శాతం నిధులు బేసిక్ గ్రాంట్‌గా ఇస్తుంది. మరో 60 శాతం కేంద్ర జలశక్తి శాఖ సిఫారులతో టైడ్ గ్రాంట్ పేరుతో విడుదల చేస్తుంది. ఇలా వచ్చిన నిధులను గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల, జిల్లా పరిషత్‌లకు 15 శాతం చొప్పున కేటాయిస్తారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌ల పరిధిలో జనాభా, ఆ ప్రాంత విస్తీర్ణం ప్రాతిపదికన ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామీణ స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేస్తుంది.

తప్పుడు ఫిర్యాదులతో..

అయితే, సర్పంచుల సంఘాల ముసుగులో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఒకరు, జనసేన నేతల ఆధ్వర్యంలోని వివిధ సంఘాలు రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థల 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తోందంటూ మూడేళ్లుగా తప్పుడు ఫిర్యాదులు చేయడమే పనిగా పెట్టుకున్నారు. అన్నింటా చంద్రబాబుకు వంతపాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కూడా ఇటీవల ఇదే తీరులో కేంద్ర పంచాయతీరాజ్ శాఖకు ఫిర్యాదు చేశారు. దేశంలో చాలా రాష్ట్రాలకు ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత కూడా తర్వాతి ఆర్థిక సంవత్సరంలో ఈ నిధులను రాష్ట్రాలకు విడుదల చేస్తుంటుంది. అదే విధంగా ఈ ఏడాది మార్చితో ముగిసిన 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రూ. 2,010 కోట్లు గ్రామీణ స్థానిక సంస్థల నిధులు విడుదల చేయాల్సి ఉంది. తొలుత మొదటి విడతలో బేసిక్, టైడ్ గ్రాంట్ నిధులు రూ.988 కోట్లను రెండు దఫాలుగా విడుదల చేసింది. అనంతరం దగ్గుబాటి పురందేశ్వరి తదితరులు ఫిర్యాదులతో గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లకు విడుదల చేయాల్సిన తదుపరి గ్రాంట్‌ను కేంద్రం 8 నెలల క్రితం తాత్కాలికంగా నిలిపివేసింది.

కేంద్రం విచారణ.. నిధుల విడుదలకు అనుమతి

పురందేశ్వరి తదితరుల ఫిర్యాదులపై పరిశీలనకు ఈ ఏడాది ఆగస్టులో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ జాయింట్ సెక్రటరీ రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించారు. విపక్షాల ఫిర్యాదులన్నింటిపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అధికారులతో చర్చించి, సమగ్ర వివరణ తీసుకున్నారు. ఆ ఫిర్యాదులన్నీ తప్పు అని తేలాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వడంతో కేంద్రం ఆ నిధుల విడుదలకు అనుమతించింది. గత ఆర్థిక సంవత్సరం రెండో విడత బేసిక్ గ్రాంట్ రూ. 393.91 కోట్లను రాష్ట్రానికి విడుదల చేసేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సిఫారసు చేసింది. ఈమేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి (అండర్ సెక్రటరీ) కేఎస్ పార్థసారధి రెండు రోజుల క్రితం కేంద్ర ఆర్థిక శాఖకు లేఖ రాశారు. ఈ సమాచారాన్ని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి కూడా తెలియజేసింది. పంచాయతీరాజ్ శాఖ సిఫారసులతో ఆర్థిక శాఖ నిధులు విడుదల చేయడం లాంఛనమేనని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని గ్రామీణ స్థానిక సంస్థల బకాయిలు దశలవారీగా రాష్ట్రానికి అందుతాయని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించి మరో రూ. 2031 కోట్లు కూడా విడుదల చేయాల్సి ఉందన్నారు. అంటే ఈ ఏడాది నిధులతో కలిపి రూ.3 వేల కోట్లకు పైగా విడుదల అవుతాయని అధికారులు చెబుతున్నారు.

క్లుప్తంగా...

అమరవీరులకు తూర్పు నావికాదళం ఘన నివాళి



నివాళులర్పిస్తున్న వైస్ అడ్మిరల్ శ్రీనివాసన్

బీచ్‌రోడ్డు(విశాఖ తూర్పు): పాకిస్తాన్‌తో 1971లో జరిగిన యుద్ధంలో అమరులైన వీరులకు శనివారం తూర్పు నావికాదళం ఘనంగా నివాళులర్పించింది. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా ఏటా డిసెంబర్ 16న విజయ్ దివస్ జరుపుతారు. దీన్లో భాగంగా శనివారం బీచ్‌రోడ్డులోని విక్టరీ ఎట్ సీ వద్ద తూర్పు నావికాదళం ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వైస్ అడ్మిరల్ శ్రీనివాసన్ అమరులైన యుద్ధవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేవీ సిబ్బంది కాసేపు మౌనం పాటించి గౌరవ వందనం చేశారు. జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, నేవీ ఫౌండేషన్ అధ్యక్షుడు వి.కె.నాంబల్ల తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు 3-5% రిజర్వేషన్ కల్పించే యోచన

కేంద్ర సహాయ మంత్రి నారాయణస్వామి వెల్లడి



దివ్యాంగులకు మోటార్ ట్రైసైకిల్‌ను పంపిణీ చేస్తున్న నారాయణస్వామి, వైవీ సుబ్బారెడ్డి


సాక్షి, అనకాపల్లి: ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 3–5% రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్రం యోచిస్తున్నట్లు కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత(దివ్యాంగన్) సహాయ మంత్రి నారాయణస్వామి చెప్పారు. 'సామాజిక అధికారిత శివిర్' పథకంలో భాగంగా శనివారం అనకాపల్లి ఎన్టీఆర్ క్రీడా మైదానంలో ఎంపీ సత్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దివ్యాంగులకు ఆయన ఉపకరణాలు అందజేశారు. 1,343 మంది దివ్యాంగులకు రూ.1.62 కోట్ల విలువజేసే 2,016 పరికరాలను పంపిణీ చేశారు. ఇందులో నారాయణస్వామి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. నారాయణస్వామి మాట్లాడుతూ.. సకాలంలో చికిత్స అందించడం వల్ల పిల్లల్లో 50% మందిలో అంగవైకల్యం పూర్తిగా నయమవుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ..దివ్యాంగులంటే సీఎం జగన్‌కు అమితమైన ప్రేమ అని, త్వరలో దివ్యాంగులకూ ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్ గణేష్, అదీప్‌రాజు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లపై విష ప్రచారం సిగ్గుచేటు: నారాయణస్వామి



శ్రీరంగరాజపురం: రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందిస్తే వాటిపై చంద్రబాబు, పవన్, ఈనాడు, ఆంధ్రజ్యోతి విష ప్రచారం చేయడం సిగ్గుచేటని డిప్యూటీ సీఎం కె.నారాయణ స్వామి ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పుత్తూరులో మీడియాతో మాట్లాడుతూ.. పెత్తందారుల పిల్లలు మాత్రం ట్యాబ్‌లు, లాప్‌టాప్‌లతో చదువుకోవచ్చని పేద విద్యార్థులు ట్యాబ్‌లతో చదువుకోకూడదా అని ప్రశ్నించారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కమ్మ సామాజిక గ్రామాలకు వెళితే పసుపు, ఆవు పేడతో కడగడం చూస్తే దళితులపై టీడీపీకి ఎంత వివక్ష ఉందో అవగతం అవుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను చంద్రబాబు ఓటు బ్యాంక్‌గా వాడుకుని వారి అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. 14 ఏళ్ల పాలనలో బీసీలను ఒక్కరినైన రాజ్యసభకు పంపించాడా అని ప్రశ్నించారు. పేదలంతా సీఎం జగన్ పక్షాన నిలబడుతున్నారనే భయంతో వారిలో విభజన తెచ్చేందుకు టీడీపీ, ఎల్లో మీడియా ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.

ఉత్తరాంధ్ర జిల్లాలకు 45,000 ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు అందజేస్తున్న ప్రవీణ్ ప్రకాశ్

మధురవాడ (విశాఖ): విశాఖలోని మధురవాడలోని చంద్రంపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు 45 వేల ట్యాబ్‌లను ప్రభుత్వం శనివారం పంపిణీ చేసింది. రూ.30,000 విలువైన ట్యాబ్‌ను ఆయా జిల్లాల్లోని ఎంఈవోలకు అందజేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రూ.1,000 కోట్లతో బై జూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు అంజేస్తున్నామన్నారు.

అధికారం కోసం అడ్డదారులు

▶ మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించేలా చంద్రబాబు చక్రం తిప్పారు... ఇపుడు ప్రతిపక్షంలోకి మారినా అదే కుట్రను అమలు చేస్తున్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లో సెక్షన్–123(3)కి విరుద్ధంగా మైపార్టీ డ్యాష్ బోర్డు.కామ్ అనే వెబ్ సైట్ ఏర్పాటుచేశారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ఏ రాజకీయ పార్టీకి మద్దతు పలుకుతారో వివరాలు సేకరిస్తోంది. వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఉంటామని చెప్పిన వారిని లక్ష్యంగా చేసుకుంటోంది.. బతికున్నప్పటికీ చనిపోయినట్లు చిత్రీకరించి, నకిలీ అంటూ వక్రీకరించి, శాశ్వతంగా వలస వెళ్లారంటూ మాయచేసి, రెండు చోట్ల ఓట్లు ఉన్నాయంటూ బొంకి.. సుమారు పది **లక్షలకుపైగా** ఓట్లను తొలగించాలంటూ టీడీపీ ఎన్నికల **సెల్ రాష్ట్ర** కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ గంపగుత్త**గా ఎన్నికల** సంఘానికి ఫారం–7లను అందజేశారు. **వాటిపై** ఆయా జిల్లాల కలెక్టర్లను ఎన్నికల సంఘం **విచా**రణకు ఆదేశించింది. కొనేరు సురేష్ గం**పగు**త్తగా దరఖాస్తు చేసిన ఫారం–7లపై విచా**రణ** చేసిన బీఎల్వోలు.. అందులో 80 శాతా**నికి** పైగా తప్పుడు సమాచారంతో దరఖా**స్తు** చేశారని తేల్చారు. ఆ మేరకు జిల్లా**ల** కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేది**కలు** సమర్పించారు. ఓట్లను తొలగించేందు**కు** తప్పుడు సమాచారంతో ఫారం–**7లు** దరఖాస్తు చేయడం ఐపీసీలో సెక్షన్–**182,** ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లో సె**క్షన్–31** ప్రకారం నేరం. ఏడాది జైలు శిక్ష లేదా జ**రిమానా..** లేదంటే ఏడాది జైలు శిక్షతోపాటు జరి**మానా విధించే** అవకాశం ఉంటుంది. అలాంటిది ల**క్షలాది మంది** ప్రజల ఓటు హక్కును హరిస్తూ తప్పుడు **సమాచారం**తో గంపగుత్తగా లక్షలాది ఫారం–7లు ద**రఖాస్తు చేసి,** అధికారుల సమయాన్ని వృథా చేసిన టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కొనేరు సురేష్‌పై కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందన్నది ఆసక్తిగా మారింది.



టీడీపీ సేవామిత్ర హోం పేజీ

> రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల తొలగింపునకు టీడీపీ దరఖాస్తు చేసిన ఫారం–7లపై విచారణ చేసిన కలెక్టర్లు.. అందులో 80 శాతానికిపైగా తప్పుడు సమాచారంతో కూడుకున్నవని తేల్చారు. అర్హుల ఓట్లను జాబితా నుంచి తొలగించేది లేదని స్పష్టం చేశారు. దాంతో ఆ ఓట్లను
>
> **కలెక్టర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న టీడీపీ**
>
> తొలగించాలంటూ కలెక్టర్లను టీడీపీ నేతలు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. విజయనగరం, విశాఖపట్నం, అన్నమయ్య, అనంతపురం, కర్నూల్, చిత్తూరు, శ్రీకాకుళం, తిరుపతి జిల్లాల కలెక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఇటీవల ఎన్నికల సంఘానికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేయడమే అందుకు తార్కాణం.

రాష్ట్ర ప్రజల వ్యక్తిగత సమాచారం అమెరికాలో నిక్షిప్తం..

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం సీఎం వైఎస్ జగన్ అమలు చేశారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ **రూపంలో రూ.4.17 లక్షల కోట్ల ప్రయోజనాన్ని ప్రజ**లకు చేకూర్చారు. సంక్షేమ పథకాల ఫలాలు 87 శాతం కుటుంబాలకు చేరాయి. వికేంద్రీకరణ, విప్లవాత్మక సంస్కరణలతో సుపరిపాలన అందిస్తుండటంతో సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో ఆదరణ రోజురోజుకు పెరుగుతోంది. దాంతో వచ్చే ఎన్నికల్లో 2019 ఎన్నికల కంటే ఘోర పరాజయం తప్పదని నిర్ధారణకు వచ్చిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఉనికి కాపాడుకోవడం కోసం ఎప్పటిలానే ఓటర్ల జాబితాలో అక్రమాలకు తెరతీశారు. ఈ క్రమంలోనే అధికారంలో ఉన్నప్పుడు తస్కరించిన ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని మైపార్టీ డ్యాష్ బోర్డు.కామ్‌కు అనుసంధానం చేసి.. రాష్ట్రంలో **175** నియోజకవర్గాల్లో ప్రతి బూత్‌లో ఇంటింటికీ **కార్య**కర్తలను పంపి.. ఓటరు పేరు, ఓటరు కార్డు నెం**బరు** దగ్గర నుంచి కులం, మొబైల్ నెంబరు, ఏ రాజ**కీయ** పార్టీకి మద్దతు తెలుపుతారు వంటి వ్యక్తిగత వివ**రాలను** సేకరిస్తున్నారు. ప్రజల వ్యక్తిగత వివరాలను **సేకరిం**చడం ద్వారా వారి స్వేచ్ఛను హరిస్తున్నారు. **ఇది** ప్రజాప్రాతినిధ్య చట్టం–1950 ప్రకారం నేరం. **ఇలా** అక్రమంగా సేకరిస్తున్న ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని అమెరికాలో వర్జీనియాలోని యాష్‌బర్న్‌లో అమెజాన్ డేటా సర్వీసెస్‌లో నిక్షిప్తం చేస్తుండటం గమనార్హం.

గంపగుత్తగా పది లక్షలకుపైగా ఫారం-7 దరఖాస్తులు..

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకుని.. ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే.. వాటిని తొలగించేందుకు రోజుకు గరిష్ఠంగా 5 వరకు ఫారం–7లను ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే వెసులుబాటు ఉంది. తప్పుడు సమాచారంతో ఫారం–7లను దరఖాస్తు చేస్తే.. అలా దరఖాస్తు చేసిన వారిపై బీఎల్వో(బూత్ లెవల్ ఆఫీసర్లు) చట్ట ప్రకారం కేసులు పెడతారు. గంపగుత్తగా ఫారం–7లు అందజేయడం నిబంధనలకు విరుద్ధం. కానీ.. మైపార్టీ డ్యాష్ బోర్డు.కామ్ ద్వారా సేకరించిన సమాచారంతో తొలి దఫాలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు సుమారు పది లక్షల మంది ఓట్లను జాబితాను తొలగించాలంటూ ఫారం–7లను టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ ఎన్నికల సంఘానికి అందజేయడం గమనార్హం.

బతికున్నా చనిపోయినట్లు.. నివాసం ఉన్నా వలస వెళ్లినట్లు..

వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు బతికున్నా సరే చనిపోయినట్లు.. నివాసం ఉన్నా సరే ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు.. చిరునామా పక్కాగా ఉన్నా నకిలీ చిరునామాతో ఓట్లు ఉన్నట్లు.. ఒకే వ్యక్తికి ఒక చోట **ఓటు ఉన్నప్పటికీ రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు చిత్రీకరి**స్తూ.. పది లక్షలకుపైగా ఓట్లను తొలగించాలని ఫారం–7లను గంపగుత్తగా టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ ఎన్నికల సంఘానికి అందజేశారు. వాటిపై విచారణకు ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. దాంతో.. టీడీపీ అందజేసిన ఫారం–7లను బీఎల్వోలకు పంపి క్షేత్ర స్థాయిలో విచారణ చేసింది. అందులో 80 శాతం వరకూ తప్పుడు సమాచారంతో ఫారం–7లను దరఖాస్తు చేసినట్లు బీఎల్వోలు తేల్చారు. ఆ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదిక **ఇచ్చారు.**

కుప్పంలో 2,435 మందిని చంపేశారు..

టీడీపీ అధినేత చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులో కుప్పం, నగరి, జీడీనెల్లూరు, పుంగనూరు నియోజకవర్గాల్లో 27,008 ఓట్ల తొలగింపు కోసం ఫారం–7లను ఆపార్టీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ దరఖాస్తు చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వాటిపై **చి**త్తూరు జిల్లా కలెక్టర్ సమగ్రంగా **వి**చారణ చేయించారు. ఎన్టీఆర్ **దె**బ్బకు 1983 ఎన్నికల్లో సొం**తూ**రు ఉన్న చంద్రగిరి నియోజక**వ**ర్గంలో ఘోరంగా ఓడిపోయి 1989 ఎన్నికలకు కుప్పం నియో**జ**కవర్గానికి చంద్రబాబు వలస వెళ్లారు. అప్పటి **నుం**చి ఇప్పటిదాకా అంటే ఆరు సార్లు వరుసగా గెలి**పిం**చిన పాపానికి కుప్పం నియోజకవర్గంలో 2,435 **మం**ది బతికి ఉన్నప్పటికీ చనిపోయినట్లుగా తేల్చే**సి**న టీడీపీ వారి ఓట్లు తొలగించాలని ఫారం–7 దరఖాస్తు చేసినట్లు కలెక్టర్ విచారణలో వెల్లడైంది. ఇక చిత్తూరు జిల్లాలో పుంగనూరు, నగరి, జీడీనెల్లూరు, కుప్పం నియోజకవర్గాల్లో బతికి ఉన్న 4,780 మందిని కొనేరు సురేష్ చనిపోయినట్లుగా చిత్రీకరించి.. వారి ఓట్లను తొలగించాలని కోరారు.

Outcome of the enquiry after verification of the voters in the complaint

Sl. No	Name of the AC	Total electors involved in the complaint	Death cases found during verification	Permanently shifted electors found during verification	Double entries found during verification	Available and Ordinary residents found during Verification	Already deleted if any	Remarks
1	165-Punganur	5805	895	120	61	2574	55	-
2	170-Nagari	3480	2796	207	151	2371	111	-
3	171-G.D.Nellore (SC)	5070	1220	504	88	1874	1384	-
4	175-Kuppam	12653	2566	1113	163	7583	1130	Same complaint received Two times
		12653	2566	1113	163	7583	1130	
	Total	27008	7477	1942	483	14406	2720	

చిత్తూరు జిల్లాలో టీడీపీకి చెందిన 14,406 దరఖాస్తులు తప్పుడువని విచారణలో తేల్చుతూ ఎన్నికల సంఘానికి నివేదిక ఇచ్చిన చిత్తూరు కలెక్టర్

గుంతకల్లు నియోజకవర్గంలో 4,666 ఓట్ల తొలగింపునకు కుట్ర

- అనంతపురం జిల్లాలో గుంతకల్లు నియోజవకర్గంలో 9,582, రాయదుర్గం నియోజకవర్గంలో 6,130, శింగనమల నియోజకవర్గంలో 1904, అనంతపురం నియోజకవర్గంలో 1803, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 6,416 ఓట్లను తొలగించాలంటూ ఫారం–7లను టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ గంపగుత్తగా ఎన్నికల సంఘానికి అందజేశారు. వాటిపై అనంతపురం జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించింది.
- టీడీపీ దరఖాస్తు చేసిన ఫారం–7లపై అనంతపురం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో విచారణ చేయించారు. గుంతకల్లు నియోజకవర్గంలో 4,666, రాయదుర్గంలో 1,630, శింగనమలలో 1137, అనంతపురంలో 406, కళ్యాణదుర్గంలో 2,640 ఓట్లు అర్హమైనవిగా తేల్చారు. అంటే.. టీడీపీ ఎంత భారీ ఎత్తున తప్పుడు ఫారం–7లను దరఖాస్తు చేసిందో విశదం చేసుకోవచ్చు.

2019 ఎన్నికలకు ముందు 50.23 లక్షల ఓట్లు తొలగింపు

విభజన నేపథ్యంలో 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు.. ఆధార్‌తోసహా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని ఈ–ప్రగతి నుంచి ప్రైవేటు సంస్థలు ఐటీ గ్రిడ్స్, బ్లూఫ్రాగ్ సంస్థలకు చేరవేశారు. అదే సంస్థలతో టీడీపీ సేవా మిత్ర యాప్‌ను తయారుచేయించి.. తస్కరించిన ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దానితో అనుసంధానం చేశారు. దీనిపై హైదరాబాద్‌లోని మాదాపూర్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. 2015–17 మధ్య ఇంటింటికీ వెళ్లిన టీడీపీ కార్యకర్తలు సేవా మిత్ర యాప్‌లలో ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతామని చెప్పిన వారి ఓట్లను తొలగించేలా ఫారం–7లను దరఖాస్తు చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆ ఓట్లను తొలగించేలా చంద్రబాబు చక్రం తిప్పారు. రాష్ట్రంలో 2015లో 22,76,714, 2016లో 13,00,613, 2017లో 14,46,238 వెరసి 50,23,565 ఓట్లను చంద్రబాబు తొలగింపజేశారు. చంద్రబాబుకు మాత్రమే సాధ్యమైన ఈ కుట్రను ప్రజాసంఘాలు బహిర్గతం చేశాయి. దీనిపై వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు మేరకు కేంద్ర ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించింది. అర్హుల ఓట్లను కూడా తొలగించినట్లు తేల్చిన ఎన్నికల అధికారులు 2019 ఎన్నికల నాటికి 31,97,473 ఓట్లను జాబితాలో చేర్చారు. దీంతో గత ఎన్నికల్లో 50 శాతానికిపైగా ఓట్లు సాధించి 151 శాసనసభ, 22 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధించింది.

విశాఖ జిల్లాలో 4,632 మంది శాశ్వతంగా వలస వెళ్లినట్లు..

No.	Name of the AC	Death Voters	Double Entry Voters	Fake Voters	Permanently Shifted Voters	Not available in Door Number Houses	Total
9	Rajam (SC)	3611	1445	41	1060	1128	7385
11	Cheepurupalli	1677	83	170	420	429	2779
16	Gajapathinagaram	960	94	103	377	86	1625
17	Nellimarla	2568	285	126	2094	202	5265
19	Srungavarapukota	2888	203	138	195	558	3975
	Total	16609	2134	580	4246	2401	21032

విజయనగరం జిల్లాలో రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపు కోట నియోజకవర్గాల్లో 21,032 ఓట్లు తొలగించాలంటూ ఫారం-7లు దరఖాస్తు చేసిన టీడీపీ

- విశాఖపట్నం జిల్లాలో భీమిలి, విశాఖ ఉత్తరం, విశాఖ పశ్చిమ, పెందుర్తి, గాజువాక నియోజకవర్గాల్లో 8,914 మంది చనిపోయినట్లు, 4,862 మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు, 391 నకిలీ ఓట్లు ఉన్నట్లు, 11,279 మంది శాశ్వతంగా వలస వెళ్లినట్లు, 13,426 మంది చిరునామాలు లేనట్లు చిత్రీకరిస్తూ 38,872 ఓట్లు తొలగించాలని టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ ఎన్నికల సంఘానికి ఫారం–7లను గంపగుత్తగా అందజేశారు. వాటిపై విశాఖపట్నం కలెక్టర్‌ను ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించింది.
- కొనేరు సురేష్ దరఖాస్తు చేసిన 38,872 ఫారం–7లపై విశాఖపట్నం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమగ్రంగా విచారణ చేయించారు. ఇందులో 26,123 ఫారం–7లు తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేశారని తేల్చారు. టీడీపీ దరఖాస్తు చేసిన ఫారం–7ల మేరకు 5,027 మంది చనిపోయినట్లు, 6,647 మంది శాశ్వతంగా వలస వెళ్లినట్లు, 841 మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు తేల్చారు. ఇప్పటికే 254 ఓట్లు తొలంచినట్లు తేల్చారు. వీటిని పరిశీలిస్తే.. విశాఖ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 3,887 మంది బతికే ఉన్నా చనిపోయినట్లు, 4,632 మంది స్థానికంగా నివాసం ఉన్నా శాశ్వతంగా వలస పోయినట్లు టీడీపీ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. ఆ మేరకు విచారణ నివేదికను విశాఖ కలెక్టర్ ఎన్నికల సంఘానికి నివేదించారు.

అన్నమయ్య జిల్లాలో బతికి ఉన్న 8,355 మందిని చంపేసిన టీడీపీ..

In the reference 1st & 2nd cited, the C.E.O & E.O, Secretary to Govt. of AP, Velagapudi, while enclosing the copy of complaint filed by the Sri Koneru Suresh, State Coordinator, Electoral Cell, TDP, on the above cited subject, has requested to conduct detailed enquiry on the following Assembly Constituencies of Annamayya District and take necessary corrective measures as per the extant provisions of law and submit action taken report.

Sl. No	No. & Name of the Constituency	Death Voters	Double Entry Voters	Fake Voters	Permanently shifted Voters	Not available in Door Number Houses	Total
1	121-Rajampet	4970	676	175	2496	1197	9514
2	127-Kodur	1425	1300	82	186	168	3161
3	128-Rayachoty	3214	461	35	219	7661	11590
4	162-Thamballapalle	4563	215	171	171	856	5378

అన్నమయ్య జిల్లాలో 40,358 ఓట్లు తొలగించాలంటూ దరఖాస్తు చేసిన టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ కోనేరు సురేష్

- అన్నమయ్య జిల్లాలో రాజంపేట, కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాల్లో 18,936 మంది చనిపోయినట్లు, 5071 మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు, 910 నకిలీ ఓట్లు ఉన్నట్లు, 3,799 మంది శాశ్వతంగా వలస వెళ్లినట్లు, 11,642 మంది నివాసం ఉంటున్న ఇళ్లు లేనట్లు చూపి మొత్తం 40,358 మంది ఓట్లను జాబితా నుంచి తొలగించాలంటూ ఫారం–7లను టీడీపీ ఎన్నికల సెల్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ కోనేరు సురేష్ ఎన్నికల సంఘానికి గంపగుత్తగా దరఖాస్తులు అందజేశారు. వాటిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల సంఘం విచారణకు ఆదేశించింది.
- టీడీపీ దరఖాస్తు చేసిన 40,358 ఫారం–7లపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమగ్రంగా విచారణ చేయించారు. 10,581 మంది చనిపోయినట్లు, 933 మంది శాశ్వతంగా వలస పోయినట్లు, 1397 మందికి రెండు చోట్ల ఓటు ఉన్నట్లు, 2350 ఓట్లను ఇప్పటికే తొలగించినట్లు విచారణలో వెల్లడైంది. అంటే.. టీడీపీ దరఖాస్తు చేసిన ఫారం–7లలో 25,097 నకిలీవని స్పష్టమవుతోంది. అంటే.. 8,355 మంది బతికే ఉన్నా చనిపోయినట్లు టీడీపీ చిత్రీకరించినట్లు స్పష్టమవుతోంది. తప్పుడు సమాచారం ఇచ్చి 25,097 మందికి ఓటు హక్కు లేకుండా చేసేందుకు కుట్ర పన్నింది. ఇందుకు సంబంధించిన నివేదికను ఎన్నికల సంఘానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్ పంపారు.

శరవేగంగా భోగాపురం విమానాశ్రయం నిర్మాణం



సాక్షి ప్రతినిధి, విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అన్ని అడ్డంకులను అధిగమించి అన్ని అనుమతులతో విమానాశ్రయం నిర్మాణం శరవేగంతో సాగుతోందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్రకు చెందిన ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన శనివారం విమానాశ్రయం పనులను పరిశీలించారు. రన్‌వే, టెర్మినల్, అప్రోచ్ రోడ్డు పనుల ప్రగతి గురించి జీఎంఆర్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. మే 3న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శంకుస్థాపనతో పనులు మొదలయ్యాయని, 2025 డిసెంబర్ నాటికి విమానాశ్రయం సిద్ధమవుతుందని చెప్పారు. ఎయిర్‌పోర్టుకు భూమిపూజ చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డే విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 2,203 ఎకరాల్లో సుమారు రూ.4,750 కోట్ల అంచనా వ్యయంతో విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నట్లు వివరించారు. తొలుత 3.8 కిలోమీటర్ల రన్‌వే, 23 కిలోమీటర్ల పొడవున ప్రహరీ నిర్మించాల్సి ఉందన్నారు. రన్‌వే నిర్మాణానికి 300 మిషన్లతో మట్టి ఫిల్లింగ్ పని జరుగుతోందన్నారు. ప్రహరీ దాదాపు 16 కిలోమీటర్లు పూర్తయిందని చెప్పారు. విమానాశ్రయం, ఉత్తరాంధ్రలో అభివృద్ధిపై విపక్షాలు చేస్తున్నది దుష్ప్రచారమని అన్నారు. 18 నెలల్లోనే రామాయపట్నం పోర్టు నిర్మాణం పూర్తి చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. రూ.500 కోట్లతో బందరు పోర్టు నిర్మాణం జరుగతోందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఉద్దానం ప్రజల కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని కొనియాడారు. ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం జగన్ కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల, పార్వతీపురం మన్యం జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, వైద్య కళాశాల, కురుపాం ఇంజనీరింగ్ కాలేజీ, శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, విశాఖలో బీచ్ కారిడార్, డేటా సెంటర్, త్వరలో విశాఖలో ఏర్పాటు కానున్న ఇంటర్నేషనల్ స్కూల్ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రాంతంలో ఇంత అభివృద్ధి ఎన్నడూ జరగలేదని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. 10 వేలమందికి ప్రత్యక్షంగా, 50 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. విమానాశ్రయం నిర్మాణం 36 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అంతకు ముందే పూర్తవుతుందని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. విమానాశ్రయాన్ని పరిశీలించిన వారిలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్, ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, అలజంగి జోగారావు, కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, ధర్మాన కృష్ణదాస్, తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబూరావు తదితరులు ఉన్నారు.



విమానాశ్రయ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న నాయకులు

పదో తరగతి పరీక్షలకు 6.24లక్షల మంది

20వ తేదీ వరకు తప్పులు సవరించుకునే అవకాశం

సాక్షి, అమరావతి: ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 6,24,513 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఎస్ఎస్‌సీ బోర్డు డైరెక్టర్ దేవానందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరు వచ్చే ఏడాది మార్చి 18 నుంచి 30 వరకు జరిగే పరీక్షలకు హాజరవుతారని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుల్లో ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు 'ఎడిట్' అవకాశం కల్పించామని తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ స్కూల్ లాగిన్‌తో ఈనెల 20వరకు తప్పులను సరిచేసి దరఖాస్తులను అప్‌డేట్ చేయాలని దేవానందరెడ్డి సూచించారు. గడువులోగా ఆయా అంశాలను అప్‌డేట్ చేయాలని, వాటి ఆధారంగానే హాల్‌టికెట్లు ఇస్తామన్నారు.

ఇంటర్‌లో 10.04 లక్షల మంది...

ఇంటర్మీడియెట్ రెండేళ్లకు కలిపి 10,04,759 మంది విద్యార్థులు ఉండగా, వారిలో ఇప్పటివరకు 9,51,227 మంది ఫీజు చెల్లించారు. ఈ నెల 20 వరకు ఫీజు చెల్లించేందుకు గడువు ఉంది. అయితే, రూ.1,000 ఆలస్య రుసుముతో ఈ నెల 29 వరకు గడువు ఉందని తెలిపారు.

పర్యాటక రంగంలో ఉపాధికి ఉచిత శిక్షణ

సాక్షి, అమరావతి/మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు రెస్టారెంట్ కెప్టెన్, కిచెన్ సూపర్‌వైజర్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటుగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఏపీ టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్‌లైడ్ న్యూట్రిషన్ కళాశాల గవర్నింగ్ బోర్డు చైర్మన్ డాక్టర్ రజత్ భార్గవ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖల సంయుక్తంగా తిరుపతిలో కళాశాలను స్థాపించి నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి చూపేందుకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) కలిసి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌశల్ యోజనలో భాగంగా ఈ ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటర్ లేదా ఐటీఐ ఉత్తీర్ణులై 18–28 ఏళ్ల లోపు వయసు ఉన్న యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని, రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి చెందిన వారైనా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ఈనెల 20వ తేదీలోగా ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్ లేదా సీడాప్.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లలో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.